




తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

అనంతపురం

: fb.com/vaartha Digital

Published from Anantapur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

17-2-2026 మంగళవారం సంపుటి: 32 సంచిక: 17 పేజీలు: 08+4 వెల: 6.50










ఉండవల్లిలోని వ్యవసాయక్షేత్రంలో మహిళా రైతులతో మాట్లాడుతున్న బిల్‌గేట్స్. చిత్రంలో సిఎం చంద్రబాబు నాయుడు

## ఉండవల్లిలోని వ్యవసాయక్షేత్రాన్ని సందర్శించిన బిల్‌గేట్స్

**విజయవాడ,ఫిబ్రవరి16, ప్రభాతవార్తప్రతినిధి:** ఉండవల్లిలోని వ్యవసాయ క్షేత్రాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబుతో కలిసి గేట్స్ ఫౌండేషన్ చైర్మన్ బిల్‌గేట్స్ సందర్శించారు. అక్కడ ప్రకృతి సాగుఉత్పత్తులను పరిశీలించారు. రాష్ట్ర వ్యవసాయ రంగంలో అవలంభిస్తున్నఏఐ సహా ఇతర సాంకేతిక విధానాల గురించి అధికారులు ఈ సందర్భంగా వివరించారు. డ్రోన్ల సాయంతో పంటల్లో చీడపీడలు నివారిస్తున్న తీరును స్వయంగా పొలంలోకి వెళ్లి గేట్స్ తిలకించారు. అనంతరం అక్కడ రైతులతో బిల్‌గేట్స్ ముఖాముఖిచర్చించారు. వ్యవసాయక్షేత్రానికి చేరుకున్న సిఎంకు, బిల్‌గేట్స్‌కు మహిళా రైతులు స్వాగతం పలికారు. వారు వండి తీసుకుచ్చిన స్థానిక వంటలను బిల్ గేట్స్ రుచి చూశారు.

## 'పరకామణి'లో లెక్క తప్పిందా?

>> ఉన్నతాధికారి, పోలీసు అధికారులు వ్యాఖ్యలు కూడా సంచలనం రేకెత్తించాయి. చిన్నమొత్తమే చోరీ చేస్తే భారీగా నిందితుడుగా తేల్చిన సివిరవికుమార్ నుండి టిటిడి బోర్డు ఆయన ఆస్తుల్లో 14కోట్ల రూపాయలు దేవునికి కానుకగా 07గిఫ్ట్‌డీడ్‌పేరుతో రాసివ్వడమేంటనేది నేటికీ వీడని సందిగ్ధత. ఈ కేసులో సిఐడి అధికారులు ఇప్పటికే పలు కోణాల్లో 40మందివరకు సాక్షులను, పోలీసు, విజిలెన్స్ అధికారులను, ఫిర్యాదిదారుడ్ని, కేసుకు సంబంధం ఉన్న వ్యక్తులను గత నవంబర్ 6వతేదీ నుండి సుదీర్ఘంగా విచారణ చేపట్టి వివరాలను 156 పేజీల నివేదికలను హైకోర్టుకు అందజేశారు. దీనిపై మరింత లోతుగా దర్యాప్తుకు ఆయన ఆస్తులపై కూడా ఏసిబి అధికారులు విచారణ చేసి ఐటి,ఇడికి సమాచారం ఇవ్వాలని న్యాయస్థానం ఆదేశాలు. అదే సమయంలో నిందితుడుగా వున్న వ్యక్తి పరకామణిలో చోరీ కేసుపై స్వతహాగా ఓ వీడియోను కూడా విడుదల చేయడం, మహాపాపం ,క్షమించరాని పెద్దతప్పు చేశానని ఆవేదన వ్యక్తం చేశారు. మరీ ఆ తరువాత వరుసగా సిఐడి, ఏసిబి, ఐటి,ఇడి దర్యాప్తు ఏం తేల్చారనేది మాత్రం వీడని రహస్యం. ఏడుకొండల వేంకటేశ్వరునికి రోజువారీగా 90వేలమంది వరకు భక్తులు తమ మొక్కుబడుల్లో ముడుపులుగా హుండీకి పలు విధాలుగా కానుకలు సమర్పించుకుంటున్నారు. ఈ కానుకలను తిరుమలలోనే అధునాతన పరకామణి భవనంలో లెక్కిస్తారు. అక్కడ కరెన్సీ, నాణేలు, విదేశీ కరెన్సీ వేర్వేరుగా ఖజానాకు తరలిస్తారు. ఆ సమయంలో మూడేళ్ళక్రిందట పరకామణిలో దొంగతనం ఉదంతం ఇంకా స్తబ్ధత వీడటంలేదు. నిందితుడికి ఆస్తులు చెన్నై, బెంగుళూరు, హైదరాబాద్, తిరుపతి,విశాఖల్లో ఉన్నట్లు డాక్యుమెంట్లను, వాటిల్లో కొన్ని విక్రయించినట్లు విక్రయ రికార్డులపై సిఐడి ,ఎసిబివిచారణ ఏమైందనేది వీడని అనుమానాలు.

## ప్రపంచం చూపు భారత్ వైపు

>> చర్చకు ప్రపంచాన్ని ఒకే వేదికపై తీసుకువస్తున్నాం. ఢిల్లీలోని భారత్ మండపంలో జరిగే ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ కోసం ప్రపంచ నలుమూలల వచ్చిన నాయకులు, పారిశ్రామిక వేత్తలు, ఇన్నోవేటర్లు, పాలసీ మేకర్లు, టెక్ నిపుణులను స్వాగతిస్తున్నా. ఇది మా దేశానికి గర్వకారణం. అలాగే భారత యువత సామర్థ్యాన్ని ప్రపంచానికి చూపిస్తోంది. సైన్స్, టెక్నాలజీ రంగాల్లో భారత్ వేగంగా అభివృద్ధి చెందుతోంది. ప్రపంచ అభివృద్ధికి భారత్ సహకారాన్ని అందిస్తోందనడాన్ని ఈ సమ్మిట్ మరింత బలపరుస్తుంది" అని ప్రధాని మోడీ రాసుకొచ్చారు.

## ఆ ఐదు ఊళ్లివ్వండి

>> అనుసంధానం లోపం, భద్రతా సమస్యలు తదితర అంశాలు స్థానిక గిరిజన ప్రజల జీవన విధానాన్ని ప్రభావితం చేస్తున్నాయని వివరించారు. ఈ మేరకు అమరావతి వెళ్లిన మంత్రి తుమ్మల సోమవారం అక్కడ ఏపీ సీఎంను కలిశారు. ఖమ్మం జిల్లాలోని పెద్దవాగు సాగునీటి ప్రాజెక్ట్ శాశ్వత మరమ్మత్తులు అత్యవసరంగా చేపట్టాల్సిన అవసరం ఉందని విన్నవించారు. ఈ ప్రాజెక్ట్ ద్వారా మొత్తం 16,000 ఎకరాలకు సాగునీరు అందుతుండగా, అందులో సుమారు 13,640 ఎకరాలు (85.25శాతం) ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో, 2,360 ఎకరాలు (14.75శాతం ) తెలంగాణ రాష్ట్రంలో ఉన్నాయని తెలిపారు. ఈ ప్రాజెక్టుతో రెండు రాష్ట్రాలకు లబ్ధి చేకూరుతున్న నేపథ్యంలో ఖర్చును 85:15 నిష్పత్తిలో భరించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. రైతుల సాగు, జీవనాధారం ఈ ప్రాజెక్ట్‌పై ఆధారపడి ఉన్నందున తక్షణ ఆర్థిక సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు.

ఇటీవల ఆంధ్రప్రదేశ్ పరిధిలో గోదావరి వరద రక్షణ కరకట్టలోని 3వ స్లూయిస్ వద్ద గోడ దెబ్బతిన్న విషయం కూడా మంత్రి ప్రస్తావించారు. కరకట్టలోని కొంత భాగం విభజన అనంతరం ఆంధ్రప్రదేశ్ పరిధిలోకి వెళ్లడంతో నిర్వహణలో సమస్యలు ఏర్పడ్డాయని తెలిపారు. తక్షణ సాంకేతిక పరిశీలన చేసి తాత్కాలిక రక్షణ చర్యలు చేపట్టడంతోపాటు రెండు రాష్ట్రాల సమన్వయంతో శాశ్వత పునరుద్ధరణ చర్యలు ప్రారంభించాలని ఏపీ సీఎంను కోరారు. ఖమ్మం పట్టణంలో శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయ నిర్మాణానికి అవసరమైన భూమి గుర్తింపు పూర్తైందని, తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో పనులు ప్రారంభించేందుకు అనుమతి ఇవ్వాలని మంత్రి కోరారు. తిరుమలలో తెలంగాణ భక్తుల కోసం ప్రత్యేక యాత్రికుల భవనం నిర్మాణానికి సుమారు 5 ఎకరాల భూమి కేటాయించాలని మంత్రి ప్రతిపాదించారు. సత్తుపల్లి కొవ్వూరు రైల్వే లైన్, పెనుబల్లి అమరావతి రైల్వే లైన్ నిర్మాణానికి సహకరించాలని కోరారు. ఈ ప్రతిపాదనలపై ఎపిప్రభుత్వం సానుకూలంగా స్పందించి తక్షణ చర్యలు తీసుకుంటుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

## తెలుగు విద్యార్థులకు 100 పర్సంటైల్

>> పర్సంటైల్‌తో ఆలిండియా మొదటి ర్యాంకు సాధించాడు. 100 పర్సంటైల్ సాధించిన 12 మంది విద్యార్థుల వివరాలు శ్రీయాస్ మిశ్రా(ఢిల్లీ), జి నరేంద్ర బాబు(ఏపి), శుభమ్ కుమార్(బీహార్), కబీర్ చిల్లార్(రాజస్థాన్), చిరంజిబ్ కర్(రాజస్థాన్), భవేష్ పాత్ర(ఒడిషా), అనయ్ జైన్(హర్యానా), అర్నవ్ గౌతమ్(రాజస్థాన్), పసల మోహిత్(ఏపి), మాధవ్ విరాదియా(మహారాష్ట్ర), పురోహిత్ నిమయ్(గుజరాత్), వివాన్ శరద్ మహేశ్వరీ(తెలంగాణ) ఉన్నారు.

## రాష్ట్రస్థాయి చెస్ లీగ్

>> సింధులు శాఫ్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా పాఠశాల స్థాయిలో నిర్వహించే శాఫ్ లీగ్ ట్రోఫీ, మస్కట్‌లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా క్రీడాప్రాధికార సంస్థ వీసీ, ఎండీ బి. భరణి మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్ స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో శాప్ లీగ్‌తో నూతన క్రీడా కార్యక్రమాన్ని ప్రారంభించామన్నారు. ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం రాష్ట్రంలోని అట్టడుగు స్థాయి నుండి ప్రతిభావంతులైన క్రీడాకారులను గుర్తించడమే లక్ష్యమన్నారు. ఈ లీగ్ ఫిబ్రవరి రెండో వారం నుండి డిసెంబర్ వరకు ఏడాది పొడవునా కొనసాగుతుందన్నారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుండి క్రీడాకారులు, ముఖ్యంగా పాఠశాల స్థాయి విద్యార్థులు ఇందులో పాల్గొంటారన్నారు. దీని కోసం పాఠశాల విద్యాశాఖ, శాప్‌తో కలిసి పని చేస్తాయన్నారు. జిల్లా స్థాయిలో ఎంపిక పోటీలు నిర్వహిస్తామని, ఎంపికైన వారు నేరుగా రాష్ట్ర స్థాయి పోటీలకు అర్హత సాధిస్తారన్నారు. ఫిబ్రవరి 21న తిరుపతిలో రాష్ట్రస్థాయి చెస్ లీగ్ ప్రారంభం కానుందన్నారు. దీని కోసం ఇప్పటికే సుమారు 20, 000 మంది క్రీడాకారులు రిజిస్టర్ చేసుకున్నారన్నారు.ఎంపికైన క్రీడాకారులకు భవిష్యత్తులో అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులుగా ఎదిగేలా ప్రత్యేక శిక్షణ, మార్గదర్శకత్వం కల్పిస్తామని వీసీ మరియు ఎండీ బీ. భరణి తెలియజేశారు. ప్రముఖ బ్యాడ్మింటన్ క్రీడాకారిణి పీవీ సింధు మాట్లాడుతూ... రాష్ట్రంలో వివిధ క్రీడల్లో నైపుణ్యం కలిగిన ఎంతోమంది క్రీడాకారులు ఉన్నారని, వారిలోదాగి ఉన్న ప్రతిభను గుర్తించడానికి శాప్ ఈ లీగ్‌ను ఒక వేదికగా ఏర్పాటు చేసిందన్నారు. ఈ లీగ్ ద్వారా గుర్తించబడిన క్రీడాకారులకు భవిష్యత్తులో అవసరమైన మెరుగైన శిక్షణ, ఆర్థిక సహాయం అందించి, వారు అంతర్జాతీయ స్థాయిలో రాణించేలా ప్రోత్సహించడం శాప్ ప్రదాన ఉద్దేశ్యం అన్నారు. ఈ గొప్ప కార్యక్రమాన్ని చేపట్టినందుకుశాప్ అధికారులకు, సభ్యులందరికీధన్యవాదాలు తెలియజేస్తూ, క్రీడాకారులందరికీ సింధు శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రముఖ చెస్ క్రీడాకారిణి కోనేరు హంపి మాట్లాడుతూ... ఆంధ్రప్రదేశ్ క్రీడా ప్రాధికార సంస్థ ప్రతిభావంతులైన క్రీడాకారులను గుర్తించడానికి ఈ లీగ్‌ను ప్లాట్‌ఫారమ్‌గా ఎంచుకుందన్నారు. ఈ లీగ్ ద్వారా విభిన్న క్రీడల్లో ప్రతిభావంతులైన క్రీడాకారులను గుర్తించి, వారిని వెలికితీసే ప్రయత్నం జరుగుతోందన్నారు. ఎంపికైన క్రీడాకారులకు భవిష్యత్తులో అవసరమైన శిక్షణతో పాటు ఆర్థిక సహాయాన్ని అందించి, అంతర్జాతీయ స్థాయిలో రాణించేలా శాప్ ప్రోత్సహిస్తోందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రభుత్వంలో క్రీడలకు ఎల్లప్పుడూ మంచి ప్రోత్సాహం లభిస్తుందని, శాప్ తీసుకున్న ఈ చొరవ వల్ల భవిష్యత్తులో మన రాష్ట్రం నుండి ఎంతోమంది అంతర్జాతీయ విజేతలుగా తయారవుతారని ఆశాభావం కోనేరు హంపి వ్యక్తం చేశారు.

## వారం - వర్జ్యం

17-02-2026, మంగళవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
మాఘమాసం, ఉత్తరాయణం
శిశిర ఋతువు, కృష్ణపక్షం, ధనిష్ఠ కార్తె
అమావాస్య సా.5.27
ధనిష్ఠ రా.9.12
వర్జ్యం : తె.4.24-6.00
దు.ఉ.8.53-9.40, 2) రా.10.50-11.37
రాహుకాలం - మ.3.00-4.30

## వార్తాఫలం

**మేషం:** మీ వ్యక్తిగత విషయములను బయటకు వెల్లడి చేసే వ్యక్తులతో జాగ్రత్తగా ఉండుట మంచిది. విదేశీయాన యత్నాలు ఫలిస్తాయి.

**వృషభం:** ఆలోచనలతో మీ మనస్సును ఆందోళనకు గురి చేయకండి. పొదుపుకు సంబంధించి పురోగతి సాధిస్తారు.

**మిథునం:** పెద్దలతో సంభాషించునప్పుడు, సంయమనమును పాటించండి. కాంట్రాక్టులు దక్కుతాయి.

**కర్కాటకం:** ఆర్థిక సంబంధిత విషయముల మీద మీ దృష్టిని కేంద్రీకరించ వలసి వస్తుంది. ఆభరణాలు కొనుగోలు చేస్తారు.

**సింహం:** మీ కార్యచరణకు సంబంధించిన ప్రణాళికలు వలువరితో ముడిపడి ఉండడం వలన పురోభివృద్ధి ఉండదు.

**కన్య :** మీకు అనుకూలంగా వ్రాయబడిన దస్తావేజులలో ముఖ్యమైన పత్రాలలో కొన్ని లోపాలను గమనిస్తారు.

**తుల :** ఇష్టపడి కొనుగోలుచేసినా వాటిని తిరిగి మార్పుచేయాలని యోచిస్తారు. మిత్రుల సలహాలు, పోరు వినుగు కలిగిస్తాయి

**వృశ్చికం:** ధనమే అన్నిటికి మూలమని రూఢీ చేసుకుంటారు. తప్పనిసరి పరిస్థితులలో అప్పు చేయవలసి రావచ్చు.

**ధనుస్సు:** ఎంత పనిచేసినా సవతిప్రేమ చూపే ఉన్నతాధికారుల వైఖరి కొంత నిరాశకు గురిచేస్తుంది. ప్రయాణాలు.

**మకరం:** మనపని మనం చేసుకుపోతే ఏనాటికి ఫలితాలు అనుకూలంగానే ఉంటాయని భావిస్తారు. ప్రముఖుల కలయిక.

**కుంభం:** వృత్తి, ఉద్యోగములలో మీరు ఆశించిన మార్పులు, బదిలీలు జరుగుతాయి. మానసిక ధైర్యం అన్నిటి కన్నా గొప్పదని గుర్తించండి.

**మీనం:** అనాలోచితంగా మీరు పెట్టిన పెట్టుబడులకు కొద్దిపాటి నష్టము కలుగవచ్చును. క్రమశిక్షణ మరింత మేలు

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# 'గేట్స్'తో రాష్ట్రానికి కొత్త దిశ

>> ప్రజెంటేషన్ ఇచ్చారు.ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, గేట్స్ ఫౌండేషన్ మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యంతో రాష్ట్ర అభివృద్ధికి కొత్త దశదిశ ముఖ్యమంత్రి చంద్రబాబు ఏర్పాడుతుందన్నారు.బిల్ గేట్స్‌తో తన అనుబంధాన్ని సమావేశంలో ముఖ్యమంత్రి గుర్తు చేసుకున్నారు.1997లో మొదటిసారి బిల్ గేట్స్‌ను కలిసిన సంగతిని సమావేశంలో సీఎం ప్రస్తావించారు. హైదారాబాద్ మైక్రోసాఫ్ట్ రాకతో ఐట రంగంలో అభివృద్ధి చెందిందన్నారు..వైద్యరంగంలో తెచ్చిన మార్పులుసాధించిన ఫలితాలపైనా ప్రజెంటేషన్ ద్వారా సమావేశంలో ముఖ్యమంత్రి వివరించారు.వాస్తవానికి ఆనాడు మైక్రోసాఫ్ట్ రాకతో ఐటీ రంగంలో హైదరాబాద్ మేటిగా నిలబడిందన్నారు.ఏపీలో అన్ని వనరులు ఉన్నాయి, ఇప్పుడు సంపద సృష్టి జరగాల్సి ఉంది అన్నారు.బిల్ గేట్స్ సహకారంతో వివిధ రంగాల్లో మెరుగైన ఫలితాలు సాధిస్తాం అన్నారు.10 సూత్రాలతో స్వర్ణాంధ్ర సాధనకు కృషి చేస్తున్నాం అన్నారు..స్పీడ్ ఆఫ్ డెలివరింగ్ గవర్నెన్స్ అనేది ఏపీ ప్రభుత్వ విధానం అన్నారు. ఇందుకు టెక్నాలజీని విస్తృతంగా వినియోగిస్తున్నాం.అన్నారు.అమరావతి డిజైన్ అండ్ ఫౌండ్రీ, క్వాంటం వ్యాలీగా ఆవిష్కృతం అవుతుంది. డేటాఏఐ సిటీగా విశాఖ, గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీగా కాకినాడ, డ్రోన్ సిటీగా ఓర్వకల్లును తీర్చిదిద్దుతున్నాం. ఎలక్ట్రానిక్స్ఏరో సిటీగా లేపాక్షి , ఎలక్ట్రానిక్స్ స్పేస్ సిటీగా తిరుపతిని అభివృద్ధి చేస్తున్నాం.రాష్ట్రంలో మొత్తం 10 రంగాలు, 30 ప్రభుత్వ విభాగాల్లో ఏఐని వినియోగిస్తు న్నాం అన్నారు. విద్యారంగంలో అధునిక విధానాలను పాటిస్తున్నాంఅన్నారు. పారిశ్రామిక అవసరాలకు అనుగుణంగా బోధనలో మార్పులు చేస్తున్నాంఅన్నారు. వ్యవసాయం, అనుబంధ రంగాలను బలోపేతం చేస్తున్నాం అన్నారు. రైతు సంక్షేమం కోసం సాంకేతిక సాయం తీసుకుంటున్నాం అన్నారు.మెరుగైన ప్రజారోగ్య సేవలు అందించేందుకు అత్యున్నత స్థాయి నిపుణులతో సలహా మండలి ఏర్పాటు చేశాం.అన్నారు.యూనివర్సల్ హెల్త్ స్క్రీనింగ్ విధానం ప్రజలకు ముందస్తుగానే మెరుగైన వైద్య సేవలు అందించేలా చర్యలు తీసుకుంటున్నాం అన్నారు. తక్కువ ఖర్చుతో వైద్య పరీక్షలు అందేలా చర్యలు తీసుకుంటున్నాం అన్నారు. సీఎం, మంత్రులు, సెక్రట రీలతో సమావేశంలో పలు అంశాలపై తన అభిప్రాయాలు పంచుకున్న బిల్ గేట్స్ సమావేశంలో చంద్రబాబు తనకు గుడ్ ఓల్డ్‌ఫ్రెండ్ అనిసమావేశంలో సరదాగా బిల్ గేట్స్ వ్యాఖ్యానించారు.భారతదేశంలో ఇన్నోవేషన్స్, వేగవంతమైన నిర్ణయాలు, చర్యలు అద్భుతంగా ఉన్నాయని అభిప్రాయపడ్డారు.డిజిటల్ విప్లవానికి భారతదేశంలో బలమైన పునాదులు పడ్డాయన్న బిల్ గేట్స్ భారతదేశ డిజిటల్ విప్లవంలో ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు కీలక పాత్ర పోషిస్తున్నారన్నారు. తాను మొదటిసారి సీఎం చంద్రబాబును కలిసినప్పటి విషయాలను సమావేశంలో బిల్ గేట్స్ పంచుకున్నారు. ప్రపంచ దేశాల్లో తాను కలిసిన ఎంతో మంది నాయకుల ఆలోచనల కంటే చంద్రబాబు ఆలోచనలు చాలా ముందున్నాయని తొలి భేటీలోనే గ్రహించినట్టు వెల్లడించారు.. నాటి సింగపూర్ ప్రధాని కూడా చంద్రబాబు తరహా భిన్నమైన, విజన్‌తో కూడిన ఆలోచనలు చేసేవారని సమావేశంలో వివరించారు..గేట్స్ ఫౌండేషన్ చేపడుతున్న కార్యక్రమాల్లో ఆరోగ్య రంగానికి చెందిన ప్రాజెక్టులే మెజార్టీ ప్రాజెక్టులని వివరించిన గేట్స్.ఆరోగ్య సేవలను ప్రజలకు మరింత చేరువ చేయాలన్నారు. కుప్పంలో అమలు చేస్తున్న సంజీవని కార్యక్రమం అద్భుతంగా ఉందని సమావేశంలో అభినందించారు. విద్యార్థుల సమస్యలను అర్థం చేసుకోవడానికి... వారికి సరైన రీతిలో.. తగిన స్థాయిలో విద్యా బోధన చేయడానికి ఏఐ సహాయపడుతుందని వివరించారు..విద్యారంగంలో అద్భుతమైన మార్పులు తీసుకురావడానికి ఏఐటెక్నాలజీ ఉపయోగపడుతుందని చెప్పారు.వ్యవసాయం రంగ చాలా ముఖ్యమైన రంగమని అభిప్రాయపడ్డ బిల్ గేట్స్... ఈ రంగం ఎంత ముఖ్యమో ఇప్పటికీ చాలా మందికి తెలియదని వ్యాఖ్యానించారు.టెక్నాలజీ సాయంతో ఏపీ ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చేసేందుకు ప్రయత్నించడాన్ని ప్రత్యేకంగా ప్రస్తావించిన బిల్ గేట్స్.టెక్నాలజీని రైతులకు అందించేందుకు. ఏఐను వ్యవసాయంతో ఇంటిగ్రేట్ చేసేందుకు ఏపీ కృషి చేస్తోందని చెప్పిన బిల్ గేట్స్ అభివృద్ధి చెందిన దేశాల్లో కూడా వ్యవసాయంలో టెక్నాలజీని వినియోగంచడం లేదని... కానీ ఆంధ్రప్రదేశ్ దాన్ని అమలు చేసేందుకు ప్రయత్నిస్తుండం మంచి పరిణామమని వెల్లడించారు. డిజాస్టర్ మేనేజ్మెంట్ కోసం టెక్నాలజీతో ముందస్తు అంచనాలతో ప్రాణ నష్టం జరగ్గకుండా జాగ్రత్తలు తీసుకునే వ్యవస్థ ఏర్పాటు కావడం బాగుందన్న బిల్ గేట్స్ డిజిటల్ గవర్నెన్స్ అనే ఆలోచనను ప్రపంచానికి అర్థమయ్యేలా చెప్పడానికి తాను ప్రయత్నిస్తున్న సమయంలో సీఎం చంద్రబాబు దాని గురించి ఆలోచన చేయడమే కాకుండా... అమలు చేశారన్నారు.డ్రోన్లతో వివిధరకాల సేవలు వినియోగించుకునే ఆలోచన అద్భుతంగా ఉందన్న బిల్ గేట్స్,మలేరియా, అనీమియా జబ్బుల నివారణ కోసం అందరం కలిసి పని చేయాలని బిల్ గేట్స్ సూచించారు.సమావేశంలో గేట్స్‌ను పలు అంశాలపై ప్రశ్నలు వేసి అభిప్రాయాలు కోరిన మంత్రులు పయ్యావుల, సత్యకుమార్ యాదవ్..హైదరాబాద్‌లో మైక్రో సాఫ్ట్ సెంటర్ ఏర్పాటు చేయాలనే ఆలోచనకు కారణమేంటని పయ్యావుల ప్రశ్నించారు. దీనికి ఆసక్తికర సమాధానం చెప్పారు చంద్రబాబు ఐటీని ప్రమోట్ చేయడం వల్ల టెక్ నిపుణులు చాలా మంది హైదరాబాద్ నుంచే వచ్చేవారని చెప్పారుజ.అదే సమయంలో చంద్రబాబు మైక్రో సాఫ్ట్ కార్యాలయాన్ని హైదరాబాద్ లో పెట్టాలనే ప్రతిపాదన పెట్టారని బిల్ గేట్స్ చెప్పారు. దీనిపై తమ వద్ద పని చేసే వారి అభిప్రాయం కోరితే... హైదరాబాద్ సెంటర్ ఏర్పాటు చేస్తే తాము వెళ్లడానికి సిద్దంగా ఉన్నట్టు చెప్పారని వివరించిన బిల్ గేట్స్.. ఇప్పుడు కూడా భారతదేశంలో మైక్రో సాఫ్ట్ కంపెనీల్లో పని చేసే చాలా మంది ఉద్యోగుల్లో హైదరాబాద్ వారే ఎక్కువగా ఉన్నారని బిల్ గేట్స్ వివరించారు.ఈ సమావేశంలో బిల్‌గేట్స్‌ను సీఎం, డీసీఎం.మంత్రి నారాలోకేష్ సత్కరించారు.ఇక బిల్ గేట్స్ రాష్ట్ర పర్యటన ముగిసింది. విజయవాడ నుంచి ముంబై మీదుగా ఢిల్లీకి వెళ్లనున్నారు. దాదాపు ఐదున్నర గంటల పాటు వివిధ కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. పటమట చెన్నుపాటి రామకోటయ్య మున్సిపల్ ఇండోర్ స్టేడియంలో కొద్దిసేపు బ్యాడ్మింటన్ ఆడారు.



సోమవారం అమరావతిలో బిల్‌గేట్స్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న డి.సిఎం పవన్. చిత్రంలో సిఎం చంద్రబాబు

## బిల్ గేట్స్ ఫౌండేషన్ సేవలు అసాధారణం

### ఆయనకు స్వాగతం పలుకడం ఆనందంగా ఉంది: డి.సిఎం పవన్

**విజయవాడ,ఫిబ్రవరి 16,ప్రభాతవార్తప్రతినిధి:** రాజధాని అమరావతిలో గేట్స్ ఫౌండేషన్ చైర్మన్ బిల్‌గేట్స్ పర్యటన రాష్ట్రానికి ప్రాముఖ్యతను తెచ్చిపెట్టిందని ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సామాజిక మాధ్యమం "ఎక్స్" లో ట్వీట్ పెట్టారు. అమరావతి పర్యటనలో భాగంగా బిల్‌గేట్స్‌కు.. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో కలిసి ఆత్మీయ స్వాగతం పలకడం ఆనందంగా ఉందని ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో కలిసి బిల్‌గేట్స్‌కు ఆత్మీయ స్వాగతం పలకడం గర్వకారణమని పేర్కొన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఆరోగ్యం, విద్య, వ్యవసాయం, పేదరిక నిర్మూలన వంటి రంగాల్లో గేట్స్ ఫౌండేషన్ చేస్తున్న సేవలు విశేషమని పవన్ కల్యాణ్ కొనియాడారు.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో గేట్స్ ఫౌండేషన్ భాగస్వామ్యానికి చూపుతున్న నిబద్ధతను పవన్ కల్యాణ్ ప్రత్యేకంగా అభినందించారు. రాష్ట్ర అభివృద్ధిలో ఈ భాగస్వామ్యం కీలక పాత్ర పోషించబోతోందని పేర్కొన్నారు. విద్యారంగంలో గేట్స్ ఫౌండేషన్ భాగస్వామ్యం విద్యార్థులకు ఆధునిక విద్యను అందించడంలో సహాయపడుతుందని పవన్ కల్యాణ్ అభిప్రాయపడ్డారు. టెక్నాలజీ ఆధారిత విద్య, డిజిటల్ లెర్నింగ్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత బోధన వంటి విధానాలు విద్యార్థుల నైపుణ్యాలను పెంచడంలో కీలకంగా ఉంటాయని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో విద్యా ప్రమాణాలను మెరుగుపరచడంలో కూడా ఈ భాగస్వామ్యం ఉపయోగపడుతుందని చెప్పుకొచ్చారు.

రాష్ట్రంలో అమలు చేస్తున్న టెక్నాలజీ ఆధారిత పాలన, అభివృద్ధి కార్యక్రమాలు ప్రపంచ దృష్టిని ఆకర్షిస్తున్నాయని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సమగ్ర, స్థిర అభివృద్ధి లక్ష్యంతో ముందుకు సాగుతోందని వివరించారు. ఈ లక్ష్యాన్ని సాధించడంలో గేట్స్ ఫౌండేషన్ సహకారం కీలకమని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు.

## పాలన మరింత సరళం

>> వేయాలన్నారు. ప్రజల్లో డిజిటల్ లిటరసీ పెంచేలా చర్యలు చేపట్టాలన్నారు. ప్రభుత్వంలోని 8.20 లక్షల మంది ఉద్యోగులు, అధికారులు తమ విధి నిర్వహణా సామర్థ్యాలను మరింత మెరుగు పరుచుకునేలా వివిధ కోర్సుల్లో శిక్షణ తీసుకోవాలన్నారు. ఆన్‌లైన్‌తో పాటు ఆఫ్‌లైన్‌లోనూ కోర్సులను అందించాలని సీఎం సూచించారు. వార్షిక నివేదికల్లోనూ సామర్థ్యాన్ని ప్రతిఫలించేలా చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. బిల్ గేట్స్ పర్యటన సందర్భంగా ఆర్టీజీఎస్ కేంద్రంలో ఇచ్చిన ప్రజెంటేషన్లు అద్భుతంగా ఉన్నాయని ఆయన అధికారులను అభినందించారు. డేటాలేక్, అవేర్ 2.0, వాట్సప్ గవర్నెన్స్, పీపుల్స్ పర్సెప్షన్, ఏజెంట్ స్పేస్ ఏపీఏఐ సెర్చ్ బార్, సంజీవని, అమరావతి ప్రాజెక్టులపై చూపిన ప్రజెంటేషన్లు బిల్ గేట్స్‌ను కూడా ఆకట్టుకున్నాయని ఆయన వెల్లడించారు. భవిష్యత్తులో గేట్స్ ఫౌండేషన్ ద్వారా చేపట్టే ప్రాజెక్టులను రాష్ట్ర అవసరాలకు అనుగుణంగా వినియోగించుకోవాలని సూచించారు.

ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలు, కార్యక్రమాలు, ప్రాజెక్టుల్లో అమలవుతున్న అత్యుత్తమ ప్రమాణాల్ని అన్నింటా అనుసరించేలా చూడాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. తద్వారా ప్రజల నుంచి మంచి అభిప్రాయం వ్యక్తం అవుతుందని అధికారులకు దిశానిర్దేశం చేశారు. అన్నా క్యాంటీన్లలో వడ్డించే ఆహారాన్ని మరింత రుచికరంగా ఉండేలా చూడాలని సీఎం సూచనలు చేశారు. అలాగే బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ హాస్టళ్లలో పరిస్థితులు మెరుగుపడాలని స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఎక్కడైనా ఒక బెస్ట్ హాస్టల్‌ను మోడల్‌గా తీసుకుని మిగిలిన వాటిలోనూ అవే ప్రమాణాలను పాటించేలా చూడాలన్నారు. అలాగే మహిళలపై జరుగుతున్న నేరాల విషయంలో విజిబుల్ పోలీసింగ్ అత్యంత కీలకమని స్పష్టం చేశారు. నేరాల రేటును తగ్గించే అంశంలో పోలీసు విభాగం తమ పూర్తి సామర్థ్యాన్ని ప్రదర్శించాలన్నారు. రాష్ట్రంలో గంజాయి, డ్రగ్స్ నిర్మూలన కోసం చేపడుతున్న చర్యల్ని ఎప్పటికప్పుడు మీడియా సమావేశాల ద్వారా ప్రజలకు వివరించాలని హోంశాఖ అధికారులను ఆదేశించారు.

రాష్ట్రవ్యాప్తంగా మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో ఎప్పటికప్పుడు చెత్తను క్లియర్ చేయటంతో పాటు కలుషిత నీటి సరఫరా కాకుండా చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. వచ్చే వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ఇప్పటి నుంచే ముందస్తు కార్యాచరణ చేపట్టాలన్నారు. వివిధ ప్రభుత్వ శాఖలు డ్రోన్ వినియోగాన్ని పెంచి పౌరసేవలను మరింత సరళతరం చేయాలన్నారు. ఈ సమీక్షకు సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి, సీఎస్ కె.విజయానంద్ పురపాలక, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, ప్రణాళిక శాఖల ఉన్నతాధికారులు హాజరయ్యారు.

## హాలో ఫ్రెండ్!హౌ ఆర్ యు?

### సిఎం చంద్రబాబును పలకరించిన బిల్‌గేట్స్

**విజయవాడ,, ఫిబ్రవరి 16,ప్రభాతవార్తప్రతినిధి:** హాలో ఫ్రెండ్...! హౌ ఆర్ యూ..? ఇదీ సీఎం చంద్రబాబును ఉద్దేశించి బిల్ గేట్స్ పలకరింపు. సోమవారం ఏపీలో పర్యటించేందుకు వచ్చిన గేట్స్ ఫౌండేషన్ చైర్మన్ బిల్ గేట్స్ అమరావతిలోని రాష్ట్ర సచివాలయానికి చేరుకున్నారు. సచివాలయం మొదటి బ్లాకు వద్ద బిల్ గేట్స్‌కు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ స్వాగతం పలికారు. చంద్రబాబును చూడగానే.. బిల్ గేట్స్ ఆత్మీయంగా పలకరించారు.

హాలో ఫ్రెండ్...! హౌ ఆర్ యూ అంటూ సీఎం చంద్రబాబును బిల్ గేట్స్ అడిగారు. ఆ తర్వాత తన మంత్రివర్గ సహచరులను, సీఎస్ విజయానంద్‌ను బిల్ గేట్స్‌కు ముఖ్యమంత్రి పరిచయం చేశారు. అంతకుముందు గన్నవరం విమానాశ్రయంలో బిల్ గేట్స్‌ను మంత్రి నారా లోకేష్ రిసీవ్ చేసుకున్నారు. విమానాశ్రయం వద్ద బిల్ గేట్స్‌కు స్వాగతం పలికిన బృందంలో మంత్రులు అచ్చెన్నాయుడు, అనిత, సత్యకుమార్, కృష్ణా జిల్లా కలెక్టర్, ఎస్పీలు ఉన్నారు.

## నెల్లూరు, ఏలూరు మేయర్ ఎన్నికకు నోటిఫికేషన్ జారీ

**విజయవాడ, ఫిబ్రవరి16,ప్రభాతవార్తప్రతినిధి:** నెల్లూరు, ఏలూరు మున్సిపల్ కార్పొరేషన్ల మేయర్ ఎన్నికకి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎన్నికల కమిషన్ నోటిఫికేషన్ జారీ చేసింది. ఈ నెల 26వ తేదీన ఉదయం 11 గంటలకు ఎన్నిక నిర్వహించాల్సిందిగా జిల్లా అధికారులకు ఆదేశాలు జారీ చేసింది. నెల్లూరు మేయర్ విషయంలో అన్యాయం జరుగుతోందంటూ మాజీ మేయర్ స్రవంతి భర్త జయవర్ధన్ ఆందోళనలు చేపట్టారు. అయితే జయవర్ధన్ ఆరోపణలను టీడీపీ నేతలు ఖండించారు. వైసీపీ ప్రోత్సాహంతోనే తమపై విషప్రచారం సాగించారని టీడీపీ నేతలు ఆరోపించారు.

## బంగాళాఖాతంలో అల్పపీడనం.. నెలాఖరున వర్షాలు

**విజయవాడ ఫిబ్రవరి 16 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆగ్నేయ బంగాళాఖాతంలో ఏర్పడిన ఉపరితల ఆవర్తనం సోమవారం అల్పపీడనంగా మారనుంది. దీని ప్రభావంతో ఈనెల 25నుంచి 28 వరకు తెలంగాణ, ఏపీలో మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. మరోవైపు ఏపీ రాష్ట్రంలో చలి తీవ్రత తగ్గి పగటి ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి. ఇప్పటికే పలు జిల్లాల్లో ఉష్ణోగ్రత 30 డిగ్రీలు దాటగా, నెలాఖరుకు గరిష్ఠంగా 40 డిగ్రీలకు చేరే సూచనలున్నాయని అధికారులు హెచ్చరించారు.

## కేంద్ర మంత్రి 12 గంటల ప్రజా దర్బార్

**శ్రీకాకుళం, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త:** శ్రీకాకుళం నగరంలోని తన క్యాంప్ కార్యాలయంలో సోమవారం నాడు కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని చేపట్టారు. జిల్లా పరిధిలోని వివిధ ప్రాంతాల నుండి వెల్లువలా తరలి వచ్చిన ప్రజలు తమ వినతులను కేంద్ర మంత్రికి నేరుగా అందించారు. ఉదయం పది గంటల నుండి రాత్రి పది గంటలు దాటిన వరకు గ్రీవెన్స్ కార్యక్రమం కొనసాగగా ఓపికగా వాటిని అందుకున్న రామ్మోహన్ నాయుడు పరిష్కార మార్గాలను సూచించారు. అవసరమైన వాటికి అక్కడికక్కడే సంబంధిత అధికారులను ఫోన్‌లో సంప్రదించి స్పష్టమైన ఆదేశాలను అందించారు. త్వరలో జరగబోయే ఉత్సవాలు, శుభకార్యాలయాలకు ఆహ్వానాలను అందుకున్నారు. దాదాపు పన్నెండు గంటల పాటు సాగిన ప్రజాదర్బార్ కార్యక్రమంలో సుమారు పదిహేను వందలమంది ప్రజలు తమ వినతులను కేంద్ర మంత్రి చెంతకు చేర్చారు. అమాత్యుల నుండి భరోసా లభించిందంటూ ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

**ANDHRA PRADESH CAPITAL REGION DEVELOPMENT AUTHORITY**
Project Office: Rayapudi(V), Thullur (M), Amaravati - 522237
**E-Procurement Tender Notice (Second Call)**
NIT No. 110/MAU61-PLGOCCMP/01/2026-PLG/2nd call Dt. 16.02.2026
**Name of Work:** APCRDA - "RFP for Engagement of Consultant for Integrated Master Plan including Infrastructure, Financial Plan and Detailed Land Pooling Area Plan in APCRDA Region". The bid can be downloaded on AP e-procurement portal from **17.02.2026** to **04.03.2026 up to 14.00 Hrs.** Due date for submission of Bid is **04.03.2026 up to 15.00 Hrs.** Technical bid opening **04.03.2026 @16.00Hrs.** For further details Please refer to **www.apeprocurement.gov.in** and **www.crda.ap.gov.in**.
Sd/- Commissioner, APCRDA, Amaravati

కొత్తభాషను ఎవరో ఎక్కడో చోట సృష్టిస్తారనుకుంటాం! ఎవ్వరూ అలా చేయలేరు. కొన్ని తరాలు తమ జీవిత క్రమంలో భాషల్ని సృష్టిస్తారు.

-రాహుల్ సాంకృత్యాయన్

# ఉచిత మీమాంస తగునా!

ఏదో 'ఉచితానుచితాలు' మరచి అనుకుంటాం కానీ ఏది ఉచితం, ఏది అనుచితం అని చెప్పగలిగే వాళ్లెవరైనా ఉన్నారా అని పరకాయించి చూస్తే అన్నీ సందేహాలమయమే. రాజకీయాల్లో ఉచితాలనండి, ప్రజాకర్షక పథకాలనండి ఏవైనా వాటి లబ్ధిదారులను సోమరిపోతుల్లా పెంచి పోషించడమేనని పెద్దలు పదేపదే పలు సందర్భాల్లో హితవు చెబుతూనే ఉన్నారు. ప్రధానంగా పూర్వ రిజర్వుబ్యాంకు గవర్నర్‌లు దువ్వూరి సుబ్బారావు, రఘురామరాజన్‌లో నిర్ద్వందంగానే చెప్పజూసారు. వాళ్లకు దొరికిన వేదికమీదల్లా దేశాభివృద్ధిలో ఉచితాలనబడేవి తిరోగమనానికి సాక్షీభూతాలుగా అభివర్ణించారు. కానీ ఎందుకో రాజకీయ నేతల చెవికెక్కడం లేదు. ఎంత నిజాయితీగా ఉన్నా తాయిలాలు లేకపోతే ఓటర్లు తమను పట్టించుకోరనే ఆందోళనతో అలా చేసి ఉండవచ్చు. ఇలా ఓటర్లను ఆకర్షించే పథకాలు ఎన్నాళ్లు అనే సంశయం ఉండనే ఉంది. ఇలాంటి వాటితోనే జాతి జనుల సామర్థ్యాలు నిర్వీర్యమైపోతాయనే అంచనాలు కూడా ఉన్నాయి. దేశవ్యాప్తంగా ఆయా సమస్యలు మళ్లీ మళ్లీ అధికారంలోకి తామే రావాలనే ఆకాంక్షలతో ఉచితాలు గుప్పిస్తున్నారు. తాజాగా మన ప్రధాని నరేంద్ర మోడీ కూడా దేశ ఆదాయ వ్యయాల పట్టికలో ఉత్పాదకతను పెంచేలా ఖర్చులు ఉండాలన్న అభిమతంతో కేంద్ర సర్కారు బడ్జెట్‌లో ప్రజాకర్షక పథకాల జోలికి పోలేదని వివరించారు. ఈ యేడాది బడ్జెట్ అందుకు లోబడే ఏర్చికూర్చినందుకు ఆనందపడాల్సిందే. కానీ త్వరలో ఎన్నికలు జరగనున్న రాష్ట్రాలలో ఏయే పార్టీ ఎలాంటి ఉచిత వ్యూహాలు పన్నుతుందో ఇప్పుడిప్పుడే చెప్పలేం. స్వల్పకాలిక ప్రజాకర్షక పథకాలను తాము ఉద్దేశపూర్వకంగానే పక్కన పెట్టామని ప్రధాని స్పష్టం చేశారు. తాత్కాలిక ప్రజాకర్షక పథకాల కన్నా ప్రజల జీవన ప్రమాణాలను పెంచామనే సంకల్పంతో ముందడుగు వేస్తున్నట్లుగా చెప్పారు. బీహార్ ఎన్నికల సమయంలో ఆ రాష్ట్రంలో అధికారంలో ఉన్న ఎన్‌డిఏ ప్రభుత్వం ప్రకటించి అమలు చేసిన మహిళా అనుకూల పథకాలే ఎన్‌డిఎకు పట్టం కట్టాయన్న విషయం జగద్విదితమే. అంతలోనే ఇంత మార్పా అని మనం నోరెళ్లబెట్టినా వచ్చే తమిళనాడు, కేరళ రాష్ట్రాల ఎన్నికల నాటికి వ్యూహాలు ఎలా ఉంటాయో అప్పుడే చెప్పలేం. ఇప్పటికే తమిళనాడులో అధికార పార్టీ డిఎంకె మహిళలను ఆకట్టుకునే పనిలో పడింది. బీహార్‌లో గత అధికార పార్టీ అమలు చేసినట్లే ఒక పథకానికి అంకురార్పణ చేసింది. కాగా తమిళనాడులోని దాదాపు 1.3 కోట్ల మంది మహిళా లబ్ధిదారులకు ఖాతాల్లో 'మగలిక ఉరిమై తిట్టమ్ ప్లస్' పథకం కింద ఐదువేల రూపాయల నగదు జమ చేయుటకు ఉద్దేశించబడింది. తమ పార్టీ మళ్లీ అధికారంలోకి వచ్చాక నెలవారీ సహాయం రెండువేల కన్నా రెట్టింపుగా ఉంటుందని ఎంకె అధినేత,తమిళనాడు ముఖ్యమంత్రి ఎం.కె స్టాలిన్ ప్రకటించారు. ఈ బాపతు నగదు బదలీని ఏమనుకోవాలి. బీహార్‌లో స్త్రీ శక్తిని ఆకట్టుకుని నితీష్ కుమార్ గెలిచినట్లే తానూ గెలవాలని స్టాలిన్ సంకల్పం కావచ్చు. తమిళ మహిళల సంక్షేమం గురించి ఆలోచించడానికి ఎన్నికల ముందువరకుఎందుకు వేచి ఉన్నారని విపక్షాలు నిలదీసాయి. దేశవ్యాప్తంగా ఆయా రాష్ట్రాలు విచ్చలవిడిగా ప్రకటిస్తున్న ఉచిత పథకాలు దేశ ఆర్థిక వ్యవస్థను అప్పుల ఊబిలోకి నెడుతున్నాయని 2025-26 ఆర్థిక సర్వే హెచ్చరిస్తోంది. ఇటీవల కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలాసీతారామన్ పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన నివేదికలోని అంశాలు గమనిస్తే నిబంధనలు లేని నగదు బదలీ పథకాల కోసం రాష్ట్రాలు చేస్తున్న ఖర్చు గత మూడేళ్లలో ఐదు రెట్లు పెరిగి, ఈ యేడాది 1.7లక్షల కోట్లకు చేరుకుంది.జీతాలు, పెన్షన్‌లు, వడ్డీలు, ఉచిత పథకాలకు వెచ్చించే సొమ్ము ఆయా రాష్ట్రాల ఆదాయంలో దాదాపు 62శాతం అని తేలింది.పర్యవసానంగా రోడ్లు, రైల్వేలు, ఆసుపత్రులు విద్యావైద్య సౌకర్యానికి అవసరమైన మూలధనవ్యయం దారుణంగా తగ్గిపోతుందని సర్వే వివరించింది. అప్పులు చేసి మరీ ప్రజల చేతిలో ఉచితంగా నగదు అందించడం వలన పేదరికం మాత్రం ఇసుమంతైనా తగ్గలేదని ఆనివేదికలో పేర్కొంది. ఇలాంటి అప్పులు, వినియోగాల ఖర్చుల వలన రాష్ట్రాలు దివాలా తీసినా అనుమానించక్కర్లేదని సర్వే నివేదిక సారాంశం. మళ్లీ ఆర్థిక సంక్షోభాల నుంచి గట్టెక్కేందుకు బ్రెజిల్‌లో విజయవంతమై 'బోల్సా ఫ్యామిలియా' తరహా విధానాన్ని అనుసరించాలని ఆ ఆర్థిక సర్వే సూచించింది. ఉచితంగా నగదు బదలీ చేయడంకన్నా కొన్ని నిబంధనలు కూడా ఈ పథకానికి జోడించడం తప్పనిసరియని నివేదిక పేర్కొంది.ప్రభుత్వంనుంచి ప్రయోజనాలు పొందే కుటుంబంలోని పిల్లలు ఖచ్చితంగా పాఠశాలలకు వెళ్లాలి. చదువు మీద శ్రద్ధ చూపించాలి. సకాలంలో వైద్యం, టీకాలు వేయించాల్సిన అవశ్యకత ఉందని నివేదికలు తేల్చిచెప్పిన విషయాలు. ఇదే అతిపెద్ద సామాజిక బాధ్యత అవుతుంది. ప్రతి పథకానికి ఒక ముగింపు గడువు ఉండాలి. లేకుంటే ప్రజల స్వయం ఉపాధి గురించి ఆలోచించక ప్రభుత్వ సహాయం కోసం ఎదురు చూస్తుంటారని, తామేమిటో తమ బ్రతుకు తెరువు ఎలాగోనని ఆలోచించుకోగలిగే శక్తి కోల్పోతారని సూచిస్తోంది. స్వయం సమృద్ధి సాధించే విధంగా పథకాల రూపకల్పన అవసరం. నగదు బదలీ అనగానే మరో ఉపాధి రంగంలోకి వెళ్లకుండా కళ్లెం వేస్తున్నట్లేనని కూడా అంచనాలున్నాయి. దేశ ఉత్పాదకతపై ప్రభావం చూపే ఇలాంటి ఆలోచనలకు స్వస్తి చెప్పడం మంచిది.

# ప్రమాద బాధితులను 'రాహ్‌వీర్' కాపాడేనా?

**రాష్ట్రంలో ప్రజల ఆరోగ్య పరిరక్షణలో నిండా మునిగి వుండే వైద్య ఆరోగ్యశాఖ సైతం రాహ్‌వీర్‌ల గుర్తింపు కోసం ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాల్సిందే. ఇకపోతే రాష్ట్రానికి అధిక మొత్తంలో రాబడి వనరుల ను సంపాదించి పెడుతున్నప్పటికీ సిబ్బంది కొరతతో విశాలమైన తమ పరిధిలో అవిశ్రాంతంగా శ్రమిస్తున్న రవాణాశాఖ కూడా ఇదేదో అదనపు బాధ్యతగా,బరువుగా భావించకుండా రాహ్‌వీర్ పథకం కన్వీనర్‌గా తన బాధ్యతను గుర్తెరిగి ఈ కార్యక్రమం అమలు కోసం చిత్తశుద్ధితో పనిచేయాలి. ఆస్పత్రులలో చేరిన అర్హులైన ప్రమాద బాధితులకు ఆర్థిక భారం పడకుండా ఒక లక్షా ఏభైవేల రూపాయల నగదు రహిత ఉచిత వైద్య సహాయాన్ని అందించడానికి గతేడాది కాలం నుండి అందుబాటులో వున్న క్యాష్‌లెస్ ట్రీట్‌మెంట్ పథకం తన పేరు మార్చుకుని పి.యమ్. రాహత్ పేరుతో మరో వినూత్న పథకంగా నిన్నటికి నిన్న దేశ ప్రధాని చేతుల్లో పురుడు పోసుకోవడం కొసమెరుపు.**



డాక్టర్ నీలం సంపత్

నేటి యాంత్రిక యుగంలో ప్రపంచంలోనే అత్యధిక రోడ్డు ప్రమాదాలకు నెలవుగా కొనసాగుతున్న మన దేశంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు సుప్రీం కోర్ట్ ఆదేశాలకు అనుగుణంగా, మోర్త్ మార్గదర్శకాల తోడ్పాటుతో, ప్రపంచ బ్యాంక్ ప్రాయోజిత పథకాల తోడ్పాటుతో రోడ్డు ప్రమాదాల నివారణకై కృషి చేస్తూనే వున్నాయి. ఓ వైపు ఘోర రోడ్డు ప్రమాదాలను అరికట్టడానికి అవసరమైన ప్రణాళికల తో ముందుకు సాగుతూనే మరో వైపు ఘోర రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నప్పుడు గోల్డెన్ అవర్‌లో తీవ్రంగా గాయపడిన బాధితులను సమీప క్రిటికల్ కేర్ హాస్పిటల్‌లో చేర్పించి వారి ప్రాణాలను కాపాడడానికి అవసరమైన చర్యలను తీసుకుంటున్న వైనం అభినందనీయమే. సదరు ప్రభుత్వ చర్యలలో భాగంగా 2021లో పురుడు పోసుకున్న గుడ్ సమారిటన్ పథకం 31.3.2026 వరకే అమలులో ఉండేలా మార్గదర్శకాలను రూపొందించి దేశంలో వివిధ రాష్ట్రాలలో కేంద్ర పాలిత ప్రాంతాలలో అమలు చేయడం కోసం ఆయా ప్రభుత్వాలకు ఆదేశాలు జారీ చేసినప్పటికీ తెలంగాణ రాష్ట్రంతో సహా అనేక రాష్ట్రాలలో వాటి అమలు అంతంత మాత్రమే జరిగిందనేది నిర్వివాదాంశమే. ఫలితంగా ఘోర రోడ్డు ప్రమాదాల బాధితులకు స్వాంతన చేకూర్చే విధంగా ఆయా ప్రాంతాల్లో ఉండే బై స్టాండర్లకు గుడ్ సమరిటన్ లా పై అవగాహన కలగని కారణంగా మెడికో లీగల్ కేసుల నెపంతో పోలీసు శాఖ ఇబ్బందుల పాలు చేస్తారనే భయం నేటికీ వారిని వెంటాడుతోంది. ఫలితంగా గత ఐదేళ్ల కాలంలో ఘోర రోడ్డు ప్రమాదాలలో గాయపడిన బాధితుల పాలిట జీవన రక్షకులుగా బై స్టాండర్‌లు పని చేయలేకపోయారు. గతేడాది 36వ జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలు 2025లో అప్పటికే నాలుగేళ్ల నుండి అమలులోవున్న ఈ పథకం పై విస్తృత ప్రచారం జరగలేదు. ఐతే నెలరోజుల ఆకార్యక్రమంలో చివరి దశలో ఘోర రోడ్డు ప్రమాదాలలో గాయపడిన బాధితులను 'గోల్డెన్ అవర్'లో సమీప క్రిటికల్ కేర్ ఆస్పత్రులలో చేర్పించే బాధ్యతను చేపట్టే గుడ్ సమారిటన్‌లకు ఇచ్చే బహుమతి మొత్తాన్ని ఐదువేల రూపాయల నుండి ఇరవై ఐదు వేలరూపాయలకు పెంచాలని ప్రధాన మంత్రి నిర్ణయం తీసుకున్నారని కేంద్ర ఉపరితల రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ పత్రికాభిముఖంగా ప్రకటన చేయడం జరిగింది. సదరు ప్రకటనకు కొనసాగింపుగా నేమో అన్నట్లు ఈ సంవత్సరం మార్చి 31తో ముగిసిపోయే ఆ గుడ్ సమారిటన్ మార్గదర్శకాలను సవరిస్తూ గతేడాది ఏప్రిల్ మాసంలో ఈ పథకాన్ని రాహ్ వీర్‌గా మారుస్తూ గతంలో ఓ నిర్దిష్ట కాల పరిమితికి మాత్రమే అమలులో వున్న ఈ పథకాన్ని నిరంతరం కొనసాగే పథకంగా మారుస్తూ కేంద్ర ఉపరితల రవాణాశాఖ నిర్ణయం తీసుకోవడం గమనార్హం.దేశంలోని అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలలో ఈ పథకం అమలు కాబోతుంది.ఈ నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర రోడ్లుభవనాల శాఖ రాహ్‌వీర్ పథకాన్ని త్రికరణ శుద్ధిగా తెలంగాణ రాష్ట్రంలో అమలు పరచాలనే నిర్ణయం తీసుకోవడం జరిగింది.పేరు మార్చుకున్న ఈ పథకం ప్రకారం రాహ్‌వీర్‌లుగా వ్యవహరించబోయే వ్యక్తులకు గతంలో ఉన్నరివార్డ్ 5000 రూపాయల మొత్తాన్ని 25000ల రూపాయలకు పెంచడంతో పాటు ప్రశంసా పత్రాన్ని ఇవ్వాలనుకోవడం బై స్టాండర్లకు ఖచ్చితంగా ప్రోత్సాహకంగా మారుతుందని చెప్పక తప్పదు. మార్గదర్శకాల ప్రకారం ఒక సంవత్సర కాలంలో ఏ వ్యక్తియైనా గరిష్టంగా ఐదుసార్లు ఈ ప్రోత్సాహక బహుమతిని



అందుకోవచ్చు. ఇటీవలే ముగిసిన 37వ జాతీయరోడ్డు భద్రత మాసోత్సవాలు 2026లో రాహ్‌వీర్ పథకం పై విస్తృత ప్రచారం జరిగిన నేపథ్యంలో మోర్త్ మార్గదర్శకాలకు అనుగుణంగా తెలంగాణ రాష్ట్ర రవాణాశాఖ కమిషనర్ కార్యాలయం రాహ్‌వీర్ విధి విధానాలను రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లకు పంపిస్తూ పెరుగుతున్న రోడ్డు ప్రమాదాల తీవ్రత దృష్ట్యా అధిక సంఖ్యలో ప్రాణనష్టం, ఆస్తుల విధ్వంసం, రాష్ట్రస్థూల జాతీయ ఉత్పత్తిపై వాటి ప్రభావంనేపథ్యంలో వాటిని అమలు పరచాల్సిన బాధ్యతను వ్యక్తిగతం చేస్తూ త్రికరణ శుద్ధిగా నిర్వర్తించాలని కలెక్టర్‌లకు ఆదేశాలను జారీచేసింది. రాష్ట్రంలోని రహదారులపై ఘోర రోడ్డు ప్రమాదాలు జరిగి సదరు ప్రమాదాలలో తీవ్రంగా గాయపడిన వారిని ఒక గంటలోపు సమీప క్రిటికల్ కేర్ ఆస్పత్రులలో చేర్పించిన వారి వివరాలను రాష్ట్ర రవాణాశాఖ కమిషనర్‌కు చేరవేయడానికి జిల్లాల స్థాయిలో జిల్లాల కలెక్టర్ల చైర్మన్ షిప్‌లో ఓ అప్రైజల్ కమిటీ పనిచేస్తుంది. అందులో జిల్లా యస్.పి/ సి.పి ఆఫ్ పోలీస్ సభ్యులుగా, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి మరోసభ్యుడిగా, జిల్లా రవాణాశాఖ అధికారి కన్వీనర్‌గా కొనసాగుతారు. గుడ్ సమారిటన్‌ల వివరాలను (ఆధార్ కార్డ్,బ్యాంకు ఖాతాల వివరాలతో పాటు) పోలీసుశాఖ అధికారులు జాతీయ స్థాయిలో నిర్ధారించబడిన స్టాండర్డ్ అనెగ్జ్యూర్‌లో పొందుపరిచి వైద్య ఆరోగ్యశాఖ అధికారులతో సమన్వయంతో జిల్లా కలెక్టర్ జిల్లా మెజిస్ట్రేట్‌కి పరిశీలన తగుచర్యల కోసం పంపించడంతో పాటు సదరు వివరాలను ఇడర్ పోర్టల్‌కు అప్‌లోడ్ చేయాల్సివుంటుంది. అదే విధంగా సదరు వివరాల ప్రతి నకలును అకనాలెడ్జ్‌మెంట్ రూపంలో ప్రతిపాదిత గుడ్ సమారిటన్‌కు అందించాలి. జిల్లా కలెక్టర్ తమ పరిశీలనానంతరం ప్రతి నెల అర్హులైన గుడ్ సమారిటన్‌ల వివరాలను కమిటీ కన్వీనర్‌గా కొనసాగుతున్న జిల్లా రవాణాశాఖ అధికారికి పంపడం జరుగుతుంది. తదనంతరం డి.టి.ఓ ఆ దరఖాస్తును రాష్ట్ర రవాణాశాఖ కమిషనర్‌కు పంపాల్సి ఉంటుంది. రాష్ట్ర స్థాయిలో పరిశీలన అనంతరం అర్హులైన రాహ్‌వీర్‌లకు ఇరవై ఐదువేల రూపాయలను పి.యఫ్.యమ్.యస్ అకౌంట్ ద్వారా గుడ్ సమారిటన్‌ల బ్యాంకు ఖాతాలోకి నేరుగా జమచేయబడుతుంది. అట్టి మొత్తం జాతీయ రోడ్ భద్రత నిధినుండి రాష్ట్ర రవాణాశాఖ కమిషనర్‌కు రియంబర్స్‌మెంట్ రూపంలో తిరిగి చెల్లించబడుతుంది. ఈ నెల మూడవ తేదీన రాష్ట్ర రవాణాశాఖ కమిషనర్ కలెక్టర్లకు జారీచేసిన ఉత్తర్వులలో ప్రతి నెలా జిల్లాల స్థాయిలో జరిగే జిల్లా రహదారి భద్రత సమావేశాలలో ప్రింట్, ఎలక్ట్రానిక్, సోషల్ మీడియా వేదికల ద్వారా, పోలీసుశాఖ, రవాణాశాఖ, వైద్య ఆరోగ్యశాఖల ప్రత్యేక చొరవతో రాహ్‌వీర్ పథకానికి సంబంధించి విస్తృతంగా ప్రచారాన్ని చేపట్టడం ద్వారా ఘోర రోడ్డు ప్రమాదాలలో తీవ్రంగా గాయపడిన బాధితుల ప్రాణాలను కాపాడడానికి ఓ అద్భుతమైన లైఫ్‌లైన్‌గా ఉపయోగపడే ఈ పథకాన్ని బలోపేతం చేయాలని ఆదేశించారు. ఐతే ప్రభుత్వ ప్రజాసంక్షేమ అభివృద్ధి పథకాలను రాష్ట్ర ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యతను మోస్తున్న పబ్లిక్ రిలేషన్స్‌శాఖ ఈ పథకం విధివిధానాలను, ప్రయోజనాలను ప్రజల్లోకి తీసుకెళ్లగలిగితే ఆశించిన ఫలితాలు లభించవచ్చని పాలనా నిపుణులు అనుకుంటున్నారు. మరోవైపు అత్యంత ఘోర ప్రమాదాలలో తీవ్రంగా గాయపడి ప్రమాద స్థలాల్లో మృత్యువుతో పోరాడుతున్న ప్రమాద బాధితుల పట్ల బై స్టాండర్లు ప్రాణదాతలుగా మారాలంటే రోడ్ సేఫ్టీ స్టేక్ హోల్డర్లయిన పోలీసుశాఖ పౌరుల అంతర్గత భద్రత కార్యక్రమాలలో తల మునకలుగా ఉన్నప్పటికీ, ఆ ఒత్తిళ్లను దాటి రహదారి ప్రమాదాల తీవ్రతను గుర్తిస్తూ రాహ్‌వీర్ పథకం అమలు కోసం చిత్తశుద్ధితో కృషి చేయాలి. అదే విధంగా అనునిత్యం రాష్ట్రంలో ప్రజల ఆరోగ్య పరిరక్షణలో నిండా మునిగి వుండే వైద్య ఆరోగ్యశాఖ సైతం రాహ్‌వీర్‌ల గుర్తింపు కోసం ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాల్సిందే. ఇకపోతే రాష్ట్రానికి అధిక మొత్తంలో రాబడి వనరుల ను సంపాదించి పెడుతున్నప్పటికీ సిబ్బంది కొరతతో విశాలమైన తమ పరిధిలో అవిశ్రాంతంగా శ్రమిస్తున్న రవాణాశాఖ కూడా ఇదేదో అదనపు బాధ్యతగా,బరువుగా భావించకుండా రాహ్‌వీర్ పథకం కన్వీనర్‌గా తన బాధ్యతను గుర్తెరిగి ఈ కార్యక్రమం అమలు కోసం చిత్తశుద్ధితో పనిచేయాలి. ఆస్పత్రులలో చేరిన అర్హులైన ప్రమాద బాధితులకు ఆర్థిక భారం పడకుండా ఒక లక్షా ఏభై వేల రూపాయల నగదు రహిత ఉచిత వైద్య సహాయాన్ని అందించడానికి గతేడాది కాలం నుండి అందుబాటులో వున్న క్యాష్ లెస్ ట్రీట్‌మెంట్ పథకం తన పేరు మార్చుకుని పి.యమ్.రాహత్ పేరుతో మరో వినూత్న పథకంగా నిన్నటికి నిన్న దేశ ప్రధాని చేతుల్లో పురుడు పోసుకోవడం కొసమెరుపు. ●

# టీచర్లకు ఎఐ ప్రత్యామ్నాయంగా మారుతుందా?

జి.సత్యనారాయణరాజు

ఎఐ అనేది ఉపాధ్యాయులకు ప్రత్యామ్నాయం అవుతుందా అనే చర్చ జరుగుతోంది. అది ఒక సహాయక సాధనం మాత్రమే. తరగతి గదిలో మానవ స్పర్శ, సానుభూతి స్ఫూర్తిని ఎఐ భర్తీచేయలేదని విద్యారంగ నిపుణులు అభిప్రాయపడుతున్నారు.ఎఐ అనేది ఉపాధ్యాయుల పాత్రను మెరుగుపరచడానికి ఉద్దేశించింది.అయితే వారిని భర్తీ చేయడానికి కాదంటున్నారు.మానవ సంబంధాలను నిర్మించడానికి,మానసిక మద్దతును అందించడానికి,అర్థవంతమైన అభ్యాస అనుభవాలను సులభతరం చేయడానికి మానవులైన ఉపాధ్యాయులు ఇప్పటికీ చాలాఅవసరం. వారినేపథ్యం లేదా సామర్థ్యాలతో సంబంధం లేకుండా విద్యార్థులందరికీ ఎఐ సాధనాలు అందుబాటులో ఉంటాయి. ఇది విద్యార్థుల ప్రత్యేక అవసరాలు అభ్యాస శైలులకు అనుగుణంగా అభ్యాస సామగ్రిని మార్చగలదు. అంతేకాకుండా అభ్యా సకుల గోప్యత, డేటా భద్రత కలిగిఉంటాయి. విద్యార్థుల వ్యక్తిగత అవసరాలను తీర్చడానికి అభ్యాస సామగ్రిని, జోక్యాలను సర్దుబాటు చేయడంలో ఎఐ వ్యవస్థలు మరింత అధునాతనంగా మారతాయి. ఈ వ్యక్తిగతీక రించిన విధానం అభ్యాస ఫలితాలను మరింత మెరుగుపరుస్తుంది. ఎఐ ఆధారిత చాట్‌బాట్‌లు,వర్చువల్ అసిస్టెంట్‌లు సహజ భాషను అర్థం చేసుకోవడంలో, ప్రతిస్పందించడంలో మరింత అభివృద్ధి చెందుతాయి.విద్యార్థులకు తక్షణ మద్దతు మార్గదర్శకత్వాన్ని అందిస్తాయి. విద్యా డేటాను విశ్లేషించడంలో విద్యావేత్తల కోసం కార్యాచరణ విధానాలను రూపొందించడంలో ఎఐ అల్గారిథమ్‌లు మెరుగుపడుతూనే ఉంటాయి. ఇది డేటా ఆధారిత నిర్ణయాధికారం, వ్యక్తిగతీకరించిన బోధనను సాధ్యం చేస్తుంది. విద్యలో ఎఐని అమలు చేయడం అనేది నమ్మదగిన డేటా లభ్యత ప్రత్యేక సాంకేతిక నైపుణ్యంవంటి సవాళ్లతో కూడి ఉంటుంది. ఉత్తమ పద్ధతులను అనుసరించడం ద్వారా, విద్యావేత్తలు తరగతిగదిలో ఎఐని విజయవంతంగా అనుసరించి ఫలితాలు సాధించవచ్చు.విద్యారంగంలో ఆన్‌లైన్ కోర్సుల రూపకల్పన, నిర్వహణలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఎన్నోఅవకాశాలను కలిగిస్తోంది. విద్యావేత్తలను శ్రమతో కూడిన పనులనుండి విముక్తి చేస్తుంది. ఇది సమయాన్ని ఆదా చేయడమే కాకుండా, కంటెంట్ ఎల్లప్పుడూ ప్రస్తుత పరిస్థితులకు తగినట్లుగా ఉండేలా చూస్తుంది. పరిపాలనా పనులను ఇప్పుడు ఎఐ ఉపయోగించి ఆటోమేట్ చేయవచ్చు. దీనివల్ల అధ్యాపకులు తమ దృష్టిని పూర్తిగా విద్యార్థులపై కేంద్రీకరించడానికి అవకాశం ఉంటుంది.దీంతో ఏ విద్యార్థి వెనుకబడిపోకుండా చూసుకోవచ్చు. ప్రతివిద్యార్థి గ్రహణ శక్తి ఒకేలా ఉండదు. ఎఐ దీనిని గుర్తించి పాఠం వినడంలో ఇబ్బంది పడుతుంటే, మరిన్ని ఉదాహరణలతో సులభంగా వివరిస్తుంది. పరీక్షా పత్రాల మూల్యాంకనం, హాజరు వంటి పరిపాలనా పనులను ఎఐ చూసుకుంటుంది. దీనివల్ల ఉపాధ్యాయులు విద్యార్థులకు నైతికవిలువలు సృజనాత్మకతను నేర్పడంపై ఎక్కువసమయం కేటాయించగలరు. ఏ విద్యార్థి పరీక్షల్లో వెనుకబడే అవకాశం ఉందో ఎఐ డేటా ద్వారా ముందే గుర్తించి ఉపాధ్యాయులను హెచ్చరిస్తుంది. ఏఐ ఉపాధ్యాయులకు ప్రత్యామ్నాయం కాదు. ●

# వ్యవసాయాన్ని నిర్వీర్యం చేస్తున్న కేటాయింపులు

బొల్లిముంతసాంబశివరావు

ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించిన 2026-27ఆర్థిక బడ్జెట్‌ను ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవులు 14.2.26న శాసనసభలోప్రవేశపెట్టారు. మొత్తం బడ్జెట్ 3,32,205 కోట్ల రూపాయలు. ఇది గతబడ్జెట్ కన్నా 9,856 కోట్లు ఎక్కువ. రెవిన్యూ వ్యయం 2,56,143కోట్లు. మూలధనం 53,915కోట్లు. రెవిన్యూలోటు 22,002 కోట్లు కాగా ద్రవ్యలోటు75,868కోట్లు.బడ్జెట్ లెక్కలు గమనిస్తే వివిధ రంగాలకు కేటాయించిన దానికోసం పెద్దమొత్తంలో అప్పులు చేయాలి. ఇప్పటికే అప్పుల్లో ఉన్న రాష్ట్రం మరింత అప్పుల ఊబిలో కూరుకుపోతుంది. గతబడ్జెట్లో అప్పులకు వడ్డీల కింద 24,430 కోట్లు కూటమి ప్రభుత్వం చెల్లించింది. ప్రభుత్వ ఖర్చులలో 18 శాతం వరకు వడ్డీలు, అసలు చెల్లింపులకే సరిపోతుందని ది హిందు తెలిపింది. ఈ లెక్కన అప్పులకు వడ్డీలచెల్లింపులు ఈ ఆర్థికసంవత్సరంలో మరింత పెరుగుతాయి. నూతన ఆర్థిక సంవత్సరంలో ప్రవేశపెట్టే బడ్జెట్లో, గత బడ్జెట్ వివిధ రంగాలకు కేటాయించిన మొత్తంలో ఎంత ఖర్చుపెట్టారు, ఎంతవరకు పని జరిగింది? ఇంకా ఎంతపని మిగిలి ఉంది? పూర్తిగా పని జరగకపోవటానికి కారణాలు వివరించి అందుకు నూతన బడ్జెట్లో నిధులు కేటాయించి ఎప్పటికి పూర్తి అవుతుందో తెలియచేయాలి. కాని 2026-27 బడ్జెట్లో అలాంటి ప్రస్తావనే లేదు. బడ్జెట్ మొత్తం అంకెల గారడీగా ఉంది. బడ్జెట్లో వివిధ రంగాలకు కేటాయింపులు గమనిస్తే వ్యవసాయరంగానికి రైతులకు ఇచ్చే రాయితీలను గణనీయంగా తగ్గాయి. 2025-26 ఆర్థిక సంవత్సరంలో వ్యవసాయ రంగానికి రూ.48,341.14 కోట్లు కేటాయించగా, ఈ ఆర్థిక సంవత్సర బడ్జెట్లో రూ.11,745.21 కోట్లు మాత్రమే కేటాయింపు జరిగింది. అంటే వ్యవసాయరంగానికి గణనీయంగా కేటాయింపులు తగ్గాయి. గతబడ్జెట్లో సాగునీటి ప్రాజెక్టులకు రూ.12,903 కోట్లు కేటాయించగా, ఈఆర్థిక బడ్జెట్లో రూ.9,906 కోట్లు కేటాయించారు. ఒకవైపున మూడు వేలకోట్ల దాకా కేటాయింపులు తగ్గించగా, బడ్జెట్ ప్రసంగాల్లో మాత్రం ఆర్థికమంత్రి,వ్యవసాయ మంత్రిమాత్రం సాగునీటి ప్రాజెక్టులు పూర్తిచేసి ప్రతి ఎకరాకు సాగునీరు అందిస్తామని చెప్పడం హాస్యాస్పదంగా ఉంది. రైతాంగ సేద్యం తీవ్రసంక్షోభాన్ని ఎదుర్కొంటున్నది. ప్రతిసంవత్సరం సేద్యపు ఖర్చులు పెరగటం, అందుకు అనుగుణంగా పంటలకు మద్దతు ధరలు లేకపోవడం, ప్రైవేట్ వ్యాపారుల దోపిడీ, ప్రభుత్వమే న్యాయమైన ధరకు పంటలు కొనుగోళ్లు చేయకపోవడం వల్ల రైతాంగం తీవ్రంగానష్టపోయి అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారు. అలాంటి పరిస్థితుల్లో ఉన్న రైతులు పంటలకు సరైన ధర కల్పించాలని డిమాండ్ చేశారు.రైతుల డిమాండ్ నేపథ్యంలో ఆనాటి వైసీపీప్రభుత్వ ముందస్తు పంటపెట్టుబడిని మూడు ధపాలుగా 13,500 రూపాయలు ప్రకటించింది. ఇందులో కేంద్రప్రభుత్వం ఇచ్చే ఆరువేల రూపాయలు కలిసిఉన్నాయి. చంద్రబాబు నాయకత్వాన ఉన్నకూటమి ప్రభుత్వం ముందస్తు పెట్టుబడి రూ.



20వేలుగా ప్రకటించింది. అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక సంవత్సరం పెట్టుబడి సహాయం ఇవ్వలేదు.ఆ తర్వాత సంవత్సరంలో కూడా ఇప్పటికి రెండుసార్లు మాత్రమే ఇచ్చింది. చాలామంది రైతులు పథకానికి దూరమయ్యారు. ఈ పథకం ఖర్చు తగ్గించుకోవడానికి అర్హతపేరుతో కొందరి రైతులను పథకం నుంచి తప్పించడానికి చంద్రబాబు ప్రభుత్వం పూనుకుంది. గతబడ్జెట్లో ముందస్తు పెట్టుబడి కోసం అన్నదాత సుఖీభవ పథకానికి రూ.9,400 కోట్లుకేటాయించిన ప్రభుత్వం, ఈ ఆర్థికసంవత్సరం బడ్జెట్లో రూ.6,600 కోట్లు మాత్రమే కేటాయించింది. ఫలితంగా చాలామంది రైతులు పథకానికి దూరముఅవుతారు.ప్రకృతి వైపరీత్యాల వల్ల రైతులు తీవ్రంగా నష్టపోతూ ఉన్నారు. అలాంటి పరిస్థితుల్లో పంటలు కొనుగోళ్లు చేసి తమను ఆదుకోవాలని రైతులు ఆందోళన చేసిన ఫలితంగా పంటల బీమా పథకం ప్రవేశపెట్టి రైతులకు పరిహారం అందిస్తామని పాలకులు చెప్పారు. ప్రస్తుతం పంటల బీమా ప్రీమియం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చెల్లించాల్సి ఉండగా, గతసంవత్సరం చంద్రబాబు ప్రభుత్వ బడ్జెట్లో మాత్రం 1,023 కోట్లు కేటాయించినా ప్రీమియం చెల్లింపులు మాత్రంచేయలేదు. ఫలితంగా తుఫాన్ వల్ల నష్టపోయిన రైతులు బీమా పరిహారానికి దూరమయ్యారు. ఈ సంవత్సరంబడ్జెట్లో 250 కోట్లు మాత్రమే కేటాయించింది. ఈకేటాయింపులు గమనిస్తే,రాష్ట్రంలో పంటల బీమా పథకాన్ని కూటమి ప్రభుత్వం నిర్వీర్యం చేయ చూస్తుంది అనేఅభిప్రాయం ఏర్పడుతున్నది. సేద్యపు ఖర్చులు పెరగడం,పంటలకు న్యాయమైన ధరలు లభించక పోవడం, పంటలు అమ్ముడుకాని పరిస్థితుల వల్ల రైతాంగం నష్టపోయి అప్పుల ఊబిలో కూరుకుపోయారు. అనేకమంది రైతులు బలవన్మరణాల పాలయ్యారు. అలాంటి పరిస్థితుల్లో ఉన్న రైతాంగం బహిరంగ మార్కెట్లో పంటల ధరలు పడిపోయినప్పుడు న్యాయమైన గిట్టుబాటు ధర ఇచ్చి ప్రభుత్వమే పంటలు కొనుగోళ్లు చేయాలని ఆందోళన చేసిన ఫలితంగా అందుకోసం ధరలస్థిరీకరణ నిధిని ఆనాటి రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఆ తర్వాత జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ధరల స్థిరీకరణ నిధికి మూడు వేలకోట్లు కేటాయించింది. కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత గత బడ్జెట్లో 300 కోట్లు మాత్రమే కేటాయించడంపై తీవ్ర విమర్శల నేపథ్యంలో ఈ ఆర్థికసంవత్సరం బడ్జెట్లో 500 కోట్లు కేటాయించి, కేటాయింపులు పెంచినట్లు చెప్పింది. ఈ నామమాత్రపు కేటాయింపు పెంపువల్ల రైతులకు ప్రయోజనం లేదు. ధరల స్థిరీకరణనిధి ద్వారా కూటమి ప్రభుత్వం పంటల కొనుగోళ్లు చేయలేదు. పంటలకు న్యాయబద్ధమైన మద్దతు ధరగ్యారంటీ ఇవ్వడంలేదు. రైతాంగానికి సున్నా వడ్డీకే పంట రుణాలు అందిస్తామని, కౌలు రైతులకు కూడా దాన్ని వర్తింప చేస్తామని చెప్పిన కూటమి ప్రభుత్వం ఆచరణలో విఫలమైంది. ఈబడ్జెట్లో సున్నా వడ్డీ రుణాల ప్రస్తావనగాని, కౌలురైతుల ప్రస్తావన ఎక్కడాకన్పించదు. రైతాంగాన్ని ఆదుకునే విధంగా బడ్జెట్ కేటాయింపులు చేయని కూటమిప్రభుత్వం,అవసరానికి మించిన వ్యవసాయయాంత్రీకరణ, లాభసాటి పంటల సాగు గురించి గొప్పలు చెప్పింది. ప్రకృతి వ్యవసాయమే రైతుల సమస్యలకు పరిష్కారంఅన్న విధంగా బడ్జెట్ ప్రసంగంలో మంత్రిమాటలు ఉన్నాయి. వ్యవసాయాన్ని నిర్వీర్యం చేసే వ్యవసాయ బడ్జెట్ ప్రతిపాదనలను వ్యతిరేకిస్తూ, స్వామినాథన్ సిఫార్సులకు అనుగుణంగా పంటలకు మద్దతుధరలు ప్రకటించి వాటికి చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేస్తూ ఉద్యమించడమే రాష్ట్ర రైతాంగం తక్షణ కర్తవ్యం. ●

ఖచ్చితమైన బ్రహ్మచర్యం పాటించడమొక్కటే జీవితంలో అన్ని రకాల విజయాలలోనూ గల రహస్యం.



వివేకానందుడు

ఎవరైనా మనకిచ్చేది తాత్కాలికమైనది. కృషితో మనం సాధించుకునేది శాశ్వతమైనది.



మహాత్మా గాంధీ

# ప్రజావాక్కు



## కాలం ఎప్పుడూ ఒకేలా ఉండదు

**తెలంగాణా** రాష్ట్రముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపాలన అటు పంచాయితి ఇటు మునిసిపల్ ఎన్నికల ఘన విజయంతో మరింత బలోపేతమైంది. బలమైన ప్రత్యర్థి బిఆర్ఎస్. తప్పని సరై రెండవ స్థానంలో నిలిచింది. ఎందుకంటే బిజెపి అతి తక్కువ వార్డులు గెలుచుకోవడమే. అడపాదడపా కొన్నిఎమ్.పి.మరికొన్ని అసెంబ్లీ సీట్లు గెలిచినంత మాత్రాన కాంగ్రెసుకు గాని, బిఆర్ఎస్‌కు గానీ గట్టి ప్రత్యామ్మయం కాబోదు. ఇదే పరిస్థితి ఆంధ్రలో కూడా ఉన్నది. తెలంగాణ కాంగ్రెసులో బయటపడని ఎన్ని లుకలుకలు ఉన్నా 2029 వరకు రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి ఎదురు లేదు. ఆతరువాత రాజెవరో మంత్రివరో ప్రజలు నిర్ణయిస్తారు. బిఆర్ఎస్ 2024లో ఓడిపోతుందని, కాంగ్రెస్ పదవిలోకి వస్తుందని ఎవరైనా అనుకున్నారా? కాలం ఎల్లప్పుడు ఒకేలా ఉండదు.

- ఎన్. రామలక్ష్మి, సికింద్రాబాద్

## టారిఫ్ లాభదాయకమా?

**ప్రభుత్వాలు** క్రెడిట్ దక్కించుకోవడానికే ఆరాటపడుతున్నాయాఅని అనుమానం రాకమానదు.ఎందుకని భారత్‌కు ఎగుమతిచేసే వస్తువులపైన 0శాతము పన్ను విధించగా అమెరికాకు ఎగుమతి చేసే వస్తువులపైనా టారిఫ్ 25 శాతం నుండి 18కి తగ్గించారు. ఇక్కడే ఆ ఒప్పందం లాభదయాకమా లేదా నష్టాదయాకమా అని ఆలోచించవలసి ఉంది.దానిని భారత్ ఎందుకువ్యతిరేకించడం లేదు అనేది ఒక ప్రశ్న. ఎగుమతి అనంతరం చేయవలసినా పనులు అన్ని అమెరికా చేయదు కానీ భారత్ మాత్రం అమెరికాకు ఎగుమతి చేయాలి.

-భారత అవినాష్, జనగామ

## హెల్మెట్ తప్పనిసరి

**ఇటీవల** సంభవిస్తున్న రోడ్ ప్రమాదాల్లో హెచ్చు శాతం మోటార్ వాహన చోదకులు సరైన హెల్మెట్ ధరించక, లేకఉన్నప్పటికీ ఎదుటివాహనాన్ని ఢీకొట్టడంవల్ల తలభాగం మరణానికి కారణమవుతుంది. ఇది ఒక రక్షణకు ముఖ్య వస్తువు. దాన్ని ధరించడం తప్పనిసరి చేయాలి. అందరూ విధిగా చేస్తే ట్రాఫిక్ పోలీసులు లేని వారికి తనిఖీ అవసరమే లేదు. తిరుపతిలో దీన్ని ప్రత్యేకంగా ప్రచార భాగంలో ప్రత్యేకంగా తయారుచేసిన హెల్మెట్ను బంక్ ద్వారా అమ్మకం చేశారు.

- బొల్లోజు మేఘనాథం, విశాఖపట్నం

## జూదగాళ్లుగా మారుతున్న యువత

**భారతదేశ** ఆర్థిక ముఖచిత్రం గత కొన్ని ఏళ్ళలో గణనీయమైన మార్పులకు లోనైంది. గతంలో వాటా మార్కెట్ పరిమిత వర్గాలకే సాధ్యమనే భావన ఉండేది. నేడు సాంకేతిక విప్లవం వల్ల స్మార్ట్‌ఫోన్‌ఉన్న ప్రతిఒక్కరూ పెట్టుబడిదారులుగా మారుతున్నారు. ముఖ్యంగా యువత రికార్డు స్థాయిలో మార్కెట్లోకి ప్రవేశిస్తున్నారు. సాంకేతికత అందుబాటులోకి రావడం సానుకూల అంశమే అయినప్పటికీ, వాటావ్యాపారం గంభీరమైన పెట్టుబడి ప్రక్రియ నుండి ఒక సరదా ఆటలా రూపాంతరం చెందడం ఆందోళన కలిగిస్తోంది. ఈధోరణివల్ల యువతలో విశ్లేషణాత్మక ఆలోచన తగ్గి, తక్షణలాభాల పట్ల వ్యామోహం పెరుగుతోంది. ఆధునిక డిజిటల్ వేదికలు పెట్టుబడి ప్రక్రియను ఒక వీడియో క్రీడఆడినంతసులభంగా మార్చేశాయి.యువత దీర్ఘకాలిక పెట్టుబడిదారుల నుండి స్వల్పకాలిక జూదగాళ్లుగా మారుతున్నారు.

- సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

## ఓటర్ రైట్స్ యాక్ట్ తీసుకురావాలి

**వినియోగదారుల** హక్కులు వాలేనే 100 రూపాయలు చెల్లిస్తే డబ్బుకు రషీదు ఇవ్వాలి.నాణ్యత లేకుంటే వారంటీకింద రిపేరీ, గ్యారెంటీ కింద రీప్లేస్మెంట్ ఇవ్వాల్సిందే కానీ ఇప్పుడుమేమడు గుతున్నది ఓటర్ హక్కుల గురించి ఓటుకు రసీదు కావాలి. హామీల అమలుకు గ్యారెంటీ కావాలి.గెలిచిన అభ్యర్థి ప్రజలకు సేవ చెయ్యనిచో వారిని రీప్లేస్మెంట్ వారంటీ ఇవ్వాలి. ఇప్పుడు మనం మాట్లాడుకోవాల్సింది కన్జ్యూమర్ రైట్స్ యాక్ట్ గురించి మాత్రమేకాదు ఓటర్‌రైట్స్‌యాక్ట్ గురించికూడా. ప్రజాస్వామ్యంలో ప్రజలకు సేవ చేయాలి లేనిచో రికల్ చెయ్యాలి.

- సింగు లక్ష్మీనారాయణ, కరీంనగర్

## అట్టడుగు వర్గాలపై కన్ను

**బ్రిటిష్ వాళ్లు** మన దేశాన్ని రెండు శతాబ్దాలు పాలించారు, కానీ బ్రతక నేర్చిన భారతీయులే వేల ఏళ్ళుగా మన మనసులను పాలిస్తున్నారు. బ్రిటిష్ వాళ్లు మన భూమి దోచుకున్నారు, బ్రతక నేర్చిన వీళ్లు మన బుద్ధి దోచుకున్నారు. ఒక రాయిని గుడిలో దేవుడని పెట్టించారు, ఇంకో రాయిని సాకిరేవులో పెట్టించి వాళ్ళ బట్టలు ఉతికించుకున్నారు.భయం భక్తీ పేరుతో భావ దాస్యం చేయించుకుంటున్నారు. దాన్నే మతం, దాన్నే సంస్కృతి అని నమ్మిస్తూఉన్నారు. ఇదిమతం కాదు, మానసిక దోపిడీ.భారతదేశంబ్రిటిష్ పాలననుండి బయట పెట్టగలిగారు.

- వీరగంట భాస్కర్ రావు,బొబ్బిలి

మనవి

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# గజవాహనంపై శ్రీబుగ్గరామలింగేశ్వరుడు

**తాడిపత్రిటౌన్, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త**



గజవాహనంపై దర్శనమిస్తున్న శ్రీబుగ్గరామలింగేశ్వరుడు

మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా పట్టణ సమీపంలోని పెన్నానది తీరాన వెలసిన శ్రీబుగ్గరామలింగేశ్వర స్వామి సోమవారం రాత్రి గజ వాహనంపై పురవీధుల్లో విహరించారు. ఉదయం అర్చకులు మహేష్‌శర్మ, రవిశర్మలు స్వామి వారికి అభిషేకాలు, అర్చనలు నిర్వహించి అనంతరం ప్రత్యేక పుష్పాలతో అలంకరించారు. ఇందులో భాగంగా గణపతిపూజ, పుణ్యాహవాచనము, మహాన్యాస పారాయణము, రుద్ర హోమము, మహా మృత్యుంజయ హోమము, పరివారదేవతా హోమాలు, నీరాజనం, మంత్ర పుష్పం, తీర్థప్రసాద వినియోగం, తదితర పూజలు నిర్వహించారు. అలాగే శ్రీరాజరాజేశ్వరిదేవి అమ్మవారిని అర్చకులు శంకరయ్యశర్మ, గిరిశర్మలు ప్రత్యేకంగా అలంకరించి కుంకుమార్చనలు నిర్వహించారు. అదేవిధంగా శ్రీసీతారామలక్ష్మణ ఆంజనేయస్వామి, నవగ్రహాలకు అర్చకులు నందుస్వామి, రామకృష్ణశర్మలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉత్సవాల్లో భాగంగా రాత్రి స్వామివారు గజవాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. పెద్దఎత్తున భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఇఒ రామాంజనేయులు, ఆలయ కమిటీ ఛైర్మన్ చంద్రమోహన్‌నాయుడు, కమిటీ సభ్యులు చవ్వా రంగనాథరెడ్డి, ఆలయ సిబ్బంది విజయ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయం వద్ద అన్నదానం



భోజనం వడ్డిస్తున్న దృశ్యం

**పుట్లూరు, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త**

పుట్లూరు మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం సమీపంలోని శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయం వద్ద సోమవారం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. గత 122 సోమవారాలుగా దాతల సహకారంతో భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఆలయం అభివృద్ధి చేయడానికి గాను ప్రతి సోమవారం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరుగుతోందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో దాతలు ఆర్.ఓబులేసు, పి.మద్దిలేటిరెడ్డి, భారతీయ జనతాపార్టీ అసెంబ్లీ ఎక్స్ కో కన్వీనర్ కుందూ శ్రీనివాసులరెడ్డి, భక్తులు పాల్గొన్నారు.

# కందుల కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని వినతి



సిఎస్‌డిటికి వినతిపత్రం అందచేస్తున్న దృశ్యం

**తాడిపత్రిటౌన్, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త**

పట్టణంలో కందుల కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం నాయకులు సోమవారం తహశీల్దార్ కార్యాలయంలో సిఎస్‌డిటి మల్లేష్‌ప్రసాద్‌కు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తాడిపత్రిలో కందులు కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు ప్రభుత్వం ప్రకటించిన కూడా సొసైటీ వాళ్ళు కొనుగోలు చేయడంలేదని వారిపై వెంటనే చర్య తీసుకోవాలన్నారు. వెంటనే వారి ఏజెన్సీ రద్దు చేసి వేరే వారికి ఇవ్వాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం మండల కార్యదర్శి రాజారామిరెడ్డి, నాగరాజు, వెంకటేష్, శేఖర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# హాజీవలి దర్గా హుండీ లెక్కింపు



హుండీ లెక్కిస్తున్న దృశ్యం

**తాడిపత్రిఅర్బన్, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త**

తాడిపత్రి మండలం తలారిచెరువు గ్రామ సమీపంలో వెలసిన హజరత్ హాజీవలి దర్గా హుండీ లెక్కింపు సోమవారం నిర్వహించారు. వక్ఫ్ బోర్డ్, హాజీవలి దర్గా కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఈ హుండీ లెక్కింపు కార్యక్రమం జరిగింది. 2025లో జరిగిన ఉరుసు తరువాత నుండి ఇప్పటివరకు అనగా 9 నెలలకు సంబంధించి హుండీ లెక్కింపు నిర్వహించగా దాదాపు 5.63 లక్షల ఆదాయం వచ్చినట్లు నిర్వాహకులు తెలిపారు. ఎమ్మెలే జె.సి అశ్మిత్‌రెడ్డి, మున్సిపల్ ఛైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకొని హాజీవలి దర్గా అభివృద్ధికి చర్యలు చేపట్టినట్లు దర్గా కమిటీ సభ్యులు తెలిపారు. అంతేకాకుండా మార్చి 5వ తేదీ నుండి జరగబోయే హజరత్ హాజీవలి దర్గా గంధం, ఉరుసు, జియారత్ కార్యక్రమాలకు ఎమ్మెలే జె.సి అశ్మిత్‌రెడ్డి, మున్సిపల్ ఛైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డిల ఆధ్వర్యంలో భారీ ఏర్పాట్లు చేసినట్లు హాజీవలి దర్గా కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో షబ్బీర్‌బాష (గోర), వక్ఫ్ బోర్డ్ అధ్యక్షుడు మహమ్మద్ అయూబ్, గయాజ్‌బాషా (మున్నా), కౌన్సిలర్ అబ్దుల్ రహీం, బర్కత్ హోటల్ నాజు, ముష్కిన్, మున్నా, లెటర్ నూర్, జనసేన రసూల్, ఇస్మాయిల్, హాజీ, సిలార్, ఖాజా, యూనిస్, తదితరులు పాల్గొన్నారు.

# 19న అంగన్‌వాడి కార్యకర్తలు, ఆయా పోస్టులకు ఇంటర్వ్యూలు

**పుట్లూరు, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త**

పుట్లూరు మండలంలో ఖాళీగా వున్న అంగన్‌వాడి కార్యకర్తలు, ఆయా పోస్టులకు దరఖాస్తు చేసుకొన్న అభ్యర్థులకు ఈ నెల 19వతేదీ ఉదయం 10 గంటలకు అనంతపురంలోని ఆర్డీఒ కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు ఐసిడిఎస్ సిడిపిఒ భారతి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇంటర్వ్యూలకు హాజరయ్యే అభ్యర్థులు కాల్ లెటర్‌తో పాటు 10వ తరగతి మార్కులజాబితా, టిసి, కుల ధృవీకరణపత్రం, నేటివిటీ సర్టిఫికెట్, ఆధార్‌కార్డు, రేషన్‌కార్డుకు సంబంధించి ఒరిజినల్ సర్టిఫికెట్లతో హాజరు కావాలని సిడిపిఒ తెలియచేశారు.

# ముస్లిం విద్యార్థులకు కంప్యూటర్లు వితరణ

- పేద ముస్లింల కోసం షాదీఖానా అద్దె తగ్గించాలి
- మున్సిపల్‌ఛైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డి



మదరసాకు కంప్యూటర్లు అందచేసిన దృశ్యంన

**తాడిపత్రిఅర్బన్, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త**

తాడిపత్రి పట్టణంలోని ఏటిగడ్డపాలెం బైపాస్ రోడ్డు వద్ద నూతనంగా నిర్మించిన గౌసే ఆజం మసీదు సమీపంలోని మదరసాను మున్సిపల్‌ఛైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముస్లిం సామాజిక వర్గంలో చాలా మంది పేదరికంతో వుంటారని వారి పిల్లలను మంచి విద్యావంతులుగా తయారు చేసేందుకు ఆ వర్గంలో ఉన్నత స్థాయి వారు ముందుకు రావాలన్నారు. మౌలానా అబుల్ కలాం ఆజాద్ షాదీఖానాలో శుభకార్యాలకు 15 వేల రూపాయల అద్దె వసూలు చేస్తున్నారని మైనార్టీల్లో వెనుకబడిన ముస్లింలు శుభకార్యం చేసుకోవాలంటే 5 వేల రూపాయలు అద్దె చెల్లించే విధంగా కమిటీ వారు నిర్ణయం తీసుకుంటే షాదీఖానాకు ఆదాయం పెరుగుదలతో పాటు ఆ ఆదాయం వల్ల మైనార్టీల సంక్షేమానికి కృషి చేయవచ్చన్నారు. మదరసాలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు దాదాపు లక్ష రూపాయల విలువ చేసే నాలుగు కంప్యూటర్లను అందచేశారు. వారికి అవసరమైన అన్ని వసతులు కల్పిస్తామని జె.సి ప్రభాకర్‌రెడ్డి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వక్ఫ్ బోర్డు అధ్యక్షులు మహమ్మద్ అయుబ్. నాయకులు నియాజ్‌బాషా, గయాజజ్‌బాషా (మున్నా), షేక్షావలి, అబ్దుల్ రహిమాన్, గోరా, నజీర్, నూర్, నాసిర్, షమీర్, తదితరులు పాల్గొన్నారు.

# పద్దెనిమిదేళ్లుగా పరమేశ్వరుని సేవలో..!



భక్తులకు వడ్డిస్తున్న దాతలు నాగేంద్ర, మోహన్, ప్రసాద్ తదితరులు

**యాడికి(తాడిపత్రి),ఫిబ్రవరి 16,ప్రభాతవార్త**

ఒకటి కాదు, రెండు కాదు ఏకంగా పద్దెనిమిదేళ్లుగా పరమ శివుని భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేస్తూ ఆ కుటుంబం పరమేశ్వరుని సేవలో తరిస్తోంది. మండలంలోని కోనుప్పలపాడులో అశేష భక్తజనం తరలి వచ్చే కోనరామలింగేశ్వరుని తిరుణాలలో ఏటా రాయలచెరువుకు చెందిన వేదవతి ఉన్నత పాఠశాల యజమాని నాగేంద్ర కుటుంబం భోజన వసతి ఏర్పాటు చేసి భక్తుల మన్ననలు పొందుతున్నారు. స్వామివారి కళ్యాణోత్సవం ముగిసినప్పటి నుంచి భక్తులకు నీడను ఏర్పాటు చేసి ఉదయం 8 గంటల మొదలు సాయంత్రం 3 గంటల వరకు నిరంతరాయంగా రుచికరమైన భోజనం వడ్డిస్తూ భక్తులకు సేద తీరుస్తున్నారు. ప్రతి ఏటా సుమారు రూ. 2 లక్షల వరకు వెచ్చిస్తూ, కుటుంబ సభ్యులందరూ భక్తులకు అలుపెరగని సేవలందించడంలో భక్తి భావం ప్రదర్శిస్తూ తమ ప్రత్యేకతను చాటుతున్నారు. అందులో భాగంగా సోమవారం కూడా తిరుణాల సందర్భంగా స్వామి వారి ఆలయానికి దక్షిణం దిశన షామియానా ఏర్పాటు చేసి స్వామివారి కళ్యాణానికి వచ్చి బారులు తీరిన భక్తులు సంతృప్తి వ్యక్తం చేసేలా భోజన వసతి కల్పించారు. ఈ కార్యక్రమంలో దాత కుటుంబ సభ్యులు మోహన్, ప్రసాద్, శ్రీరాములు, లక్ష్మిదేవి, విజయ, మల్లేశ్వరి, ఆయన సహచరులు మేదర ఓబులేసు, చిన్నపెద్దన్న, నబిరసూల్, సింహాచలం, నాగరాజు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో మహాశివరాత్రి పర్వదినం వేడుకలు

- వైభవంగా శివపార్వతుల కళ్యాణం





స్వామివారికి పూజలు నిర్వహించిన దృశ్యం, భక్తులకు అన్నదాన కార్యక్రమం

**యాడికి, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త**

మండలంలోని యాడికి, రాయలచెరువు, నిట్టూరు, ఉప్పలపాడు, చందన, తదితర గ్రామాల్లో ప్రజలు మహాశివరాత్రి పర్వదినాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఇందులో భాగంగా యాడికి కొండమీద వెలసిన శ్రీభోగరామలింగేశ్వరస్వామి ఆలయానికి భక్తులు తండోపతండాలుగా వచ్చి స్వామివారిని దర్శించుకుని తమ మొక్కలను తీర్చుకున్నారు. శ్రీకోనరామలింగేశ్వరస్వామి తిరుణాల అత్యంత వైభవంగా నిర్వహించారు. రాయలచెరువు గ్రామంలోని వేదవతి ప్రైవేట్ పాఠశాల కరస్పాండెంట్ నాగేంద్ర భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. స్వామివారి కల్యాణ అనంతరం ఉత్సవ మూర్తులను రథంపై ఊరేగించారు. చందన కొండమీద వెలసిన రామప్ప ఆలయానికి పెద్దఎత్తున భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని తమ మొక్కలను తీర్చుకున్నారు. అనంతరం అన్నదానం నిర్వహించారు. రాయలచెరువు గ్రామంలోని శ్రీఉమాగౌరీశంకర ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం అన్నదానంలో పాల్గొన్నారు. అంతేకాకుండా మండలంలోని భక్తులు మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా స్వామివారి ఆధ్యాత్మిక గీతాలు ఆలపిస్తూ, వివిధ భక్తి పాటలను పాడుతూ, స్తుతిస్తూ జాగరణ చేసి తమ భక్తి తత్పరతను చాటుకున్నారు. మండల వ్యాప్తంగా ఉన్న ఆయా శివాలయాల ప్రాంగణాలు శివ శివ శంకర శంభో హర హర అంటూ భక్తుల నామస్మరణతో హోరెత్తిపోయాయి.

# కృష్ణదేవరాయలు అందరివాడు

**ధర్మవరం,ఫిబ్రవరి16,ప్రభాతవార్త**



శ్రీకృష్ణదేవరాయల విగ్రహానికి పూలమాల వేస్తున్న జనసేన రాష్ట్ర ప్రదానకార్యదర్శిచిలకం

శ్రీకృష్ణదేవరాయలు అందరివాడని జనసేరాష్ట్ర ప్రదానకార్యదర్శి చిలకం మధుసూదన్రెడ్డి పేర్కొన్నారు. కృష్ణదేవరాయల జయంతి సందర్భంగా సోమవారం స్థానిక ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా ఉన్న శ్రీకృష్ణదేవరాయల విగ్రహానికి వారు పూలమాలు వేశారు... ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆనాడే కృష్ణదేవ రాయలు సుపరిపాలన అందించారన్నారు. అప్పట్లోనే కృష్ణదేవరాయలు ప్రజాసంక్షేమం కోసం చెరువులు, బావులు, కుంటలు, కాలువలు త్రవించారన్నారు. తరతరాలు గడిచినా కృష్ణదేవరాయలు నేటికి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంబించారు. ఈ కార్యక్రమంలో బలిజసోదరులు బలిజ సోదరులు అడ్డగిరిశ్వాం కుమార్, బుగానాగభూషణ, రుద్రారవి, మిరియాల అంజి, తదితరులు పాల్గొనారు.

# గుండెపోటుతో టిడిపి నాయకుడు మృతి

నివాళులర్పించిన ఎమ్మెల్యే



నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్

**నల్లచెరువు, ఫిబ్రవరి 16(ప్రభాత వార్త, )**

మండలం పరిధిలోని కదిరి పూలకుంటకు చెందిన టిడిపి సీనియర్ నేత జిగ్గిరి ఉత్తప్ప (60) గుండెపోటుతోమరణించారు. ఈ విషయం తెలిసిన కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ సోమవారం ఉత్తప్ప భౌతికాయాని సందర్శించి పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించాడు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ టిడిపి పార్టీకి ఉత్తప్ప ఎనలేని సేవ చేశాడని తన మరణం పార్టీకి తీరిన లోటని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఉత్తప్ప మనవడిని, ఇద్దరు మనవరాల్లని చదివించే బాధ్యత నాదేనని మనో ధైర్యాన్ని ఆ కుటుంబానికి తెలియజేశారు నివాళులర్పించిన వారు నాసు నరసింహులు, నాగభూషణ యాదవ్, వెంకటరమణ, ఆంజనేయులు యాదవ్, గంగులప్ప రామానుజులు, గ్రామస్తులు నివాళులు అర్పించారు.

# తైక్వాండో ఛాంపియన్‌షిప్‌లో 3వ స్థానం సాధించిన తాడిపత్రి క్రీడాకారులు

**తాడిపత్రిటౌన్, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త**



ట్రోఫీ అందచేస్తున్న దృశ్యం

నంద్యాలలో జరిగిన రాయలసీమ తైక్వాండో ఛాంపియన్‌షిప్‌లో తాడిపత్రి క్రీడాకారులు 3వ స్థానం సాధించారు. నంద్యాలలో ఈ నెల 14,15తేదీల్లో మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ ఫంక్షన్‌హాల్‌లో 2వ రాయలసీమ తైక్వాండో ఛాంపియన్‌షిప్ పోటీలను నిర్వహించారు. ఈ పోటీల్లో దాదాపు 400 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ ప్రతిష్టాత్మక పోటీలను నంద్యాల తైక్వాండో అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. రెండు రోజుల పాటు ఉత్కంఠభరితంగా సాగిన ఈ పోటీలలో తాడిపత్రి క్రీడాకారులు కఠిన పోటీని ఎదుర్కొని అద్భుత ప్రతిభ ప్రదర్శించి జట్టు విభాగంలో 3వ ఛాంపియన్‌షిప్‌ను కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా గెలుపొందిన వారికి ఎన్ఏపిటిఏ అధ్యక్షులు అచ్చంనాయుడు, కార్యదర్శి వేణుగోపాల్‌రావు, కోశాధికారి నాయబ్ రసూల్‌లు ట్రోఫీ పాటు సర్టిఫికెట్లు అందజేశారు.

# ధర్మవరం ఐసీడీఎస్ గత సీడీపీఓ ఎర్రిలక్ష్మిని సస్పెండ్ చేయాలి...!

- విద్యార్థి సంఘాలనాయకులు సాకే హరి,రావులచెరువు సురేష్.
- ధర్మవరం ఆర్డీవో కార్యాలయంలో ఏవోకు వినతిపత్రం.



ఏవో కుప్రాకు వినతిపత్రం అందిస్తున్న విద్యార్థి సంఘనాయకులు

**ధర్మవరం,ఫిబ్రవరి16,ప్రభాతవార్త**

ధర్మవరం ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపిఒగా గతంలో పనిచేసిన కేవై లక్ష్మి వెంటనే సస్పెండ్ చేయాలని సమగ్ర విచారణ నిర్వహించి ధర్మవరం ప్రాజెక్టు పరిధిలో జరిగిన అవినీతి పై విచారించి సంబంధిత అధికారిని పై చర్యలు తీసుకోవాలని ధర్మవరంలో విద్యార్థి సంఘం నాయకులు సాకే హరి రావిచెరువు సురేష్ డిమాండ్ చేశారు. ధర్మవరం ప్రాజెక్టు సి డి పి ఓ గా పనిచేసిన సమయంలో ఆమె అవినీతి అక్రమాలు హద్దు లేకుండా జరిగాయని, అంగన్వాడి ఆయాలు,కార్యకర్తల దగ్గర నుండి సూపర్వైజర్ల వరకు కమిషన్ల రూపంలో మేడం గారికి కప్పం కట్టారు. ఆ సి డి పి ఓ కు అనుకూలంగా ఉన్న ఓ ఇద్దరు యూనియన్ నాయకురాళ్లు కూడా అందిన కాడికి దండుకున్నారు. అదేవిధంగా ఓబులనాయునిపల్లి సెంటర్ 1 కు సంబంధించి సిడిపిఒ గారి అతి సమీప బంధువు కావడంతో ఆ సెంటర్కు ప్రభుత్వం నుండి వచ్చే అన్ని పౌష్టిక ఆహారాలన్నీ వేరే మార్గంలో అమ్ముకోవడం, విద్యార్థులు లేకపోయినా రికార్డుల్లో ఉన్నట్టు రాసి భారీగా నిధులు డ్రా చేసి మింగేసారు. అంతేకాకుండా అనవసరమైన బిల్లులు చూపి అంగన్వాడీ కార్యకర్తలు సిడిపిఒ మేడం గారు వాటాలు పంచుకున్నట్టు తెలిసిందని వీటన్నిటికైనా విచారణ తప్పకుండా నిర్వహించి సంబంధిత టిడిపి ఓ ఎర్రి లక్ష్మి ని వెంటనే సస్పెండ్ చేయాలని ధర్మవరం ఆర్డీవో గారికి వినతిపత్రం అందజేయడం జరిగిందన్నారు. అదేవిధంగా ధర్మవరం పట్టణంలోని రాజేంద్రనగర్,శారద నగర్ సెంటర్ లలో అనేక అవినీతికి పాల్పడి వాటాలు పంచుకున్నట్టు తమ దృష్టికి వచ్చిందన్నారు. గత చివరి అంగన్వాడి నియామకాల్లో అనేకమంది సామాన్య ప్రజల వద్ద నుండి లంచాలు తీసుకొని స్థానికంగా లేకపోయినా ఉద్యోగ నియామకాల్లో అంగన్వాడీ కార్యకర్తలు,ఆయాలుగా నియమించారని, అదేవిధంగా ప్రతి సెంటర్ కు వచ్చే ప్రభుత్వం నుండి వచ్చే మెయింటెనెన్స్ ఇలాంటి నిధులు అన్ని కూడా స్వాహా చేశారని, కొద్దిమంది సూపర్వైజర్లకు మెడికల్ లీవ్ లో ఉన్నప్పటికీ వారికి జీతాలు మంజూరు చేసి జీతాలు వచ్చిన తరువాత సగం సగం వాటాలు పంచుకున్నారని స్వయంగా ఈ విషయాన్ని అంగన్వాడీ కార్యకర్తలు సూపర్వైజర్లు తమ దృష్టికి తీసుకువచ్చారని విద్యార్థి సంఘం నాయకులు ఆరోపించారు. ఇలా అనేక అవినీతి ఆరోపణలు ఉన్న క్రమంలోనే ఆమెను ఈ ప్రాంతం నుండి మరో ప్రాంతానికి ఏసీడీపీఓ గా బదిలీ చేయడం జరిగిందన్నారు. ఇలాంటి ప్రభుత్వ సొమ్మును దుర్వినియోగం చేసి అక్రమాలకు పాల్పడే సిడిపిఒ పై శాఖపరమైన చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో భవిష్యత్తులో పెద్ద ఎత్తున కార్యక్రమాలు నిర్వహిస్తామని విద్యార్థి సంఘం నాయకులేచరించారు.

# పిఎల్‌డి బ్యాంక్ నామిని డైరెక్టర్‌గా హెచ్ తిమ్మరాజు నియామకం



పియల్‌డి బ్యాంక్ నామిని డైరెక్టర్‌గా హెచ్.తిమ్మరాజును నియమించిన ప్రమాణ పత్రాన్ని అందజేస్తున్న స్థానిక ఎమ్మెల్యే హెచ్ వి వెంకటేష్

**పావగడ, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త**

పావగడ పిఎల్‌డి బ్యాంక్ నామిని డైరెక్టర్‌గా సువర్ణ ప్రగతి రిపోర్టర్, న్యూ అంజన్ క్రికెట్ యువక సంఘం, తాలూకా ఫోటోగ్రాఫర్లు వీడియో గ్రాఫర్ల సంఘం అధ్యక్షుడైన హెచ్ తిమ్మరాజుని నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ ప్రమాణ పత్రాన్ని సోమవారం స్థానిక స్థానిక ఎమ్మెల్యే హెచ్‌వి వెంకటేష్ పావగడలోని తన కార్యాలయంలో తిమ్మరాజుకి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే హెచ్‌వి వెంకటేష్‌కు, మాజీ మంత్రి వెంకటరమణప్పకు తిమ్మరాజు కృతజ్ఞతలు తెలియజేసి సన్మానించారు. ఈ సందర్భంగా పావగడ మాజీ మున్సిపల్ ఛైర్మన్ మానం వెంకటస్వామి, పిఎల్‌డి బ్యాంక్ అధ్యక్షులు శేషగిరి, మాజీ కౌన్సిలర్ టెంకాయల రవి, గుట్టహళ్ళి అంజప్ప, బ్యాడనూర్ విఎస్ఎస్ఎన్ అధ్యక్షులు రామలింగప్ప తదితరులు ఉన్నారు.

# ఘనంగా శ్రీకృష్ణదేవరాయల జయంతి వేడుకలు



విగ్రహ ఏర్పాటుకు పూజలు నిర్వహిస్తున్న కాపు సంఘం నాయకులు

**ఓబుళదేవరచెరువు, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని పెట్రోల్ పంప్ వద్ద కాపు సేవా సంఘం ఆధ్వర్యంలో విజయనగర సామ్రాజ్య చక్రవర్తి శ్రీకృష్ణదేవరాయల 555వ జయంతి వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. శ్రీకృష్ణదేవరాయలు చిత్రపటం ఉంచి విగ్రహ ఏర్పాటుకు పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు కాపు సేవా సంఘం నాయకులు మాట్లాడుతూ... అనంతరం శ్రీకృష్ణదేవరాయలు పాలన స్వర్ణయుగం అన్నారు. ఆయన పాలనలో వజ్రాలు, రత్నాలు, బంగారం రాసులుగా పోసి అమ్మేవారు. చెరువులు, కుంటలు తవి వ్వంచి ప్రజలకు నీటి కొరతలేకుండా చేశాడన్నారు. అయన పరిపాలనలో ప్రజా సంక్షేమానికి, మతసామరస్యానికి మరియు కళలకు అధిక ప్రాధాన్యత ఇచ్చాడన్నారు. శ్రీకృజ్ఞదేవరాయల జయంతిని రాష్ట్ర పదుంగగా ప్రకటించాలని అసెంబ్లీలో ప్రభుతా వ్వన్ని కోరిన ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డికి కాపు సంఘం నాయకులు కృతజ్ఞ తలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ జయచంద్ర, జడ్పీటిసి మాజీ సభ్యులు పిట్టా ఓబుళరెడ్డి, రామలక్ష్మమ్మ, సింగిల్ విండో ఛైర్మెన్ తుమ్మల మహబూబ్ బాష, సాగు నీటి సంఘం అధ్యక్షుడు బొడ్డు జయన్న, మార్కెట్ డైరక్టర్ నిజాం, టిడిపి నాయకులు రాజారెడ్డి, బాబురెడ్డి, కరుణాకర్‌రెడ్డి, తెలుగు యువత వీరారెడ్డి, కాపు సేవా సంఘం నాయకులు చౌట కిష్టప్ప, యనమందల చంద్రశేఖర్, కుమార్ రాయల్, సాదీ నాగరాజు, భైరిశెట్టి, ఉత్తప్ప, రామశెట్టి, హరి, నాగరాజు, సుమంత్ పాల్గొన్నారు.

# రివర్స్ పీఆర్‌సీ ఇవ్వండి

- వైఎస్ఆర్ టీఏ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గంగాధర్ రెడ్డి

**నంబులపూలకుంట, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త**



గంగాధర్ రెడ్డి

రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయులకు ప్రతి 5సంవత్సరాలకు ఒకసారి ఇవ్వాల్సిన పీఆర్సీ ని,అధికారంలోకి వచ్చి 18నెలలు గడుస్తున్నా, పీఆర్‌సీ గడువు ముగిసి 3 సంవత్సరాలు అవుతున్నా, పట్టించుకోకుండా, గత ప్రభుత్వం రివర్స్ పీఆర్‌సీ ఇచ్చిందంటూ, విమర్శలు చేస్తూ, ఉద్యోగ, ఉపాధ్యాయులను మభ్య పెడుతూ, గతంలో జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన 23 శాతం ఫిట్మెంట్‌ను రివర్స్ పీఆర్‌సీగా అభివర్ణిస్తున్న నేటి ప్రభుత్వం, ఎందుకు పీఆర్‌సీ కమిటీ ఏర్పాటు చేయలేదు..? ఎందుకు ఐఆర్ ప్రకటించలేదో తెల్పాలని అని వైఎస్ఆర్‌టీఏ రాష్ట్ర ఉపాధ్యక్షుడు చిర్రపు గంగాధర్ రెడ్డి డిమాండ్ చేశారు. రాబోయే కాలంలో నైనా గత ప్రభుత్వం ఇచ్చిన రివర్స్ పీఆర్‌సీకి తక్కువ కాకుండా ఫిట్మెంట్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్‌టీఏ నాయకులు అంజి నాయక్, శివయ్య, వెంకట రామిరెడ్డి, కుంచపు శ్రీనివాసులు, శంకర్ రెడ్డి, ఆనంద్ నాయక్, పూర్ణానంద రెడ్డి, సుధాకర్ రెడ్డి, జయా నాయక్, మహేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసిన భూక్య కాలేనాయక్

**అమడగూరు, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త**



ముఖ్యమంత్రి చంద్రబాబుతో భూక్య కాలేనాయక్

అమరావతిలోని ముఖ్యమంత్రి క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడును ఆమడ గూరు మండలం మలకవారిపల్లి తాండకు చెందిన ఏపీ అర్బన్ ఫైనాన్స్ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ భూక్య కాలేనాయక్ మర్యాద పూర్వకంగా కలిశారు. క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో శ్రీసంత్ సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ ఉత్సవాల్లో ఏపీ అర్బన్ ఫైనాన్స్ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ భూక్య కాలేనాయక్ పాల్గొన్నారు. ఇందులో భాగంగా ఆయన ముఖ్యమంత్రిని ప్రత్యేకంగా కలిశారు.

# విద్యుత్‌షాక్‌తో ఆవు మృతి

**అమడగూరు, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త**



విద్యుత్‌షాక్‌తో మృతి చెందిన ఆవు

అమడగూరు మండల పరిధిలోని చీకిరేవులపల్లి పంచాయతీ గంగిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన రైతు టి.శేఖర్‌రెడ్డికి చెందిన ఆవు సోమవారం విద్యుత్‌షాక్‌తో మృతి చెందింది. వివరాలు ఇలా వున్నాయి. మేతకోసం ఆవును పొలంలోకి తీసుకెళ్లగా మేతమేస్తున్న సమయంలో పొలంలోని బోరు బావి వద్ద వున్న విద్యుత్‌వైరు తగిలి విద్యుత్‌షాక్‌కు గురై ఆవు మృతి చెందింది. ఆవు విలువ దాదాపు 65 వేల రూపాయలు వుంటుందని శేఖర్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేశాడు. అధికారులు స్పందించి తమకు న్యాయం చేయాలని బాధితుడు కోరుతున్నాడు.

# అనారోగ్యంతో టిడిపి సీనియర్ నాయకుడు మృతి

**తనకల్లు, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త**



చారుపల్లి కృష్ణారెడ్డి (ఫైల్‌ఫోటో)

తనకల్లు మండల పరిధిలోని గందోడివారిపల్లికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు చారుపల్లి కృష్ణారెడ్డి (65) అనారోగ్యంతో మృతి చెందారు. పార్టీలో మంచి పేరున్న వ్యక్తి కృష్ణారెడ్డి అని నాయకులు, తదితరులు తెలియచేశారు. అంతేకాకుండా కృష్ణారెడ్డి ప్రజలకు అందుబాటులో వుంటూ వారి సమస్యలను జిల్లా నాయకుల దృష్టికి తీసుకెళుతూ వారికి న్యాయం జరిగేలా చూసేవాడని పలువురు పేర్కొన్నారు. కృష్ణారెడ్డి మృతి తెలుగుదేశం పార్టీకి తీరని లోటని పార్టీ నాయకులు, గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు.

# అండర్-12 జిల్లా జట్టుకు తాడిపత్రి క్రీడాకారులు ఎంపిక

**తాడిపత్రిటౌన్, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త**



జిల్లా జట్టుకు ఎంపికైన వారు

తాడిపత్రి చెందిన క్రీడాకారులు అండర్-12 జిల్లా జట్టుకు ఎంపికయ్యారు. అనంతపురంలో జరిగిన అండర్-12 ప్రాబబుల్స్‌లో హన్సిక్‌రెడ్డి, కార్తీక్ అశ్వర్ధ్, షేక్ అఫీజ్ మంచి ప్రతిభ కనబరిచి జిల్లా జట్టుకు ఎంపిక కావడం జరిగింది, హన్సిక్‌రెడ్డి జిల్లా జట్టుకు కెప్టెన్‌గా నిర్వహించడం జరిగింది, 16 తేదీ నుంచి 20వతేదీ వరకు జరిగే అండర్-12 సౌత్ జోన్ కడపలో జరిగే టోర్నమెంట్‌లో పాల్గొనబోతున్నారు, జిల్లా జట్టుకి ఎంపికైనందుకు ఏటిఎల్ లలిత, తాడిపత్రి సెక్రటరీ సాదిక్‌వలి, తాడిపత్రి ఆర్డీటి క్రికెట్ కోచ్ భార్గవ్ హర్షం వ్యక్తం చేశారు.

# కాంట్రాక్టు ఉపాధ్యాయులుగా క్రమబద్దీకరించండి

**రామగిరి, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త**




ఎమ్మెల్యే పరిటాల సునీతకు వినతిపత్రం అందజేస్తున్న అతిథి ఉపాధ్యాయులు

మండలంలో నసన కోట, పేరూరులో గల మహాత్మాజ్యోతిబా పూలే బాలుర, బాలికల గురుకుల పాఠశాలలో గెస్ట్ టీచర్లుగా పని చేస్తున్న వారిని కాంట్రాక్టు ఉపాధ్యాయులుగా క్రమబద్దీకరించేలా చూడాలని కోరుతూ రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతకు సోమవారం వినతిపత్రం అందజేశారు. వెంకటాపురంలో ఎమ్మెల్యేను కలిసి గెస్ట్ టీచర్ల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రవీచంద్రయాదవ్ ఆధ్వర్యంలో అతిథి ఉపాధ్యాయులు ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేశారు. మీకు ఉద్యోగ భద్రతలో భాగంగా కాంట్రాక్టు ఉద్యోగులుగా గురించేందుకు తమ వంతు కృషి చేస్తానని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, మంత్రి సవితమ్మ దృష్టికి తీసుకెళ్తామని ఆమె తెలిపారు. అనంతరం ఉపాధ్యాయ సంఘం నాయకులు మాట్లాడుతూ.. అతిథి ఉపాధ్యాయులను కాంట్రాక్టు ఉపాధ్యాయులుగా క్రమబద్దీకరించేందుకు అప్పట్లో సీఎం చంద్రబాబు జీఓ నెంబరు 23, 28 తెచ్చారన్నారు. దీని ప్రకారం రాష్ట్ర వ్యాప్తంగా 800 మందిని కాంట్రాక్టు ఉపాధ్యాయులుగా వెళ్లేందుకు అవకాశం ఉంటుందన్నారు. 23 జీవో ప్రకారం 715, 28 జీఓ ప్రకారం 85 పోస్టులు తీసుకునే అవకాశం ఉందన్నారు. ఈ ప్రభుత్వంలో తమకు న్యాయం జరుగుతుందని ఆశిస్తుమన్నారు. ఈ కార్యక్రమంలో అతిథి ఉపాధ్యాయులు రవి, వెంకటేష్, నాగరాజు, అనితకుమారి, హేమలత, నాగజ్యోతి, తేజశ్విని తదితరులు పాల్గొన్నారు.

# విజేతలకు బహుమతి ప్రధానం

## - విజేతలకు 25వేలు నగదు పంపిణీ

**అగళి, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త**



విజేతకు నగదు పంపిణీ చేసిన దృశ్యం

మహాశివరాత్రి సందర్భంగా ఇరిగేపల్లి గొల్ల హట్టి, మధూడి గొల్ల హట్టి గ్రామాల జట్ల మధ్య ఐజిహెచ్ ప్రీమియర్‌లీగ్ క్రికెట్ టోర్నమెంట్‌లో తుదిపోరులు ఈ రెండు జట్లు పోటీ పడ్డాయి. గ్యాంగ్ స్టర్ ఐజిహెచ్ మొదటి స్థానంలో నిలవగా రన్నర్ జట్టుగా సైలెంట్ వారియర్స్ నిలిచింది. విజయం సాధించిన జట్లకు మెమెంటోలు అందజేయడంతోపాటు నగదు పురస్కారాన్ని బహుకరించారు. టిడిపి అగళి మండల ప్రధాన కార్యదర్శి విశ్వనాథ్ యాదవ్, ప్రకాష్ యాదవ్‌లు విజయం సాధించిన గ్యాంగ్‌స్టర్ ఐజిహెచ్ జట్టుకు రూ.25వేల నగదును ప్రధానం చేశారు. ఈ సందర్భంగా విశ్వనాథ్ యాదవ్ మాట్లాడుతూ.. గెలుపు ఓటములను సమానంగా స్వీకరించి క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించాలన్నారు.

# ఘనంగా శ్రీ కృష్ణదేవరాయల జయంతి వేడుకలు ...

**మడకశిర టౌన్ ఫిబ్రవరి 16 ప్రభాతవార్త.**



శ్రీకృష్ణదేవరాయ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న దృశ్యం

ఆదర్శ పాలకుడిగా శ్రీకృష్ణదేవరాయలు చరిత్రలో నిలిచారని బలిజ సంఘం పెద్దలు, యువత, నాయకులు కొనియాడారు. సోమవారం శ్రీకృష్ణదేవరాయలు జయంతిని పురస్కరించుకుని మడకశిర పట్టణంలోని శ్రీకృష్ణదేవరాయల కళ్యాణ మండపంలో శ్రీకృష్ణదేవరాయల చిత్రపటానికి పాలాభిషేకం పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. బలిజ సంఘం నాయకులు, యువత, మహిళ లు మాట్లాడుతూ :శ్రీకృష్ణదేవరాయల జయంతి, వర్ధంతిని ప్రభుత్వమే అధికారకంగా నిర్వహించాలని కోరారు. రాయల పాలన గురించి వివరించారు. దేశభాషలందు తెలుగు లెస్స అని మన మాతృభాష గొప్పదనాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన ఆంధ్రభోజుడు శ్రీకృష్ణదేవరాయలు అని కీర్తించారు. దేశంలోనే రత్నాలు రాసులుగా పోసి అమ్మినటువంటి ఘన చరిత్ర కేవలం శ్రీకృష్ణదేవరాయల వారికే దక్కింది. అంతే కాకుండా చెరువులు, కుంటలను తవ్వించడం, గొలుసుకట్టు కాల్వల నిర్మాణం ద్వారా వ్యవసాయాన్ని ప్రోత్సహించి దక్షిణ భారత దేశంలో కరువు లేకుండా చేసిన గొప్ప రాజు కృష్ణదేవరాయలు అని కొనియాడారు. ఆయన కాలం నాటి దేవాలయాలు, పురాతన కట్టడాలు నేటికీ చెక్కుచెదరకుండా ఉన్న దేవాలయాలు. కనుకనే నేటికీ గొప్ప పరిపాలనాదక్షుడిగా ప్రపంచ చరిత్రలో చిరస్థాయిగా నిలిచారని అన్నారు .త్వరలోనే పట్టణంలో శ్రీకృష్ణదేవరాయల విగ్రహావిష్కరణ జరుగుతుందని కూడా వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బలిజ సంఘం నాయకులు..యువత. మహిళలు.తదితరులు పాల్గొన్నారు.

# నులిపురుగుల నివారణ కార్యక్రమం పోస్టర్ల ఆవిష్కరణ



నులిపురుగుల నివారణ కార్యక్రమ పోస్టర్లను ఆవిష్కరిస్తున్న దృశ్యం


**శ్రీ సత్య సాయి జిల్లా వైద్యము ఫిబ్రవరి 16 ప్రభాతవార్త:**

జిల్లాలో జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమం అమలుకు సంబంధించి అవగాహన పోస్టర్లను జిల్లా కలెక్టర్ ఏ. శ్యాంప్రసాద్ ఆవిష్కరించారు. కలెక్టరేట్‌లో నిర్వహించిన సమావేశంలో ఆయన ఈ కార్యక్రమంపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ నెల 17వ తేదీన జిల్లావ్యాప్తంగా 1 నుంచి 19 సంవత్సరాల మధ్య వయస్సు గల పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలను ఉచితంగా పంపిణీ చేయనున్నారు. భోజనం చేసిన అరగంట తరువాత మాత్రలు తీసుకోవాలని సూచించారు. ఏదైనా కారణంతో 17వ తేదీన మాత్రలు తీసుకోలేని వారికి ఈ నెల 24వ తేదీన మళ్లీ పంపిణీ చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. కార్యక్రమం విజయవంతం కావడానికి సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. సమావేశంలో స్టేట్ నోడల్ అధికారులు విజయ్, జనార్దన్, ఆర్‌బీఎస్‌కే ప్రోగ్రామ్ ఆఫీసర్ సునీల్ తదితరులు పాల్గొన్నారు.

# యోగాసనాలతో సంపూర్ణ ఆరోగ్యం

**ధర్మవరంటౌన్ , ఫిబ్రవరి16 ప్రభాతవార్త**

యోగాసనాలతో సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని యోగా అసోషియేషన్ జిల్లా అధ్యక్షుడు గాజుల సోమేశ్వరరెడ్డి అన్నారు. పట్టణంలోని బీఎస్ఆర్ బాలికల ఉన్నతపాఠశాలలో యోగాసన కార్యక్రమాల్లో భాగంగా సోమవారం సూర్యనమస్కారాలు విద్యార్థినిలతోచేయించారు. అనంతరం యోగా చేయడం వల్ల ఏకాగ్రత, మానసిక ప్రశాంతతోపాటు ఆరోగ్యంగా ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో సుబ్బరాయుడు, తిరుమలేశు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



యోగాసనాలపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న యోగా అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు గాజుల సోమేశ్వరరెడ్డి

# నేడు హెంజేరు సిద్దేశ్వరస్వామి అగ్నిగుండం ఏర్పాట్లు చేసిన ఆలయ కమిటీ ,అధికారులు

**అమరాపురం ఫిబ్రవరి 16 ప్రభాతవార్త**



మండలంలో పవిత్ర పుణ్యక్షేత్రమైన హేమావతిహెంజేరు సిద్దేశ్వర స్వామిబ్రహ్మోత్సవాలలోభాగంగా మంగళవారం అగ్నిగుండం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు దేవదాయ శాఖ ఈవో నరసింహారాజు, ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ కరేగౌడ్ లుతెలిపారు. ఈ సందర్భంగా ఆంధ్ర మరియు కర్ణాటక తెలంగాణ తదితర ప్రాంతాల నుంచి విచ్చేసే భక్తులకు అన్ని వసతులను ఆలయ కమిటీ మరియు దేవదాయ శాఖ అధికారులు కల్పించడంతోపాటు ప్రత్యేక బారికేడర్లను ఏర్పాటు చేసి దర్శనానికి ఏర్పాట్లు చేశారు. అదే విధంగా గ్రామపంచాయతీ పరిధిలోని వసతులను స్థానిక సర్పంచ్ తిప్పేస్వామి, గ్రామ కార్యదర్శి ఈరన్న టు ఏర్పాట్లు చేశారు. హలుకూరు గ్రామవాసి బెంగళూరులో స్థిరపడిన శ్రీధర్ కుటుంబ సభ్యులచే విచ్చేసి భక్తులకు త్రాగునీరు పానకం మజ్జిగలను పంపిణీకి ఏర్పాట్లు చేశారు. శ్రీ సిద్దేశ్వర స్వామి అన్నదాసోహ కేంద్రం నందు భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టడానికి కమిటీ ఉపాధ్యక్షులు అశ్వత్ నారాయణ కమిటీ సభ్యులు ఏర్పాట్లు చేశారు. విచ్చేసి భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలిగించకుండా శాంతి భద్రతల విషయంగా మడకశిర సీఐ రాజకుమార్ ఆధ్వర్యంలో స్థానిక ఎస్సై వలిభాష, ఏఎస్ఐ రామాంజనేయులు తమ సిబ్బందితో గట్టినిఘా ఏర్పాట్లు చేశారు. ముఖ్యంగా భారీ స్థాయిలో అగ్నిగుండం కార్యక్రమానికి భక్తులు విచ్చేసే అవకాశం ఉన్నందున అన్ని శాఖల అధికారుల మరియు స్థానిక ప్రజా ప్రతినిధుల మరియు నాయకుల సహకారంతో ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహించడానికి చర్యలు తీసుకుంటున్నారు. అదేవిధంగా వివిధ ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేసినట్లు ఆర్టీసీ అధికారులు తెలిపారు

# భక్తి శ్రద్ధలతో గుండుమల తిప్పేస్వామి ఇరుముడి

**మడకశిర ఫిబ్రవరి 16 ప్రభాతవార్త:**



ఇరుముడితో ఆలయ ప్రదక్షిణ చేస్తున్న గుండు మల తిప్పేస్వామి

పట్టణ పరిధిలోని శ్రీ చంద్ర మౌళేశ్వర స్వామి దేవాలయంలో సోమవారం తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ఎంతో భక్తి శ్రద్ధలతో ఇరుముడిని కట్టుకొన్నారు. ఆ కైలాసవాసుడు, ముక్కంటేశ్వరుడు, నీలకంఠుడైన పరమశివుడుకి ఎంతో ఇష్టమైన మహాశివరాత్రి పర్వదినం రోజున 41 రోజులు శివమాల దీక్ష అనంతరం సోమవారం అత్యంత భక్తి శ్రద్ధలతో ఇరుముడి కట్టుకొని శ్రీశైలం కు బయలుదేరివెళ్లారు. ఈ కార్యక్రమంలో తెలుగు దేశం నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# పెనుకొండను రెండవ రాజధానిగా చేసిన ఘనత శ్రీకృష్ణదేవరాయలది

## పెనుకొండ అర్బన్ టిడిపి కన్వీనర్ శ్రీరాములు

**పెనుకొండ ఫిబ్రవరి 16 ప్రభాతవార్త:**



రాయల విగ్రహానికి పూలమాలలువేసి నివాళులు అర్పిస్తున్న దృశ్యం

పెనుకొండను విజయనగర సామ్రాజ్యా నికి రెండవ రాజధానిగా చేసిన ఘనత శ్రీకృష్ణదేవరాయలకు దక్కుతుందని పెనుకొండ అర్బన్ టీడీపీ కన్వీనర్ శ్రీరాములు, బలిజ సంఘం నాయకులు ప్రగతి శ్రీనివాసులు, 3వార్డ్ కౌన్సిలర్ ఎస్ ఎస్ గిరి లు తెలిపారు. సోమవారం పెనుకొండ పట్టణంలో పెనుకొండ బలిజ సంఘం ఆధ్వర్యంలో శ్రీ కృష్ణదేవరాయ లు జయంతిని ఘనంగా నిర్వహించారు. పట్టణంలో మార్కెట్ సమీపంలో గల శ్రీకృష్ణదేవరాయల విగ్రహానికి, వై జంక్షన్ వద్ద ఉన్న శ్రీ కృష్ణదేవరాయల విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పిం చారు. అనంతరం జయహో శ్రీ కృష్ణదేవ రాయ అంటూ నినాదాలు చేస్తూ ఆయన చేసిన చారిత్రాత్మక పనులను కొనియాడా రు. అర్బన్ కన్వీనర్ శ్రీరాములు మాట్లాడుతూ పెనుకొండను విజయనగర సామ్రాజ్యానికి రెండవ రాజధానిగా చేసిన ఘనత శ్రీ కృష్ణదేవరాయలదేనని, ఆయన కాలంలో పెనుకొండలో త్రవ్వించిన చెరువులు, బావులు ద్వారా రైతులకు ఈరోజుకి సాగునీరు, ప్రజలకు త్రాగునీరు అందుతున్నాయన్నారు. ప్రగతి శ్రీనివాసులు మాట్లాడుతూ రాయల పాలనలో కవులు కళాకారులను పోషించారని, గొప్ప కవిగా, మంచి రాజ్యపాలన దక్షుడిగా పేరుగాంచారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పెనుకొండ బలిజ సంఘం అధ్యక్షులు గుట్టూరు సూర్యనారాయణ, ప్రగతి శ్రీనివాసులు, పెనుకొండ తెదేపా అర్బన్ కన్వీనర్ శ్రీరాములు, మహిళా అధ్యక్షురాలు రమణమ్మ, కౌన్సిలర్లు గిరి, హనుమంతు, బలిజ సంఘం కార్యనిర్వాహక సభ్యులు పులుగూర శ్రీనివాసులు, గోపికృష్ణ, రవి, బాలాజీ, మురళీ తదితరులు పాల్గొన్నారు.

# రాయలసీమను రతనాల సీమగా మార్చిన ఘనత శ్రీకృష్ణదేవరాయలదే

**రొళ్ల ఫిబ్రవరి16 ప్రభాతవార్త:**



శ్రీకృష్ణదేవరాయల జయంతి వేడుకలు నిర్వహించిన దృశ్యం

మండలంలో శ్రీకృష్ణదేవరాయల 555వ జయంతి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని గ్రంథాలయ ఆవరణలో గల శ్రీకృష్ణదేవరాయల విగ్రహానికి స్థానిక బలిజ కులస్తులు అందరూ కలిసి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కేక్ కట్చేసి అందరికీ పంచిపెట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. దక్షిణ భారతదేశ చరిత్రలో మధ్యయుగ రాజుల్లో శ్రీకృష్ణదేవరాయలు మహా కీర్తిశాలి అన్నారు. ఆయన పరిపాలనలో పేద బడుగు బలహీన వర్గాల వారికి పూర్తిస్థాయిలో న్యాయం చేస్తూ మంచి పరిపాలకుడిగా పేరు తెచ్చుకున్నారన్నారు. రాయలసీమను రతనాల సీమగా మార్చారన్నారు. మనమందరం శ్రీకృష్ణదేవరాయల అడుగుజాడల్లో నడవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్.ఎం.పి డాక్టర్ వెంకటరమణ, మురళి, శివరాజ్, పవన్ కుమార్, రామకృష్ణారెడ్డి, కిట్టప్ప, సిద్దేశ్, రామన్న, పరమేష్, శివన్న, తదితరులు పాల్గొన్నారు.

# పేకాట స్థావారాల పైన వరుస దాడులు

**గుమ్మఘట్ట ఫిబ్రవరి 16 ప్రభాతవార్త**

గుమ్మఘట్ట మండల సబ్ఇన్స్పెక్టర్ చిన్నరాయుడు మరియు సిబ్బందితో సోమవారం బిటిపి గ్రామంలో పేకాట ఆడుతున్న 5 మందిని అరెస్ట్ చేసి 2250 రూపాయలును నగదును స్వాధీనం చేసుకొన్నారు, అదేవిధంగా సోమవారం మధ్యాహ్నం కోనాపురం గ్రామంలో పేకాట ఆడుతున్న 5 మందిని అరెస్ట్ చేసి 2350 రూపాయలు నగదును స్వాధీనం చేసుకొని పెట్టీ కేసు నమోదు చేశామని ఎస్సై చిన్న రాయుడు తెలిపారు.

# సాగు,త్రాగునీటికి పెద్దపీట వేసిన మహనీయుడు శ్రీకృష్ణదేవరాయలు

## కవులకు నిలయంగా రాయల కొలువు

## మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి

**బుక్కపట్నం, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త**



రాయల విగ్రహం వద్ద మాట్లాడుతున్న మాజీ మంత్రి పల్లె రఘునాథ రెడ్డి

ప్రజలకు సాగు, త్రాగునీటి సౌకర్యం కల్పించేందుకు పెద్దపీట వేసిన మహనీయుడు శ్రీకృష్ణదేవరాయలు అని మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు. మండల కేంద్రమైన బుక్కపట్నం లో సోమవారం శ్రీకృష్ణదేవరాయలు జయంతి వేడుకల ను ఘనంగా నిర్వహించారు. స్థానిక తేరు కూడలిలో ఉన్న శ్రీకృష్ణదేవరాయల విగ్రహం వద్ద రాయల్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డితో పాటు ధర్మవరం జనసేన నాయకులు చిలకం మధుసూదన్ రెడ్డి హాజరయ్యారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగుదనం ఉట్టిపడేలా తన కొలువులో అష్ట దిగ్గజాలను ఆదరించి తెలుగుసాహిత్యంపై అమితమైన ప్రేమతో ఆముక్త మాలదను రచించిన మహనీయుడు అన్నారు. అలాంటి మహనీయుడి జయంతిని అధికారికంగా నిర్వహించాలని అసెంబ్లీలో తొలిసారి గలం వినిపించిన వ్యక్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి అన్నారు. రాబోవు కాలంలో శ్రీకృష్ణదేవరాయ ల జయంతిని ప్రభుత్వం సెలవు దినంగా ప్రకటించేలా తనవంతు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో ప్రెసిడెంట్ సింగంశెట్టి చెన్నకృష్ణ, సాగునీటి సంఘం ఉపాధ్యక్షులు దేవిశెట్టి సంజీవ రాయుడు, వైయస్సార్సీపీ జిల్లా మేధావుల సంఘం అధ్యక్షుడు రాచం రెడ్డి భాస్కర్ రెడ్డి, రిటైర్డ్ సీనియర్ క్లర్క్ రామాంజనేయులు, ఈశ్వర్, చిన్న మూర్తి, కాడిశెట్టి శ్రీనివాసులు, సంకు నాగభూషణ, శివయ్య, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు. ఈకార్యక్రమం విజయవంతంచేయడానికి శ్రీకృష్ణదేవరాయల కమిటీ అధ్యక్షులు సత్తి వైస్ ప్రెసిడెంట్ నారాయణస్వామి, ట్రెజరర్ శ్రీనివాసులను బుక్కపట్నం రాయల్స్ అభినందించారు. అనంతరం సాయంత్రం నాలుగుగంటలనుండి రాత్రి 9 గంటల వరకు శ్రీకృష్ణదేవరాయల చిత్రపటాన్ని పురవీధులలో ఘనంగా ఊరేగింపు నిర్వహించారు.

# సుపరిపాలనదక్షుడు శ్రీకృష్ణదేవరాయలు

## రాయల కాలం ఒక స్వర్ణ యుగం

## బలిజ సంఘం మండల అధ్యక్షులు అశ్వర్థనారాయణ

**సోమందేపల్లి ఫిబ్రవరి 16 ప్రభాతవార్త**



శ్రీకృష్ణదేవరాయల విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న బలిజ కులస్తులు

భారతదేశాన్ని సువరిపాలనగా పరిపాలన అందించి రాజులలో అగ్రగణ్యుడుగా, తెలుగు జాతి ఖ్యాతిని దశ దిశల వ్యాప్తి చేసిన గొప్ప సువరిపాలనదక్షుడు శ్రీకృష్ణదేవరాయలు అని బలిజ సంఘం మండల అధ్యక్షులు అశ్వర్థ నారాయణ, బలిజ కులస్తులు ముక్తకంఠంతో పేర్కొన్నారు. సోమవారం మండల కేంద్రమైన సోమందేపల్లి లోని ఎన్టీఆర్ సర్కిల్లో శ్రీకృష్ణదేవరాయల విగ్రహం ఎదుట ఆయన జన్మదినాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బలిజలు మాట్లాడుతూ తెలుగుజాతి గర్వించదగ్గ మహాచక్రవర్తి సాహితీ సార్వభౌముడుశ్రీకృష్ణదేవరాయల జయంతి సందర్భంగా ఆ మహనీయునికి శ్రీ సజ్జగంట రంగనాథ స్వామి బలిజ సేవా సంఘం తరపున ఆయనకు ఘన నివాళులర్పించడం జరిగింది. రాయలవారి పాలన అంటేనే ఒక స్వర్ణ యుగం. దేశభాషలందు తెలుగు లెస్స అని చాటి చెప్పడమే కాకుండా, తన సామ్రాజ్య పరిధిలో ప్రతి గ్రామంలోనూ చెరువులు తవ్వించి వ్యవసాయాన్ని ప్రోత్సహించి ప్రజల కష్ట సుఖాలను స్వయంగా తెలుసుకొని అభివృద్ధి పరిచే దిశలో పరిపాలించిన గొప్ప పరిపాలన సాగించారన్నారు. ప్రస్తుతం అధికారంలో ఉ న్నకూటమి ప్రభుత్వానికి ఒకటే కోరుకుంటున్నాము మన చరిత్రను మనం గౌరవించుకోకపోతే మనకు భవిష్యత్తు ఉండ దన్నారు.. రాయల వారి పుట్టినరోజును రాష్ట్ర పండుగగా ప్రకటించాలి. ఆరోజు తెలుగు భాషకు సాహిత్యానికి పెద్దపీట వేసేలా కార్యక్రమాలు చేపట్టా లన్నారు. రాయలవారి పరిపాలన దక్షతను పాఠ్యాంశాలలో చేర్చాలి. కార్యక్రమంలో మండల బలిజ సంఘం అధ్యక్షులు అశ్వర్థ నారాయణ, ఉపాధ్యక్షులు గుడిపల్లి రవణప్ప, ప్రజాశక్తి విలేఖరి నవీన్ కుమార్ ,మనం పత్రిక విలేఖరి కావేటి ఆదినారాయణ, ప్రజాశక్తి విలేఖరి శ్రీనివాసులు, మహా న్యూస్ మీడియా విలేకరి చరన్, గౌరవ అధ్యక్షులు పులివెందుల నారాయణస్వామి, గంగాధర్ జవాజి తిప్పన్న, గుడిపల్లి రమణప్ప, అగసాని చలపతి, లక్ష్మీ క్లినిక్ డాక్టర్ సూర్యనారాయణ, కులస్తులు జవాజి రమేష్, పీజీ మణి, గుడిపల్లి రంగప్ప, కిరణ్ టైలర్, జనసేన అధ్యక్షులు గంగాధర్, సుమిత్ర రాయల్, ముద్దప్ప, గుడిపల్లి చింతలప్ప, నాగభూషణ, కొత్తపల్ల అంజి, మల్లికార్జున, ఈ రాస్ పల్లి వెంకటేష్, , సేన న్యూస్ శ్రీనివాసులు, గార్మెంట్స్ మనీ, డాక్టర్ కృష్ణమోహన్, మల్లికార్జున, చలపతి, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# వైభవంగా రామలింగేశ్వరుని రథోత్సవం



రథాన్ని లాగుతున్న భక్తులు

**వజ్రకరూర్ ఫిబ్రవరి 16 ప్రభాతవార్త**



విశేషాలంకారంలో శ్రీ రామలింగేశ్వరుడు

మండలంలోని జరుట్ల రాంపురం గ్రామంలో సోమవారం అత్యంత వైభవంగా భక్తిశ్రద్ధలతో శ్రీ రామ లింగేశ్వరుని రథోత్సవం నిర్వహించారు. ఉద యాన్నే స్వామివారి మూల విరాట్‌కు ఆలయ అర్చకులు మహాన్యాస పూర్వక రుద్రా భిషేకం, దుర్గాదేవి అమ్మ వారికి కుంకుమార్చన, ఆకు పూజ అష్టోత్తర శతనామావళి పూజలు నిర్వహించారు. అనంతరం సాయంత్రం స్వామివారి ఉత్సవమూర్తులను వివిధ పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించి మంగళ వాయిద్యాల నడుమ రథంలో ఉంచి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులు హర హర మహాదేవ శంభో శంకర, ఓం నమశ్శివాయ అంటూ రథాన్ని ఎదురు బసవన్న గుడి వరకు రథాన్ని లాగి తిరిగి యధా స్థానానికి చేర్చారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్ఐ నాగ స్వామి ఆధ్వర్యంలో గట్టి బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్య నిర్వాహణ అధికారి అంగదాల క్రిష్ణయ్య, ఆలయ అర్చకులు నాగరాజుస్వామి, రాజేంద్రప్రసాద్ స్వామి, మంజునాథ స్వామి, బసవరాజు రాఘవేంద్ర, రాజేష్, సర్పంచ్ తిరుపాల్, జూనియర్ అసిస్టెంట్ లాలేష్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకృష్ణదేవరాయల పాలనే నేటికి ఆదర్శం..

## శ్రీకృష్ణదేవరాయల జయంతి వేడుకల్లో పాల్గొన్న మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి జనసేన నాయకులు చిలకం మధుసూదన్ రెడ్డి

**కొత్త చెరువు ఫిబ్రవరి 16 ప్రభాతవార్త**



శ్రీకృష్ణదేవరాయలు జయంతి సందర్భంగా కేక్ కట్ చేస్తున్న మాజీ మంత్రి పల్లె, చిలకం, తెదేపా , రాయలు సంఘం నాయకులు

విజయనగర సామ్రాజ్య అధిపతి శ్రీకృష్ణదేవరాయల పాలనే నేటికీ ఆదర్శమని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి లు పేర్కొన్నారు. శ్రీకృష్ణదేవరాయల జయంతి వేడుకల సందర్భంగా కొత్తచెరువు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన జయంతి వేడుకలకు ముఖ్య అతిథిగా విచ్చేసిన మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ,జన సేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డికి కాపు సామాజిక వర్గానికి చెందిన కుటుంబ సభ్యులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ, శ్రీకృష్ణదేవరాయలు మృతి చెంది 600 సంవత్సరాలు కావస్తున్నప్పటికీ దక్షిణ భారత దేశంలో ఆయన ప్రజలకు చేసిన సేవలు పరిపాలన నేటికీ ఆదర్శంగా నిలుస్తున్నాయని మాజీ మంత్రి కొనియాడారు. విజయనగర రాజ్య అధిపతిగా శ్రీకృష్ణదేవరాయలు కాలంలో ఆనాడు ప్రతి గ్రామంలో ఒక చెరువు ,కుంట ,ఒక దేవాలయాన్నీ నిర్మించారని గుర్తు చేశారు. శ్రీకృష్ణదేవరాయల పాలన ఏనాటిదో మనందరికీ నేటికి ఆదర్శంగా నిలుస్తున్నాయని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు. అదే బాటలో కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ప్రజాభివృద్ధికి పెద్దపీట వేశారని పేర్కొన్నారు. ఆనాటి రాయల కాలంలో పుట్టపర్తి నియోజకవర్గం లోని 193 చెరువులు నిర్మించినప్పటికీ ఆ చెరువులు ఇప్పటికీ సజీవ సాక్షాలుగా నిలుస్తున్నాయన్నారు. జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ శ్రీకృష్ణదేవరాయలు నేటి పాలకులకు ఆదర్శనీయుడని కొనియాడారు. శ్రీకృష్ణదేవరాయలు స్ఫూర్తితో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నాయకత్వంలో కూటమి ప్రభుత్వం ప్రజల సంక్షేమమే ధ్యేయంగా కృషి చేస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్తచెరువు మండల పట్టణ అధ్యక్షులు ఒలిపి శ్రీనివాసులు టిడిపి సీనియర్ నాయకులు సాలక్క గారి శ్రీనివాసులు రాయల్ యూత్ అధ్యక్షులు గూడ సోమశేఖర్ సమ్మిటి చంద్ర శేఖర్ , కేశపురం సింగిల్ విండో ప్రెసిడెంట్ బాలయ్య , రఘుపతి, సత్యనారాయణ జిల్లా టిడిపి కార్యదర్శి సామకోటి ఆదినారాయణ, సహకార సొసైటీ అధ్యక్షులు చెన్నకేశవులు కాపు సామాజిక వర్గ నాయకులు జంగం వెంకట్ రాముడు ఎంకే లక్ష్మీనారాయణ జయ రామ్ ,మారుతి , శ్రీనివాసులు, దాసరి శ్రీనివాసులు , చంద్ర , బలిజ, సామాజిక వర్గ కుటుంబ సభ్యులు టిడిపి నాయకులు కార్యకర్తలు కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# భవిష్యవాణి వినిపించిన వీరనారాయణ స్వామి వైభవంగా వీరనారాయణస్వామి జాతర





చిత్రావతి నదిలో పూజలందుకుంటున్న రామాపురం ఎగువ గుడి వీరనారాయణస్వామి ,: రామాపురం వీరనారాయణస్వామికి పూజలు చేస్తున్న ఆర్చకులు

**బత్తలపల్లి, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త**

శివరాత్రి పర్వదినం అనంతరం మరుసటి దినం మండలంలోని రామాపురం గ్రామంలో నిర్వహించే వీరనారాయణస్వామి జాతర వైభవంగా నిర్వహించారు. సోమవారం స్వామి వారి ఉత్సవ విగ్రహాలను ప్రత్యేక పూజా కార్యక్రమాల అనంతరం గ్రామంలో ఊరేగింపు నిర్వహించారు. అనంతరం సమీపంలోని చిత్రావతి నదిలోకి ఉత్సవ విగ్రహాలను తీసుకెళ్లి అక్కడ ప్రత్యేకాలంకరణలు చేశారు. ఎగువగుడి అర్చకులు కప్పల నరేంద్ర, రామప్ప. నారప్పలు దిగువగుడి అర్చకులు కప్పలనంద, నారాయణస్వామి, నాగన్న స్వామికి ప్రత్యేక పూజలు, అర్చనలు చేశారు. ఈ సందర్భంగా మండలంలోని వివిధ గ్రామాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. జాతరకు చుట్టు ప్రక్కల గ్రామాల రైతులు తమ ఎద్లబండ్లను, ట్రాక్టర్లను రంగు కాగితాలతో అలంకరించుకుని ఊరేగింపుగా స్వామి వద్దకు చేరుకున్నారు. వీరనారాయణస్వామి చుట్టూ ప్రదక్షిణలు చేయడం ఆనవాయితీ. స్వామికి కానుకలు సమర్పించారు. వీరనారాయణస్వామి ప్రధాన ఆర్చకులు కప్పల నరేంద్రకు. ఆత్మానందకు స్వామి (ఒళ్లోకి) వచ్చి భవిష్యవాణిని భక్తులకు వినిపించారు. ఈభవిష్యవాణిని వినడానికి భక్తులు పెద్దసంఖ్యలో తరలివచ్చి శ్రద్ధగావినడం జరుగుతుంది. స్వామి చెప్పిన భవిష్యవాణిఖి ఈ ఏడాది పంట ముక్కలు పంట చేతికి వస్తుందన్నారు. ఆరుద్ర కార్తె. పెద్దకుశాలలో వేసిన పంటలు బాగా వస్తాయన్నారు గొర్రెలకు, పశువులకు ఆరోగ్యం బాగుండదన్నారు. మానవులకు ఆరోగ్యం బాగుందదన్నారు. వర్షాలు ఓమోస్తారుగాకురిసి వంకలు, వాగులు ఓమాదిరిగా ప్రవహిస్తాయన్నారు. ఏవైనా సమస్యలు వచ్చినా సర్దుబాటు చేసుకోవాలన్నారు. లేనిపంతాలకు పోవద్దన్నారు. గ్రామాల్లో రామ భజనలు, చేసుకుంటే బాగుంటుందన్నారు" ఈ సందేశం ప్రతియేటా నిజమవుతోందంటూ భక్తులు విశ్వాసం వ్యక్తంచేశారు. ఈజాతరలో పలు దుకాణాలువెలిశాయి. జాతరకువచ్చినప్రజలు ఎండసెగలబారిన పడకుండా మజ్జిగ, మంచినీటి ప్యాకెట్లును పలువురు దాతలు పంపిణీచేశారు. మండలంలోని గంటాపురం, మాల్యవంతం తదితర గ్రామాల్లో అన్నదాన కార్యక్రమాలను గ్రామ పెద్దల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ధర్మవరం రూరల్ సీఐ ప్రభాకర్ ఆధ్వర్యంలో ఎస్ఐ సోమశేఖర్ తమ సిబ్బందితో గట్టి బందోబస్తును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బండి సరస్వతి, ఎంపీటీసీ సభ్యురాలు బండి రమణమ్మ. ఉపసర్పంచ్ బండి సుజాత, మాజీ సర్పంచు కప్పల నారాయణస్వామి, నారప్ప, లక్ష్మన్న, రామప్ప, లక్ష్మినారాయణ, కప్పల నారప్ప, పెద్దప్ప, ఎల్లప్ప, నాగన్న, కప్పల పెద్దప్ప. కప్పల సూర్యనారాయణ, వ్యాపారం పెద్దప్ప, ఆదినారాయణ, సోమశేఖర్, బండి వీరనారప్ప, ప్రకాష్, రాము, ఎల్లప్ప, సన్నారాయణ, సూర్యనారాయణ. క్రిష్టప్ప, శ్రీరాములు, ఓబులప్ప తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రత్యంగ్యాదేవి ఊరేగింపు

అగళి, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త


దేవిని ఊరేగిస్తున్న దృశ్యం

మండల పరిధిలోని నర్సాంబూది గ్రామంలో వెలిసిన పురాతన ప్రత్యంగా దేవిని అగళి పుర వీధుల గుండా ఊరేగించి కోడిపల్లి గ్రామానికి ప్రత్యేకంగా డప్పు మేళ వాయిద్యాలతో తీసుకెళ్లారు. కోడిపల్లి గ్రామస్తులు ఆ దేవతను ఆ ఊరికి రప్పించి ప్రత్యేకంగా శివరాత్రి వేడుకల సందర్భంగా వివిధ రకాల పూలతో విద్యుత్ దీపాలతో అలంకరించడంతోపాటు ఆ దేవికి ప్రత్యేకంగా కూర్చోడానికి మండాప్ని ఏర్పాటు చేసి కూర్చో బెట్టారు. గ్రామస్తులు అధిక సంఖ్యలో దేవీ పూజల్లో పాల్గొన్నారు. మహామంగళ హారతి అనంతరం భక్తులకు అన్నప్రసాదాన్ని వితరణ చేశారు.

## బెలుగుప్ప ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి మౌలిక సదుపాయాలు, వైద్య పరికరాలు

బెలుగుప్ప, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త


వైద్య పరికరాలను అందజేస్తున్న దృశ్యం

బెలుగుప్ప ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆధునికరించి అభివృద్ధి చేసినందుకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అమరావతి సర్కిల్‌కు హృదయపూర్వక కృతజ్ఞతలు. పాన్ ఇండియా సిఎస్ఆర్ కార్యక్రమంలో భాగంగా ఎడబ్ల్యూఎఆర్ఇ గ్రూప్‌తో కలిసి మౌలిక సదుపాయాలు, వైద్య పరికరాలు మెరుగు పరిచి గ్రామీణులకు నాణ్యమైన ఆరోగ్య సేవలు అందుబాటులోకి తెచ్చారు. ఈ కార్యక్రమంనకు బెలుగుప్ప ఎస్‌బిఐ,బిఎంనాగ సుబ్రహ్మణ్యం, డా.టి.ప్రియాంక, పిహెచ్‌సి స్టాఫ్, అవేర్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలకు ఎమ్మెల్యేకి ఆహ్వానం


ఎమ్మెల్యేని ఆహ్వానిస్తున్న ఆర్యకటిక సంఘం సభ్యులు

కనేకల్, జనవరి 16 ప్రభాతవార్త

ఈ నెల 19 తేదీ గురువారం నాడు కనేకల్ పట్టణంలో నిర్వహించనున్న శ్రీ శ్రీ శ్రీ ఛత్రపతి శివాజీ 396వ జయంతి వేడుకలకు రాయదుర్గం నియోజకవర్గ విప్, శాసనసభ్యులు కాల్వ శ్రీనివాసులను ముఖ్య అతిథిగా ఆహ్వానించినట్లు ఆర్య కటిక సంఘం అధ్యక్షుడు యువరాజ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆర్య కటిక సంఘం సభ్యులు కలిసి శాసనసభ్యులను మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రాన్ని అందజేశారు. కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు జరుగుతున్నాయని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్య కటిక సంఘం అధ్యక్షుడు యువరాజ్, ఉదయ్ కుమార్ అశోక ఆనందం, మాల్యం శీన, వెంకటేష్ , విజ్జి, వీర లాల్, యువ తదితరులు పాల్గొన్నారు.

## వైకాపా కన్వీనర్ నిస్సార్ అహ్మద్ ఆధ్వర్యంలో అన్నదానం


అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం

లేపాక్షి, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త

మహాశివరాతి బ్రహ్మోత్సవాల్లో భాగంగా లేపాక్షిలో సోమవారం హిందూపురం నియోజకవర్గం వైసిపి ఇన్‌చార్జ్ దీపిక వేణురెడ్డి సూచనల మేరకు వైకాపా మండల కన్వీనర్ నిస్సార్ అహ్మద్ ఆధ్వర్యంలో బ్రాహ్మ రథోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న భక్తాదులకు త్రాగునీరు, మజ్జిగ మరియు అన్న ప్రసాదము పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో లేపాక్షి మండలంలోని అన్ని పంచాయతీల సీనియర్ వైసిపి నాయకులు, కార్యకర్తలు, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రథసంప్రోక్షణలో సూర్యప్రకాష్ కుటుంబ సభ్యులు

లేపాక్షి, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త


రథసంప్రోక్షణ కార్యక్రమంలో పాల్గొన్న సూర్యప్రకాష్ కుటుంబ సభ్యులు

లేపాక్షిలో జరుగుతున్న మహాశివ రాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం నిర్వహించిన రథసంప్రోక్షణ కార్యక్రమంలో సూర్యప్రకాష్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. రథసంప్రోక్షణకే అవసరమైన ద్రవ్యాలను సూర్య ప్రకాష్ కుటుంబ సభ్యులు ఆగమికులు సునీల్‌శర్మకు అందజేశారు. వేద పండితులు వేద మంత్రాలతో రథ సంప్రోక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం బలిదానం కార్యక్రమం జరిగింది. ఈ రథసంప్రోక్షణ కార్యక్రమంలో సూర్య ప్రకాష్ కుటుంబ సభ్యులు ద్రాక్షాయణి, సూర్య ప్రకాష్, బాబు, చంద్రమౌళి, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీకృష్ణదేవరాయల జయంతి వేడుకలు

అగళి, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త


బస్టాండ్ ప్రాంతంలో కేక్‌కట్ చేస్తున్న దృశ్యం

అగళి బస్టాండ్ ప్రాంతంలో శ్రీకృష్ణ దేవరాయ జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ముందుగా చిత్రపటానికి పూల మాలలు వేశారు బస్టాండ్ ప్రాంతంలో టపాసులు పేల్చారు అనంతరం కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. శ్రీకృష్ణదేవరాయల కాలంలోనే రోడ్లు వ్యవసాయం వ్యాపారం అభివృద్ధి చెందిందని ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన జెడ్పిటిసి ఉమేష్ అన్నారు. శ్రీకృష్ణదేవరాయల కాలంలో అన్ని రంగాల్లోనూ అభివృద్ధి చేయడానికి వారు కృషి చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పైన నారాయణప్ప దేవరాజు, మారుతి, గోవిందరాజు, జయరాం, శ్రీనివాస్ మల్లికార్జున, సీతప్ప, హరీష్ రమేష్, పరమేష్, శివన్న, రంగనాథ్, పాళ్యం మారుతి, పవన్, అంబరీష్, ఆలూరి, గ్రామంలో సైతం కృష్ణ రాయల జయంతి వేడుకలను జరుపుకున్నారు నరసింహమూర్తి భాను నర్సంబోది గ్రామంలో సైతం శ్రీకృష్ణదేవరాయ జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.

## సిబ్బంది ఆధ్వర్యంలో ఎంపీడీవో రామారావు జన్మదిన వేడుకలు

అమరాపురం ఫిబ్రవరి 16 ప్రభాతవార్త


వేడుకలు దృశ్యం

మండల కేంద్రం లోని ఎంపీడీవో కార్యాలయం నందు ఎంపీపీ ఈరన్న మరియు ఉపాధి హామీ సిబ్బంది పరిపాలన అధికారి విశ్వేశ్వర ఆరాధ్య, ఈవో ఆడి ప్రసాద్ తదితరుల సమక్షంలో ఎంపీడీవో రామారావు జన్మదిన వేడుకలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీడీవో సిబ్బంది మరియు ఎంపీపీ సమక్షంలో కేక్ కట్ చేసినారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఎస్సీ సెల్ టిడిపి ఉపాధ్యక్షుడు చెన్నప్ప మరియు టెక్నికల్ అసిస్టెంట్లు హనుమంతరాయ, ఈరన్న, జూనియర్ అసిస్టెంట్ రవి, ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లు గౌడరంగప్ప ,నాగరాజు, ప్రదీప్ రెడ్డి, దేవరాజు, ఎర్రగుంటప్ప, ఓంకార్, మంజు, వెంకటేష్, కంప్యూటర్ ఆపరేటర్ జయరంగప్ప, ప్లాంటేషన్ మేనేజర్ నరహరి తదితరులు మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## గవిసిద్దేశ్వరుడికి ఘనంగా బస్మాభిషేకం

డి.హిరేహాళ్, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త


బస్మాభిషేకం అలంకరణలో గవిసిద్దేశ్వర స్వామి

శివరాత్రి వేడుకల్లో భాగంగా గవిసిద్దేశ్వరస్వామికి బస్మాభిషేకం పూజలు ఘనంగా నిర్వహించారు. సోమవారం డి.హిరేహాళ్ మండలం హెచ్.సిద్దాపురం, హెచ్.ఎస్.తాండ గ్రామాల సమీపంలో వెలిసిన గవిదేశ్వర స్వామికి మహాశివరాత్రి పర్వదినం అనంతరం మరుసటి రోజు నిర్వహించే బస్మాభిషేకంతో శివరాత్రి వేడుకలకు పూజించడం ఆనవాయితీ గా వస్తోంది ఇక్కడి సాంప్రదాయం. అర్చకులు వేకువ జామునే స్వామి వారి ఉద్భవ లింగంను శుభ్రపరచి కర్ణాటక ప్రాంతం లోని కుమారస్వామి మల కొండల్లోని విభూతి కొండ నుండి తెచ్చిన విభూతి తో స్వామివారిని అలంకరించి బస్మాభిషేకం పూజలను నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి పుష్పాభిషేకం, రుద్రాభిషేకం, కుంకుమార్చనలు గావించి మహా మంగళహారతి అనంతరం వేడుకల్లో పాల్గొన్న భక్తులకు తీర్థ ప్రసాదాలు పంచారు.

## రాష్ట్ర బడ్జెట్లో ఎస్సీ,ఎస్టీలకు అధిక ప్రాధాన్యం

ధర్మవరంటౌన్ , ఫిబ్రవరి16 ప్రభాతవార్త


ఎక్సైజ్ సీఐ చంద్రమణి ( ఫైల్ ఫోటో )

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎస్సీ ఎస్టీల అభివృద్దే ధ్యేయంగా ప్రస్తుత ప్రభుత్వ తీసుకుంటున్న చర్యలు ఎంతో సంతోషంగా ఉన్నాయని, అందుకు నిదర్శనమే రాష్ట్ర బడ్జెట్ అని టీడీపీ జిల్లా మీడియా కో ఆర్డినేటర్ కేశగాళ్ల శ్రీనివాసులు సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మూడురోజుల క్రితం ప్రవేశపెట్టిన బడ్జెట్లో ఎస్సీలకు రూ.20,644కోట్లు ఎస్టీలకు రూ.9190కోట్లు కేటాయించడం ద్వారా ఎస్సీ ఎస్టీల అభివృద్ధికి ప్రభుత్వం ఏ విధంగా కట్టుబడి ఉందో అర్థమవుతుందన్నారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో ఎస్సీ ఎస్టీలను బిక్షగాళ్లగా చేసి, వారికిరావాల్సిన హక్కులను సైతం హరించేసిందన్నారు. డాక్టర్ అంబేద్కర్ ను అవమానపరిచేవిధంగా వారి పేరు మీద ఉన్న అంబేద్కర్ విదేశీ విద్య పథకానికి జగన్మోహన్రెడ్డి పేరు పెట్టుకుని దళితులను అవమానించడంతోపాటు విదేశీ విద్యను కూడా అమలుపరచకుండా దళితులకు తీరని ద్రోహం చేశారన్నారు. దళితులకు అందాల్సిన 27 పథకాలను కూడా రద్దు చేసి దళితుల అభివృద్ధిని కూడా అడ్డుకుని తీవ్ర అన్యాయం చేసిందన్నారు. అం తేకాకుండా వైసీపీ హయాంలో ఎంతో మంది దళితులపై కూడా ఎస్సీ ఎస్టీ కేసులు కూడా నమోదు చేయడంతోపాటు దళిత యువకులను చంపి డోర్ డెలివరీచేయడం జరిగిందన్నారు. బడ్జెట్లో ఎస్సీ, ఎస్టీలకు ప్రాధాన్యత ఇచ్చిన సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, విద్యాశాఖ మంత్రి నారాలోకేశ్, ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్, సాంఘికసంక్షేమశాఖ మంత్రి డోలా బాలవీర్నాజ నేయస్వామిలకు కృతజ్ఞతలు తెలియజేశారు

## మద్యం దుకాణాలకు రీ నోటిఫికేషన్ జారీ

ధర్మవరంటౌన్ , ఫిబ్రవరి16 ప్రభాతవార్త

ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ పరిదిలో మద్యం దుకాణాలకు రీ నోటిఫికేషన్ జారీ చేయడంజరిగిందని ధర్మవరం ఎక్సైజ్ సీఐ చంద్రమణి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. బత్తలపల్లి, ముదిగుబ్బ మండలాల్లో జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ ఉత్తర్వుల మేరకు ఎక్సైజ్ శాఖ జిల్లా అధికారి గోవిందనాయక్ ద్వారా రెండు మద్యం దుకాణాలకు రీ నోటిఫికేషన్ జారీ చేయడం జరిగిందన్నారు. అర్హత కలిగిన అభ్యర్థుల నుంచి ఆన్లైన్, ఆన్లైన్ విదానంలో దరఖాస్తులను ఆహ్వానించడం జరుగుతుందన్నారు. దరఖాస్తులు ఈనెల 21వతేదీ సాయంత్రం 5గంటలలోగా స్వీకరించడం జరుగుతుందన్నారు. మద్యం దుకాణానికి ధరఖాస్తులు చేసుకోవడానికి రూ.2 లక్షలు నాన్‌రిఫండబుల్ అప్లికేషన్ ఫీజు చెల్లిం చాలన్నారు. దరఖాస్తుల పరిశీలనంతరం ఈనెల 23వ పుట్టపర్తి జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో లాటరీపద్ధతిలో దుకాణాలను కేటాయించడం జరుగుతుందని సీఐ తెలి పారు.

## ఘనంగా మల్లేశ్వర స్వామి దేవాలయంలో మహాశివరాత్రి వేడుకలు

అగళి ఫిబ్రవరి16 ప్రభాతవార్త


మల్లేశ్వర స్వామి అలంకరించిన దృశ్యం

మండలపరిధిలోని మధుడి గ్రామంలో వెలిసిన పురాతన మల్లేశ్వర స్వామి మహాశివరాత్రి వేడుకలు గత రెండు రోజులుగా ఘనంగా జరుగుతున్నాయి. అభిషేకాలుహోమాలతో పూజలు నిర్వహించారు. స్వామిని వివిధ రకాల పూలతో అలంకరించారు. మహాశివరాత్రి సందర్భంగా జాగారం చేసి ఉపవాసం ఉన్న వందలాదిమంది భక్తులకు ఆలయమండలి వారు అన్న ప్రసాదాన్ని వితరణ చేశారు.

## వైభవంగా శివరాత్రి వేడుకలు


సంఘమేశ్వరక్షేత్రంలో విశేష పూజలందుకుంటున్న శివుడు

బత్తలపల్లి, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త


కాటికోటేశ్వరక్షేత్రంలో విశేష పూజలందుకుంటున్న కాటమయ్యస్వామి

శివరాత్రి పండగను పురస్కరించుకుని మండలంలోని పలు ఆలయాలలో శివనామస్మరణతో భజనలు చేశారు.. మరోవైపు అన్నదాన కార్యక్రమాలు భక్తులు నిర్వహించారు. మండలంలోని బత్తలపల్లి, సంజీవపురం, ముష్టూరు, పోట్లమర్రి, గంటాపురం, డి.చెర్లోపల్లి, దంపెట్ల, రామాపురం, యర్రాయపల్లి, ఉప్పర్లపల్లి, లింగారెడ్డిపల్లి, కాటమకుంట, ముద్దనపల్లి, జలాలపురం, రాఘవంపల్లి, కోడేకండ్ల, మాల్యవంతం, సంఘమేశ్వర క్షేత్రం, కాటి కోటేశ్వరక్షేత్రంతోపాటు వివిధ గ్రామాలలోని ఆలయాల్లో ఆదివారం రాత్రి నుంచి సోమవారం తెల్లవారు జాము వరకు భక్తులు భజనలు నిర్వహించి జాగరణ చేశారు. సంఘమేశ్వరం, బత్తలపల్లి, సంగాల, రామాపురం, మాల్యవంతం గ్రామాల్లో నాటక ప్రదర్శనలు ఏర్పాటు చేయడంతో భక్తులు వాటిని తిలకిస్తూ జాగారణ చేశారు. మండలంలోని అన్ని గ్రామాలలో భక్తుల కోలాహలం కనిపించింది. ఆయా గ్రామాలలో భక్తులకు అన్నదాన కార్యక్రమాలను నిర్వహించారు.. ఉత్సవ విగ్రహాలను పురవీధుల్లో ఊరేగింపు నిర్వహించారు. పోట్లమర్రిలోని శివాలయంలో శివుడు, శివరాత్రి విశిష్టత గురించి భక్తులకు వివరించారు. కాటముకుంట గ్రామంలో వైఎస్సార్సీపీ నాయకులు సంకేపల్లి వద్ద జరిగే వీరనారాయణస్వామి పరుషకు ఎద్దుల బండిని ప్రత్యేకంగా అలంకరించి తీసుకువెళ్లారు. భక్తులు కోలాహలంతో సందడి నెలకొంది. బత్తలపల్లి ఎస్ఐ సోమశేఖర్ ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు చేపట్టారు.

## మార్కెట్ యార్డ్ కార్యాలయంకు ఫ్రిజ్ విరాళం వితరణ

డి.హిరెహాళ్ ఫిబ్రవరి 16 ప్రభాతవార్త


మార్కెట్ కార్యాలయంకు ఫ్రిజ్ విరాళంగ ఇస్తున్న వాల్మీకి సంఘం అధ్యక్షులు

రాయదుర్గం నియోజకవర్గం వాల్మీకి సంక్షేమ సేవా సమితి అధ్యక్షులు నాయకుల బండి క్రిష్టప్ప రాయదుర్గం మార్కెట్ యార్డ్ కార్యాలయముకు మార్కెట్ యార్డ్ చైర్మన్ ఉండాల హనుమంత రెడ్డి చేతులమీదుగా ఫ్రిజ్ విరాళం వితరణ చేశారు. సోమవారం రాయదుర్గం మార్కెట్ యార్డ్ కార్యాలయం ఆవరణలో వాల్మీకి సంఘం అధ్యక్షులు బండి రాయదుర్గం వాల్మీకి సంక్షేమ సేవా సమితి ఆధ్వర్యంలో ఆ సేవా సమితి ఉపాధ్యక్షులు మలకన్న, ప్రధాన సలహాదారులు తలారి రాజప్ప, ఉప కార్యదర్శి హేమంత్ కుమార్ సభ్యులతో కలిసి మార్కెట్ యార్డ్ కార్యాలయంకు మార్కెట్ యార్డ్ చైర్మన్ ఉండాలా ఆధ్వర్యంలో ఫ్రిజ్ ను విరాళంగా అందజేశారు. అనంతరం ఆ సేవా సమితి సభ్యులతో కలిసి మార్కెట్ యార్డ్ చైర్మన్ ఉండాలను తన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలుసుకొని పెళ్లి పత్రికను అందజేసి తన కుమారుడి వివాహం కు ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఆ సేవా సమితి మీడియా సలహాదారులు తలారి మల్లయ్య, బోయపాటి ప్రకాష్, సభ్యులు వాల్మీకి యూత్ హరీష్ కుమార్, తిప్పేస్వామి, హనుమంతు, హేమంత్, తమ్మన్న, మిత్రులు కోపరేటివ్ మాజీ స్టోర్ డీలర్ వడ్డే మారెప్ప, లక్ష్మీనారాయణ హమాలి యూనియన్ ఉపాధ్యక్షులు గొల్ల నాగరాజు, విశ్రాంతి ఉద్యోగి కొల్లగోపాల్, బంగారు విజ్జి, మార్కెట్ యార్డ్ సిబ్బంది ఈశ్వర్, రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలందరూ సంతోషంగా ఉండాలని కోరుకున్నా మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్


రామాపురం వీరనారాయణస్వామి పూజల్లో పాల్గొన్న మాజీ ఎంపీ గోరంట్ల మాదవ్


బత్తలపల్లి, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త

ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని వీరనారాయణస్వామిని. కోరుకున్నట్లు హిందూపురం మాజీ ఎంపీ, వైఎస్సార్సీపీ నాయకులు గోరంట్ల మాధవ్ పేర్కొన్నారు. సోమవారం మండలంలోని రామాపురం గ్రామ సమీపంలోని చిత్రావతి నదిలో నిర్వహించిన వీరనారాయణస్వామి జాతరకు ఆయన హాజరయ్యారు. ఇక్కడ స్వామి వారికి నారికేళాలను సమర్పించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి కాపులు అంతకు ముందు సాదర స్వాగతం పలికారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలందరూ సుఖసంతోషాలతో కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా గడపాలని కోరుకున్నట్లు తెలిపారు. పండుగలు, జాతరలు మన సంస్కృతికి అద్దం పడుతాయన్నారు. ఇలాంటి కార్యాక్రమాలు జరిగినప్పుడే అందరూ ఐక్యంగా కలిసి మెలిసి ఉంటారన్నారు. వీటిని ప్రతి ఒక్కరూ ఆచరించాలన్నారు. ప్రతి ఒక్కరూ ఆయనతో సెల్ఫీలు తీసుకోవడానికి ఎగబడ్డారు. ఆయన వెంట వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## చెట్టు నిండా మామిడి పూతే..!

- కొమ్మలు, ఆకులు కనబడకుండా అల్లుకున్న వైనం
- పెద్దముష్టూరు సిద్దేశ్వరస్వామి ఆలయంవద్దగల చెట్టు

ఉరవకొండ, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త


చెట్టులో కొమ్మలు, ఆకులు కనబడకుండా అల్లుకున్న మామిడి పూత

కొమ్మలు, ఆకులు సైతం కనబడకుండా మామిడిచెట్టు నిండా పూత అల్లుకోవడం అందరినీ ఆకర్షిస్తోంది. మండల పరిధిలోని పెద్దముష్టూరు గ్రామంలోని చోళరాకుల కాలం నాటి ప్రసిద్ధ సిద్దేశ్వరస్వామి ఆలయం ముందుగల వ్యవసాయ భూమిలో గల ఒకే ఒక్క ఈ మామిడి చెట్టుకు కాండం మినహా ఎటు చూసినా మొత్తం పూతే కనిపిస్తోంది. సాధారణంగా జనవరి, ఫిబ్రవరి నెలల్లో మామిడి చెట్లకు పూత వచ్చి మార్చి, ఏప్రిల్ నాటికి మామిడి కాయలు, పండ్లు చేతికి రావడం సర్వసాధారణం. అయితే ఆలయ సమీపంలోని ఈ చెట్టు మొత్తం పూతతో నిండిపోయి అందరినీ దృష్టిని ఆకర్షిస్తోంది. చెట్టుకు మామిడి కాయలు కూడా విరగ్గాస్తాయని స్థానికులు చెబుతున్నారు.

## బుడముద్దల రంగయ్య కుటుంబ సభ్యులు పరామర్శించిన ఎమ్మెల్యే

రామగిరి, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త


బుడముద్దల రంగయ్య కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే

విందూపురం పార్లమెంటు బిసి సెల్ నాయకుడు బుడముద్దల రంగయ్యని వారి నివాసంలో రాప్తాడు శాసన సభ్యురాలు పరిటాల సునీతమ్మ పరామర్శించారు. వెంకటాపురం క్యాంపు కార్యాలయాల్లో వివిధ పనుల నిమిత్తం విచ్చేసిన నాయకులు కార్యకర్తలతో సమావేశమయ్యారు.

## ఏపిపిగా పరమేశ్వర్‌రెడ్డి నియామకం


పరమేశ్వర్‌రెడ్డి (ఫైల్‌ఫోటో)

గుత్తి, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త

గుత్తి పట్టణంలోని ఆరవ అదనపు జిల్లా కోర్టు, మరియు సీనియర్ సెషన్స్ కోర్టు అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా సీనియర్‌న్యాయవాది ఎం.పరమేశ్వర్‌రెడ్డిని నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. ఈయన మూడు సంవత్సరాల పాటు తన పదవి కాలంలో కొనసాగుతారు. ఈయనకు నెలకు 40 వేల రూపాయలు గౌరవ వేతనం అందనుంది. ఈయన నియామకం పట్ల పలువురు న్యాయవాదులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందించారు.

## పూర్వపు విద్యార్థుల్లో... పరిమళించిన సేవా భావం

- గోరంట్లలోని పెన్షనర్స్ భవన్ రెండవ అంతస్తుకు...పూర్వపు విద్యార్థులు రూ.లక్ష విరాళం


గోరంట్ల, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త


విరాళం అందజేస్తున్న పూర్వపు విద్యార్థులు

గోరంట్ల పట్టణం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో 40 సంవత్సరాల క్రితం పదవ తరగతి చదివిన విద్యార్థినీ విద్యార్థుల బృందం 2012వ సంవత్సరంలో కొంతమంది మిత్రుల సహాయంతో మొదటి సమ్మేళనం ఏర్పాటు చేసుకోవడం జరిగింది. సోమవారం ఈ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. ఈ పరంపరలో తాము చదువుకున్న ఉన్నత పాఠశాలలో శ్రీసరస్వతిదేవి విగ్రహం ఏర్పాటుతో పాటుగా ఆపదలో ఉన్న మిత్రులకు దాదాపు 10 లక్షల రూపాయలు వరకు విరాళం అందజేయడం జరిగింది. తమ చిన్ననాటి గురువులు నిర్మిస్తున్న పెన్షనర్ భవన్ రెండవ అంతస్తుకు తమ వంతు గురుదక్షిణగా ఒక లక్ష రూపాయలు సోమవారం తమ గురువు రఘురామిరెడ్డికి అందజేయడం జరిగినది. ఈ మిత్రబృందంలో విదేశాలలో ఉన్న మిత్రులు రణధీర్, జగదీష్, రఫీ, వీరితో పాటుగా వ్యాపారవేత్తలు జిఎం రంగారావు, శ్రీనాథ్, డాక్టర్ సంజయ్, డాక్టర్ సోమనాథ్, శ్రీనివాసులు, రమేష్, చంద్రశేఖర్, సురేష్‌కుమార్‌రెడ్డి, సుబ్రమణ్యం, సుధారాణి, నిర్మల, విజయలక్ష్మి, వాణిశ్రీ, పద్మ, రాజేశ్వరీ, స్థానిక మిత్రులు ప్రభాకర్‌రెడ్డి, డాక్టర్ మురళి, వెంకటేష్, విజయశేఖర్, సురేంద్ర, అజ్మతుల్లా, షబ్బీర్, జాఫర్, అబ్దుల్లా, ఖగేంద్ర, మేదర చంద్ర, శివప్ప, ప్రధానోపాధ్యాయులు నౌషాద్, ఉపాధ్యాయులు కృష్ణవేణి, రామకృష్ణ, మంజునాథ్, భాస్కర్‌రెడ్డి, తిరుపాల్ నాయక్, తదితర మిత్రులు ఐకమత్యంగా అందిస్తున్న సహాయ సహకారాలే ఈ దాతృత్వానికి కారణం. ఈ మిత్రబృందం మరెన్నో విద్యార్థి బృందాలకు ఆదర్శం కావాలని కోరారు.

## ఆ ఇద్దరి యువ నేతలకు... ప్రజా సేవే సంతృప్తి

- ముద్దలకుంటపల్లి చెరువు కట్టకు మరమ్మతులు
- ప్రజా సేవా కార్యక్రమాల్లో...టిడిపి యువ నాయకుడు రెడ్డిచెరువు కట్ట కుమార్, నరేష్‌లు


చెరువు కట్ట మరమ్మతులు చేస్తున్న దృశ్యం

గోరంట్ల, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త

కొండాపురం పంచాయతీ ముద్దలకుంటపల్లి గ్రామంలో కుంటకట్ట పైన ఉన్న గుంతలను జెసిబి సహాయంతో పూడ్చడం జరిగింది. సోమవారం రెడ్డిచెరువు కట్ట తెలుగుదేశం యువనాయకుడు వై.కుమార్, వై.నరేష్‌లు ప్రజల కోసం ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. అలాగే రోడ్డుకు ఇరువైపులా ఉన్న ముళ్ళచెట్లను కూడా జెసిబి సహాయంతో క్షుణ్ణంగా తొలగించారు. ఈ సందర్భంగా కుమార్‌కు గ్రామ ప్రజలు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, సాగునీటి సంఘం అధ్యక్షుడు జి.వేణుగోపాల్, డీలర్ చంద్రశేఖర్, టీడీపీ అధ్యక్షుడు సురేష్, టీడీపీ సీనియర్ నేత నీరుగంటి నరసింహులు, టీడీపీ సీనియర్ నేత జి.మునెప్ప, టీడీపీ యువ నేత మల్లెల నరేష్, టీడీపీ సీనియర్ నేత సూరి, రాగిమాకులపల్లి టీడీపీ సీనియర్ నేత సికిందర్, రాంపురం శీనా, మడిచెక్కల ఓబులేసు, ఫీల్డ్ అసిస్టెంట్ హరీష్, యానిమేటర్ మంజునాథ్, గణేష్, టీడీపీ యువ కార్యకర్తలు శేషు, గంగాద్రి, యానిమేటర్ గొల్ల వినయ్‌కుమార్, అంగజాల నరసింహులు, మడిచెక్కల శంకరప్ప, నరేంద్ర, కంగారెడ్డిపల్లి గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## పావగడలో ముగిసిన క్రికెట్ టోర్నమెంట్

పావగడ, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త


క్రికెట్ టోర్నమెంట్ విజేత టీంకి కప్‌ను అందజేస్తున్న హెచ్.తిమ్మరాజు

పావగడలో న్యూ అంజన్ క్రికెట్ యువక సంఘం ఆధ్వర్యంలో మూడు రోజులపాటు నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ పోటీలు ఆదివారం ముగిశాయి. ఈ పోటీలలో పది టీం లు పాల్గొనగా మధుగిరికి చెందిన కిరణ్ బాయ్స్ టీం ప్రథమ స్థానాన్ని, పావగడ కన్నా బాయ్స్ టీం ద్వితీయ స్థానాన్ని కైవసం చేసుకున్నాయి మధుగిరి కిరణ్ బాయ్స్ టీం నాలుగు పరుగుల తేడాతో పావగడ కన్న బాయ్స్ టీంపై విజయపతాకాన్ని ఎగరవేసి కప్ ను కైవసం చేసుకుంది. ఈ సందర్భంగా న్యూ అంజన్ క్రికెట్ యువక సంఘం అధ్యక్షుడు హెచ్ తిమ్మరాజు, కె.వి.ఆర్ రమేష్, పంచణ్ణ, దాదా శ్రీనివాస్ నాయక్, సూర్యమిత్రా పత్రిక ఎడిటర్ శ్రీరామ్, పిడిఒ అకులప్ప, కర్ణాటక రక్షణ వేదిక అధ్యక్షులు లక్ష్మినారాయణ, అల్కుందరాజ్ తదితరులు ఉన్నారు.




# ఇషాన్ మ్యాచ్ ఫిక్సింగ్

**ఢిల్లీ:** టీమిండియా డైనమైట్ ఇషాన్ కిషన్ త్వరలో ఓ ఇంటివాడుకానున్నాడు. టీ20 ప్రపంచ కప్‌లో దుమ్మురేపుతున్న కిషన్... టోర్నీ ముగిశాక ప్రేయసి అదితి హుండియాతో కలిసి పెళ్లి పీట లెక్కబోతున్నాడుడు. ఇషాన్ తాత అనురాగ్ పాండే ఈ విషయాన్ని స్వయంగా వెల్లడించారు. ఇషాన్ ఎవరిని చేసుకున్నా అంగీకరించేందుకు సిద్ధంగా ఉన్నామని చెప్పారు. ఇప్పటికే ఇషాన్ సోదరుడు కూడా ప్రేమించిన అమ్మాయినే పెళ్లి చేసుకున్నారు. పిల్లల సంతోషం కంటే తమకు కావాల్సిందేమి టనీ అనురాగ్ పాండే అన్నారు. దీంతో అదితి హుండియాతో ఇషాన్ పెళ్లి దాదాపు ఖాయమని అభిమానులు భావిస్తున్నారు.

ఇషాన్ ప్రేయసి అదితి జైపూర్‌కు చెందిన ప్రముఖ మోడల్. ఆమె 2017లో మిస్ ఇండియా ఫైన లిస్టుగా నిలిచారు. 2018లో మిస్ దివా సూపర్ నేషనల్ టైటిల్ గెలుచుకుని గ్లామర్ ప్రపంచంలో తనదైన ముద్రవేశారు. అదితి తరచుగా ఇషాన్ మ్యాచ్‌లను చూసేందుకు స్టేడియానికి వచ్చే అదితి కెమరాల ఫోకస్‌లో పడ్డారు. ముఖ్యంగా 2022 ఐపీఎల్ సమయంలో ఆమె ఫోటోలు వైరల్ అవడం తో వీరిద్దరి ప్రేమ వ్యవహారం వెలుగులోకి వచ్చింది. సోషల్ మీడియాలో కూడా చాలా యాక్టివ్‌గా ఉంటూ ఇషాన్ సక్సెస్‌ను ఎపుడూ అభినందిస్తుంటారు. త్వరలోనే ఈ జంట తమ వివాహ తేదీని అధికారికంగా ప్రకటించే అవకాశం ఉందని నెటిజన్లు అంచనా వేస్తున్నారు.

# ఒమర్ జాయ్ ఆల్‌రౌండ్ షో



**ఢిల్లీ:** టీ20 ప్రపంచకప్‌లో అఫ్ఘనిస్తాన్ బోణీ చేసింది. గ్రూప్-డి లీగ్ మ్యాచ్‌లో యూఏఈపై ఐదు వికెట్ల తేడాతో గెలుపొందింది. మొదట బ్యాటింగ్ చేసిన యూఏఈ 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 160 పరుగులు చేసింది. ఆరం భంలోనే వికెట్ కోల్పోయినా అలీషాన్(31 బంతుల్లో 40 రన్స్), షోయబ్ ఖాన్(48 బంతు ల్లో 69 రన్స్) మూడో వికెట్‌కు 84 పరుగులు జోడిండంతో యూఏఈ 150 మార్క్ దాటింది. అఫ్ఘనిస్తాన్ బౌలర్లలో అజ్మతుల్లా ఒమర్‌జాయ్ నాలుగు వికెట్లు పడగొట్టాడు.

161 పరగుల లక్ష్యాన్ని ఆఫ్ఘనిస్తాన్ మరో నాలుగు బంతులు మిగిలివుండగానే 5 వికెట్లు కోల్పోయి అందుకుంది. ఇబ్రహీం జద్రాన్ 53 పరుగులతో టాప్ స్కోరర్‌గా నిలిచాడు. మిగతా వారిలో రసూలీ 33 రన్స్, అజ్మతుల్లా ఒమర్ జాయ్ 40 రన్స్‌తో రాణించారు. మూడు మ్యాచ్ ల్లో ఆఫ్ఘనిస్తాన్‌కు ఇది తొలి విక్టరీ.

# హాకీ ప్రొలీగ్ : భారత్ హాకీ వీరుల పూర్ షో



**రూర్కెలా :** హాకీ ప్రొ లీగ్‌లో భారత జట్టు పేలవ ప్రదర్శన కొనసాగుతోంది. సొంత గడ్డపై జరిగిన ఎఫ్ఐ హెచ్ ప్రొలీగ్ అంచె పోటీల్లో ఆడిన నాలుగు మ్యాచ్‌ల్లోనూ పరాజ యాలే ఎదురయ్యాయి. చివరి లీగ్ మ్యాచ్‌లోనూ అర్జెంటీనా చేతిలో 2-4తో భారత హాకీ జట్టు ఓటమి చూసింది. ప్రొ లీగ్‌లో తొమ్మిది జట్లు పోటీపడుతున్నాయి. భార త్ అంచె పోటీల్లో నాలుగు మ్యాచ్‌ల్లోనూ ఓడి భారత్ 8వ స్థానంలో నిలిచింది. తదుపరి ప్రొలీగ్ ఆస్ట్రేలి యాలో జరగనుంది. హోబర్ట్ వేదికగా ఈనెల 21న స్పెయిన్‌తో, 22న అతిథ్య ఆస్ట్రేలియాతో, 24న మరోసారి స్పెయిన్, 25న ఆస్ట్రేలియాతో భారత్ మొత్తం నాలుగు మ్యాచ్‌లు ఆడనుంది.

# వింటర్ ఒలింపిక్స్‌లో క్లేబో రికార్డు




**ఇటలీ:** నార్వే క్రాస్ కంట్రీ స్కీయర్ జోహానెస్ క్లేబో చరిత్ర సృష్టించాడు. తాజాగా 4 ఇంటూ 7.4 కిలోమీటర్ల రిలే టీమ్‌లో నార్వేకు స్వర్ణం అందించాడు. ఇటలీలో జరుగుతున్న వింటర్ ఒలింపిక్స్‌లో ఆరో స్వర్ణాన్ని, ఓవరాల్ గా తొమ్మిదో గోల్డ్ మెడల్‌ను తన ఖాతాలో వేసుకున్నాడు. వింటర్ ఒలింపి క్స్‌లో అత్యధిక స్వర్ణాలు గెలుపొందిన ఒకే ఒక్కడుగా క్లేబో నిలిచాడు. 2018 ప్యాంగ్‌చాంగ్ వింటర్ ఒలింపిక్స్‌లో మొదటిసారి బరిలోకి దిగిన క్లేబో మూడు స్వర్ణాలు, ఆ తర్వాత బీజింగ్ వింటర్ ఒలిం పిక్స్‌లో ఒక సిల్వర్, ఒక బ్రాంజ్ మెడల్ గెలుపొందాడు. ఈ వింటర్ ఒలింపిక్స్‌లో క్లేబో అద్భుత ప్రద ర్శన ఇస్తున్నాడు. మొత్తంగా ఆరు స్వర్ణాలు అందుకున్నాడు. రిలే టీమ్‌తో కలిసి ఈ ఫీట్ అందుకోవడం గర్వంగా ఉందని క్లేబో పేర్కొన్నాడు.

# పాక్‌ది చెత్త టీమ్

## ఆ నలుగురు వేస్ట్ - మాజీ క్రికెటర్లు గరంగరం



**లాహోర్ :** కొలంబో వేదికగా జరిగిన హై వోల్టేజ్ మ్యాచ్‌లో పాకిస్థాన్ పోరాడకుండానే భారత్ చేతిలో ఘోరంగా ఓటమి పొందడంతో ఆ జట్టుపై ఇంటా, బయటా ఆగ్రహం వ్యక్తం అవుతోంది. ముఖ్యంగా పాక్ మాజీలు తమ జట్టుపై దుమ్మెత్తి పోస్తున్నారు. చిరకాల ప్రత్యర్థి పై మ్యాచ్‌లో పాక్ ఆటతీరును తప్పు పడుతు న్నారు. సరైన వ్యూహం లేకుండానే బరిలోకి దిగారని మండిపడుతున్నారు.

బాబర్, షాబాద్, షాహీన్‌లకు ఇప్పటికే చాలా అవకాశాలు వచ్చాయని, అయినా విఫల మవుతున్నారని షాహిద్ అఫ్రిది ఫైర్ అయ్యాడు. తన చేతుల్లో అధికారం ఉంటే వీరిని జట్టులోకి తీసుకోనని కుండబద్దలు కొట్టారు. అలాగే ఆరుగురు స్పిన్నర్లతో బరిలోకి దిగడం సరైన నిర్ణయం కాదని మాజీ కెప్టెన్ జావెద్ మియాందాద్ అన్నాడు. పాతవాళ్లను తప్పించి పాక్ టీ20 జట్టును కొత్త ఆటగాళ్లతో నింపాల్సిన సమయం వచ్చిందని మహ్మద్ యూసుఫ్ పేర్కొన్నాడు. మరోవైపు బాబర్ ఆజమ్ బ్యాటింగ్ వైఫల్యం పాక్‌ను వెంటాడుతోందని షోయబ్ అక్తర్ అన్నాడు.

# ఆస్ట్రేలియా జట్టులోకి స్టీవ్ స్మిత్



**కొలంబో:** టీట్వంటీ ప్రపంచకప్‌లో ఆడుతున్న ఆస్ట్రేలియా జట్టులోకి స్టీవ్ స్మిత్‌ను తీసుకు న్నారు. గాయపడ్డ పేసర్ జోష్ హేజిల్‌వుడ్ స్థానంలో స్మిత్‌ను తీసుకున్నట్లు ఐసీసీ టెక్నికల్ కమిటీ ధృవీకరించింది. కెప్టెన్ మిచెల్ మార్ష్, ఆల్‌రౌండర్ మార్కస్ స్టొయినీస్ గాయాలతో ఇబ్బంది పడుతుండడంతో బ్యాటింగ్ విభాగాన్ని పటిష్టం చేసేలా స్మిత్‌ను ఎంపికచేశారు. జింబా బ్వే చేతిలో అనూహ్య పరాజయం కూడా మరో కారణం. శ్రీలంకలోని పిచ్‌లు స్పిన్‌కు అనుకూలి స్తుండడం, స్పిన్నర్లను ఎదుర్కోవడంలో చక్కగా ఎదుర్కోగల స్మిత్ జట్టులోకి రావడం ఆస్ట్రే లియాకు బూస్టింగ్ ఇవ్వనుంది.




## బెన్, స్టీవర్ట్ మెరుపులు - పోరాడి ఓడిన ఇటలీ

# సూపర్-8లో ఇంగ్లాండ్

**కోల్‌కతా:** ఇటలీ క్రికెట్ కూనే అయినా మేటి టీమ్ ఇంగ్లాండ్‌ను వణికించింది. గెలుపు ముంగిట బోల్తా పడింది. బెన్, స్టీవర్ట్ మెరుపులతో అలరించారు. ఈడెన్‌గార్డెన్స్ వేదికగా జరిగిన గ్రూప్-సి టీ20 ప్రపంచ కప్ మ్యాచ్‌లో ఇంగ్లాండ్ 24 రన్స్‌తో నెగ్గి ఊపిరిపీల్చుకుంది. 3 విజయాలతో సూపర్ 8కు చేరింది.

మొదట బ్యాటింగ్ చేసిన ఇంగ్లాండ్ ఆరంభంలోనే జాస్ బట్లర్ వికెట్ కోల్పోయింది. మరో ఓపెనర్ ఫిల్ సాల్ట్(15 బంతుల్లో 28 రన్స్), జాకబ్ బెతెల్(20 బంతుల్లో 23 రన్స్) ధాటిగా ఆడుతూ స్కోరు వేగం పెంచారు. టామ్ బాటన్ కూడా వస్తూనే పరుగులు సాధించాడు. స్టీవర్ట్ రెండు వికెట్లతో మధ్య ఓవర్లలో ఇంగ్లాండ్ మరోసారి తడబడింది. స్లాగ్ ఓవర్లలో విల్ జాక్స్ మెరుపు ఇన్నింగ్స్ ఆడాడు. కేవలం 22 బంతుల్లోనే మూడు ఫోర్లు, నాలుగు సిక్స్‌లతో అర్ధసెంచరీ సాధించడంతో ఇంగ్లాండ్ నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్లకు 202 పరుగులు చేసింది.

203 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన ఇటలీని తొలి ఓవర్లోనే రెండు వికెట్లఉ తీసి జోఫ్రా అర్చర్ దెబ్బతీశాడు. ఓవర్టన్ కూడా మరో వికెట్ తీయడంతో ఇటలీ 22 పరుగులకే మూడు వికెట్లు కోల్పో యింది. ఈ దశలో జస్టిన్ (34 బంతుల్లో 43) అండగా బెన్ మనెంటి.. ఇంగ్లాండ్ బౌలర్లపై సిక్సర్లతో విరుచుకుపడ్డాడు. ఏకంగా ఆరు సిక్స్‌లు, మరో నాలుగు బౌండరీలతో 25 బంతుల్లోనే 60 పరుగులు సాధించాడు. క్రీజ్‌లోకి వచ్చిన గ్రాంట్ స్టీవర్ట్(23 బంతుల్లో 45రన్స్) బ్యాట్‌కు పనిచెప్పి ఇంగ్లాండ్‌ను బెంబేలెత్తించాడు. ఓ దశలో ఇటలీ గెలిచే ఊపులో కనిపించింది. అయితే సామ్ కుర్రాన్.. మొదట స్టీవర్‌తో పాటు వెంటవెంటనే మరో రెండు వికెట్లు తీసి ఇటలీని 178 పరుగులకు పరిమితం చేశాడు. ఇంగ్లాండ్‌కు గెలుపందించాడు.

**సంక్షిప్త స్కోర్లు: ఇంగ్లాండ్-202/7**(20 ఓవర్లలో) (విల్ జాక్స్ 53 నాటౌట్, టామ్ బాంటన్ 30, ఫిల్ సాల్ట్ 28, స్టీవర్ట్ 2/51, కలుగమగే 2/41); **ఇటలీ-178 ఆలౌట్**(20 ఓవర్లలో) (బెన్ మనెంటి 60, గ్రాంట్ స్టీవర్ట్ 45, జస్టిన్ 43, సామ్ కుర్రాన్ 3/22, జేమీ ఓవర్టన్ 3/18)

# టోకుధరల సూచీ ద్రవ్యోల్బణం1.81%




**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 16:** భారత్ టోకుధరల సూచీ ద్రవ్యోల్బణం జనవరిలో 1.81శాతంగా స్థిరపడింది. పదినెలల గరిష్టానికి చేరింది. గత ఏడాది డిసెంబరునెలలో 0.83శాతం మాత్రమే ఉన్న ఈ ద్రవ్యోల్బణం ఒక్కసారిగా 1.81శాతానికి పెరిగింది. ద్రవ్యోల్బణ గణాంకాలను వాణిజ్యమంత్రిత్వశాఖ సోమవారం విడుదలచేసింది. ఉత్పత్తిరంగ ప్రాథమిక ఖనిజాలు, ఇతర ఉత్పత్తిరంగా వస్తువులు, ఆహారేతర ఉత్పత్తులు, ఆహార ఉత్పత్తులు, వస్త్ర పరిశ్రమ ఉత్పత్తులధరలు పెరగడమే ఇందుకు కీలకం. జనవరిలో ఆహార ఉత్పత్తులధరలుపెరిగాయి. దీనితో ద్రవ్యోల్బణం 1.41శాతానికి పెరిగాయి. ప్రైమరీ ఆర్టికల్స్ వ్యవసాయ ఉత్పత్తులు, ఖనిజాలు, ముడిచమురు వంటివి జనవరిలో 0.15శాతం తగ్గాయి. ఆహార ఉత్పత్తులధరలు కూడా 1.79శాతం తగ్గాయి. ఖనిజవనరుల ధరలు 0.47శాతంతగ్గాయి. ఇక ఆహారేత్తర ఉతప్పత్తులధరలు మాత్రం ప్రియంగా మారాయి. 5.32శాతానికి పెరిగినట్లు తేలింది. ముడిపెట్రోలియం, సహజవాయుధరలు 4.27శాతం పెరిగాయి. చమురు, ఇంధన ధరలు 1.62శాతం జనవరిలో తగ్గినట్లు తేలింది. విద్యుత్‌ధరలు 2.91శాతం, మినరల్ ఆయిల్ 1.68శాతంతగ్గితే బొగ్గుధరలు మాత్రం 0.73శాతంపెరిగాయి. తయారీ రంగ ఉత్పత్తులు 1.30శాంపెరిగాయి. మొత్తం 22 ఉత్పత్తిరంగ గ్రూపుల్లో 19 విభాగాల్లో ధరలు పెరిగాయి. మూడు ధరలు తగ్గాయి. బేసిక్ మెటల్స్, ఆహార ఉత్పత్తులు, వస్త్రపరిశ్రమ, విద్యుత్ సామగ్రి, ఇతర ఉత్పత్తిరంగ వస్తువులు వీటిలో ఉన్నాయి. ఫార్మా రంగ ఉత్పత్తులు, యంత్రసామగ్రి, ఫర్నిచర్ వంటివి మాత్రం డిసెంబరుతో పోలిస్తే తగ్గాయి.




# లక్ష దిగువకు రానున్న పసిడి!

## ఆర్థిక వేత్తల విభిన్న అంచనాలు

**ముంబై, ఫిబ్రవరి 16:** బంగారం ధరలు సమీప భవిష్యత్తులో భారీగా పడిపోయే అవకాశం ఉందని, 2027 చివరి నాటికి 10 గ్రాముల బంగారం ధర రూ.లక్ష లోపునకు దిగిరావొచ్చని ఆర్థిక వేత్తలు విశ్లేషిస్తున్నారు. రికార్డు గరిష్ఠాలకు చేరిన పసిడి ధరలు ఇప్పటికే కొంతమేర తగ్గుముఖం పట్టిన నేపథ్యంలో, ఈ కరెక్షన్ మరింత లోతుగా ఉండబోతోందన్న అంచనాలున్నాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో స్పాట్ గోల్డ్ ధర ఔన్సుకు సుమారు 5వేల డాలర్ల వద్ద ట్రేడ్ అవుతోంది. ఇది జనవరిలో నమోదైన గరిష్ఠ స్థాయి 5,626 డాలర్లతో పో లి ేస్త తక్కువే. ఇక భారత మార్కెట్లో 10 గ్రాముల బంగారం ధర సుమారు రూ.1,56,200 వద్ద ఉంది. జనవరిలో నమోదైన ఆల్‌టైమ్ హై రూ.1,80,779తో పోలిస్తే 13.5 తగ్గింది. 2027 చివరి నాటికి కామెక్స్ గోల్డ్ ధర ఔన్సుకు మూడువేలు డాలర్ల స్థాయికి, భారత మార్కెట్లో తులం బంగారం ధర రూ.90 వేల నుంచి రూ.లక్ష మధ్యకు స్థిరపడవచ్చని అంచనా. ప్రపంచ రాజకీయ పరిణామాలు, రష్యా తిరిగి అమెరికా డాలర్లతో వాణిజ్య లావాదేవీలు ప్రారంభించవచ్చనే వార్తలు ఇందుకు కారణంగా భావిస్తున్నారు. డాలర్‌పై ఆధారపడటాన్ని తగ్గించుకునే (డీడాలరైజేషన్) ఒత్తిడి తగ్గి, సెంట్రల్ బ్యాంకులు బంగారం కొనుగోళ్లను తగ్గించే అవకాశం లేకపోలేదు. 2025 ఆగస్టులో ఔన్సు బంగారం ధర 3,335 డాలర్లుగా ఉన్నప్పుడు, అది 2,800 డాలర్లకు పడిపోతుందని ప్రముఖ ఆర్థికవేత్త అమిత్‌గోయల్ అంచనా వేశారు. అయితే అందుకు విరుద్ధంగా రికార్డుస్థాయికి చేరింది. ఈ పెరుగుదలను "క్లాసిక్ కమొడిటీ బబుల్"గా గోయల్ పేర్కొన్నారు. జేపీ మోర్గాన్, ఏఎన్‌జెడ్ వంటి ఇతర సంస్థల విశ్లేషకులు మాత్రం భిన్నమైన అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. సెంట్రల్ బ్యాంకులు, ఇన్వెస్టర్ల నుంచి డిమాండ్ కొనసాగుతుందని, 2026 చివరి నాటికి బంగారం ధర ఔన్సుకు 5వేలనుంచి 5,800 డాలర్ల స్థాయికి చేరవచ్చని వారి అంచనాలున్నాయి. మార్కెట్ ప్రస్తుతం అమెరికా ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్ల నిర్ణయాలు, భౌగోళిక రాజకీయ పరిణామాలపై ఆధారపడి తీవ్ర ఒడుదొడుకులకు లోనవుతోంది. ఈ నేపథ్యంలో ఇన్వెస్టర్లు అప్రమత్తంగా ఉండాలని నిపుణులు సూచిస్తున్నారు.

# భారత్ వాణిజ్యలోటు 34.68 బిలియన్ డాలర్లు

## ఈవారంలోనే 18శాతానికి సుంకాల తగ్గింపు అమలు



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 16:** భారత వాణిజ్య ఎగుమతులు 0.6శాతంపెరిగి జనవరినెలలో 36.56 బిలియన్ డాలర్లకు చేరినట్లు తేలింది. భౌగోళిక ఉద్రిక్తతలు పెరుగుతున్నప్పటికీ భారత్ ఎగుమతులు మాత్రం వృద్ధిపథంలో ఉన్నాయని వాణిజ్యశాఖ ప్రకటించింది. అలాగే దిగుమతులు కూడా 19శాతంపెరిగి 71.24 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి. ప్రత్యేకించి బంగారం, వెండి దిగుమతులు పెరిగాయి. వాణిజ్యలోటు గత ఏడాది ఇదే కాలంలో ఉన్న 23.43 బిలియన్ డాలర్లతోపోలిస్తే 34.68 బిలియన్ డాలర్లకు పెరిగింది. గత ఏడాది డిసెంబరులో కూడా వాణిజ్యలోటు 25 బిలియన్ డాలర్లుగా ఉంది. వాణిజ్యకార్యదర్శి రాజేష్ అగర్వాల్‌మాట్లాడుతూ వాణిజ్య ఎగుమతి, దిగుమతులు, సేవలరంగ ఎగుమతులు మాత్రం సానుకూలంగానే ఉన్నాయని అన్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 860 బిలియన్ డాలర్లవరకూ ఉంటాయని అన్నారు. సమిష్టిగా చూస్తే వాణిజ్యం, సేవలపరంగా చూస్తే 6.15శాతం పెరిగి 720.76బిలియన్ డాలర్లుగా ఉన్నాయని రాజేశ్ వెల్లడించారు. ఇదిలా ఉండగా అమెరికా ప్రస్తుతం ఉన్న 25శాతం ట్యారిఫ్‌లను 18శాతానికి తగ్గిస్తుందనిఈవారంలోనే ఈ తగ్గింపు ఉంటుందని తెలిపారు. జాప్యం జరిగినపక్షంలో భారత ప్రతినిధిబృందం చర్చఇస్తుందని అన్నారు. వచ్చేవారంలోనే ప్రతినిధిబృందం అమెరికాకువెళుతుందన్నారు. 18శాతం తగ్గింపు అనేది ముందు అమలుకు తీసుకురావాలని ప్రత్యేకించి అమెరికాకు అల్టిమేటమ్ ఇచ్చినట్లు ఆయన అన్నారు.

# జనవరినెలలో చెలామణీలో ఉన్న నగదు రూ.40లక్షల కోట్లు!

**ముంబయి, ఫిబ్రవరి 16:** యూపిఐ లావాదేవీలు రికార్డుస్థాయిలో కొనసాగుతుండటం, క్యాష్ విత్‌డ్రాలు కూడా ఎటిఎంలనుంచి పెరుగుతున్నా చెలామణీలో ఉన్న నగదు మాత్రం పెరిగింది. కరెన్సీటు జిడిపి నిష్పత్తి ప్రస్తుతం రికార్డుస్థాయికి వెళ్లింది. జనవరిలో 40 లక్షలకోట్లు నగదు చెలామణీలో ఉన్నట్లు తేల్చింది. వార్షిక వృద్ధి 11.1శాతంగా ఉంది. గత ఏడాది ఇదే 5.3శాతం మాత్రమే ఉంది. అదే చెలామణీలో ఉన్న నగదు అంటే సిఐసి 88,517 కోట్లనుంచి రూ.2.76 లక్షలకోట్లకు పెరిగింది. అలాగేప్రజలవద్ద ఉన్న కరెన్సీ సిడబ్ల్యుపి ప్రకారం చూస్తే చెలామణీలో ఉన్న కరెన్సీలో 97.6శాతంగా ఉందని అంచనా. అంటే ఆల్‌టైమ్ రికార్డుస్థాయి 39 లక్షలకోట్లుగా ఉన్నట్లు జనవరిలో ఆర్థికవేత్తలు అంచనావేసారు. ఎస్‌బిఐ ముఖ్య ఆర్థికవేత్త సౌమ్యకాంతిఘోష్ మాట్లాడుతూ ప్రజలవద్ద ఉన్న కరెన్సీ కరోనా మహమ్మారి తర్వాత గణనీయంగా పెరిగిందని రూ.4.6 లక్షలకోట్లుకుపైగా పెరిగినట్లు వెల్లడించారు. అయితే నగదు జిడిపిల నిష్పత్తిమాత్రం ఇటీవలి కాలంలో 14.4శాతంనుంచి 11శాతానికి తగ్గింది. కర్ణాటక, తమిళనాడు, కేరళ, బెంగాల్ వంటి రాష్ట్రాల్లో ఎటిఎంలనుంచి క్యాష్ విత్రాలు పెరిగినట్లు ఎస్‌బిఐ ఆర్థికవేత్త తెలిపారు. చిరువ్యాపారాలకు జిఎస్టీ నోటీసులు వెళ్లడం, చిన్నవ్యాపారులు, వెండాలర్లకు కర్ణాటకలో ఈ నోటీసులు అందయి. 40 లక్షలు దాటిన యుపిఐ లావాదేవీలు జరిపిన వారికి ఈ నోటీసులు ఇచ్చారు. ఈ విధానంతమిళనాడు, కేరళ, బెంగాల్, ఛత్తీస్‌ఘర్ రాష్ట్రాలను కూడా ప్రభావితంచేసింది. ఎటిఎంలద్వారా విత్‌డ్రాలు రూ.37 కోట్లు.

వాణిజ్యం

KWALITY WALL'S™

## యూనిలీవర్‌తో వేరుపడిన తర్వాత స్వతంత్ర సంస్థగా క్వాలిటీవాల్స్ లిస్టింగ్

# రూ.31వద్ద ట్రేడ్ అయిన షేర్లు

**ముంబయి, ఫిబ్రవరి 16:** హిందూస్తాన్ యూనిలీవర్‌తో డీలిస్టింగ్ అయిన తర్వాత ఐస్‌క్రీమ్‌బ్రాండ్ క్వాలిటీ వాల్స్ రెండంకెల వృద్ధిని సాధించే లక్ష్యంతో దూసుకుపోతోంది. కంపెనీ రూ.7300 కోట్ల విలువైనదిగా నిర్ధారించారు. సోమవారం షేర్లు 31చొప్పున ట్రేడ్ అయ్యాయి. ఐస్‌క్రీమ్ మార్కెట్లలో తలసరి వినియోగం 400 నుంచి 500 మిలీలీటర్లుగా ఉందని ఇప్పటికే సర్వే సంస్థలు అంచనాలు వేసాయి. క్వాలిటీ వాల్స్ సిఎఫ్ఒ ప్రశాంత్‌ప్రేమ్‌రాజ్‌కా మాట్లాడుతూ తలసరి వినియోగం పెరగాల్సి ఉందని మార్కెట్‌లో సగం వాటా అసంఘటిత తరంగంలోనే ఉందని, ప్రీమియం కేటగిరీలో మార్కెట్ పెరగాల్సి ఉందని సిఎఫ్ఒ అన్నారు. క్వాలిటీ వాల్స్ ఇండియాకు మార్కెట్‌లో రెండు లక్షలకుపైగా కూలర్లు ఉన్నాయని, వీటిని పదిలక్షలకు పెంచే లక్ష్యంతో ఉన్నట్లు తెలిపారు. ప్రతి ఏటా 50 నుంచి 60 వేల ఔట్‌లెట్లు తెరవాలన్న లక్ష్యంతోపనిచేస్తున్నట్లు తెలిపారు.

ది మాగ్నమ్ ఐస్‌క్రీమ్ కంపెనీ క్వాలిటీ వాల్స్ ఇండియాలో 26శాతం వాటాను 21.33 షేరుధరకు మొత్తం 1303 కోట్లు ఆఫర్ ఇచ్చింది. అయితే ఇప్పటికిప్పుడు క్వాలిటీ వాల్స్ స్వతంత్ర సంస్థగా మార్కెట్‌లో రన్ అవుతోంది.

# లాభాల్లో ముగిసిన సెన్సెక్స్ నిఫ్టీ!

## బ్యాంకులు, ఫైనాన్స్ కౌంటర్ల మద్దతు




**న్యూఢిల్లీ, ఫిబ్రవరి16:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు ఇవాళ భారీ లాభాలతో ముగిశాయి. బ్యాంకింగ్ స్టాక్స్‌లో జోరుగా కొనుగోళ్లు జరగడం సూచీలకు కలిసొచ్చింది. దాంతో గత రెండు రోజుల వరుస నష్టాలకు బ్రేక్ పడింది. ఉదయం 82,480.40 పాయింట్ల వద్ద నష్టాల్లో ప్రారంభమైన బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ సూచీ సెన్సెక్స్.. క్రమంగా కోలుకుని లాభాలబాట పట్టింది. చివరికి సెన్సెక్స్ 650 పాయింట్ల లాభంతో 83,277.15 వద్ద ముగియగా నిఫ్టీ 211.65 పాయింట్ల లాభంతో 25,682.75 వద్ద స్థిరపడింది. డాలర్‌తో రూపాయి మారకం విలువ 90.66గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, యాక్సిస్ బ్యాంక్, ఎన్టీపీసీ, ఐటీసీ షేర్లు ప్రధానంగా లాభపడ్డాయి. టెక్ మహీంద్రా, మారుతీ సుజుకీ, బజాజ్ ఫైనాన్స్, ట్రెంట్, మహీంద్రా అండ్ మహీంద్రా షేర్లు నష్టపోయాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ 67.44 డాలర్ల వద్ద కొనసాగుతుండగా బంగారం ఔన్సు 5,033 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. బిఎస్ఇలో మిడ్‌క్యాప్‌సూచీ 0.64శాతంపెరిగితే స్మాల్‌క్యాప్‌సూచీ మాత్రం 0.16శాతం క్షీణించింది. మార్కెట్లపరంగా బిఎస్ఇలో 1747 షేర్లుపెరిగితే 2565 షేర్లు దిగజారాయి. 201 కంపెనీల షేర్లు స్థిరంగా కొనసాగాయి. మార్కెట్ల దోరణి ప్రతికూలంగానే ఉన్నా చివరినిమిషంలో ఎంపికచేసిన రంగాల్లో కొనుగోళ్లపెరిగాయి. ఎంసిఎక్స్‌లో పసిడి ఫ్యూచర్లు ఏప్రిల్ 2 నాటి సెటిల్మెంట్లు రూ.1,55,333గా కొనసాగాయి. విక్రమ్ ఇంజినీరింగ్ 10.21శాతం,

ఓలా ఎలక్ట్రిక్ మొబిలిటీ 6,70శాతం, శక్తిపంప్స్ ఇండియా 11.83శాతంచొప్పున క్షీణిస్తే జికె ఎనర్జీ ఐదుశాతం ఎగువన ఉగిసింది. క్రిసిల్ కూడా 3.38శాతం పైకి ఎగబాకింది. క్వాలిటీ వ్స్ షేర్లు 38.15బిఎస్ఇలోను, 40.20 చొప్పున ఎన్ఎస్ఇలోను ట్రేడ్ అయ్యాయి. ప్రెసిసన్ వైర్స్ ఇండియా 15.14శాతం పెరిగాయి. కార్‌ట్రేడ్ టెక్ 5.37శాతంపెరిగితే టెన్నెకో క్లీన్ ఎయిర్ ఇండియా 2.19శాతం, టిటాఘర్ రైల్ సిస్టమ్స్ 1.59శాతం క్షీణించింది.

Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Plot No. B-11, B-12, Industrial Estate, Anantapur.-515004. Phone:9848996402 Mail. vaartthaatp@gmail.com, RNI No.70088/97. Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.No. HSD/337/18-20 Air Surcharge: Delhi: 40 Ps.